ఆంధ్ర వారపత్రిక పత్రిక

29, ఆగస్టు-4, సెప్టెంబర్, '86


రు. 2-50



కృష్ణ తత్త్వాన్ని చాటిచెప్పే 'గోవర్ధనం'



• నైజాం: శ్రీనివాసా ఫిలింస్
• సీడెడ్: వి.యం.సి;



సంపూర్ణ వార పత్రిక

మంచి నేస్తంతో ముచ్చటించినంత
ఆనందాన్ని అందిస్తుంది ఓ మంచి పుస్తకం
నిస్సందేహంగా అటువంటి తృప్తినిచ్చే
ఏకైక పుస్తకం గురించి చెప్పాలంటే
అది 'ఉదయం వీక్లీ' అనే అనాలి మరి!
అన్ని రుచులు చేర్చిన సాహితీ విందు,
ఉదయం వీక్లీ పేరు చెబితేనే ఇక భలే పసందు!!

వినాయక చవితి సంచికతో ప్రారంభం

ఉదయం వీక్లీ

మీరు చెల్లించే వెలకన్నా పొందే విలువ మిన్న!

gdc/PAP/0786

ఆంధ్ర సచిత్ర వార పత్రిక

పై వారమే

వి నా య క చ వి తి

ప్రత్యేక సంచిక!

ప్రఖ్యాత రచయిత్రి

శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవి

పూర్తి నవలిక

వెర్రి తల్లి - కడుపు తీపి

★

సుప్రసిద్ధ రచయితల కథలు

★

ప్రత్యేక సినిమా వ్యాసాలు, శీర్షికలు

★

ప్రత్యేక కార్టూన్‌లు, వ్యాసాలు, గేయాలు

★

బొమ్మల సీరియల్

సీక్రెట్ ఏజంట్ విక్రమ్

మరో కొత్త సాహసగాథ

★

మామూలు శీర్షికలన్నిటితో ఎక్కువ పేజీలతో ఎంతో ఆకర్షణీయంగా వెలువడుతుంది!

వెంటనే మీ కాపీకోసం ఏజంట్‌ని సంప్రదించండి

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : (1938-1972)

29 ఆగస్టు,4 సెప్టెంబర్ 1986
శ్రీ అక్షయ నామ సం. శ్రావణ బ. దశమి
సంపుటము 78 : సంచిక 51

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల	రు. 2-50
పోస్టులో 6నెలల చందా	రు. 71.50
పోస్టులో 12నెలల చందా	రు. 143.00

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

నటి మాధవి
(ఫొటో : జగ్‌మోహన్)

కథలు :

సీరియల్ నవలలు:

వ్యాసాలు, శీర్షికలు :



మన దేశం
మన ప్రజ
మన చరిత్ర
మన సంస్కృతి
మాతృ దేశం పట్ల
మనకుగల గర్వం
ఆంగ్లేయులతో పోరాడి
స్వాతంత్ర్యాన్ని సంపాదించుకునే
శక్తిని ప్రసాదించాయి.

ఆ జ్వాలను మరల రగల్చండి.

ఆ గర్వంతోనే భారత దేశాన్ని
భారీ పారిశ్రామిక దేశాలలో ఒకటిగా
రూపొందించుకున్నాము
దేశవిచ్ఛిన్నతా శక్తులతో పోరాడి
భారత దేశ సమైక్యతా సంరక్షణ సాధనలో
అదే గర్వం నిరంతరం
బంధిస్తుంది మనలనందరను ఐకమత్యంతో.

ఆ
పవిత్ర
భావన.

davp 86/175

ఉత్తరాలు

సీరియల్స్

దూరి వెంకటరావు గారి "కాల్‌గర్ల్" ముగింపు చక్కగా వుంది. 'విధిచేత వక్రించబడి పతితగా మారిన సరోజ జీవిత చరిత్రను విని, మధు అమెను జీవన సహచరిణిగా ఆహ్వానించడం మమ్మల్ని ఆనందపరవశులను జేసింది.

గొర్జిల్ల రమణారావు, లక్ష్మిబాయి, ఖర్గపూర్

★ ★ ★

18-24 జూలై '86 నటి బబిత ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక చాలా బాగుంది. రావినూతల సువర్నాకన్నన్ గారు రచించిన "కరిగిన శిల" సీరియల్ మా ఇంటిల్లిపాదికి చాలా ఇంట్రస్టింగ్‌గా ఉంది. దూరి వెంకటరావుగారు రచించిన "కాల్‌గర్ల్" ముగింపు ఎలా ఉంటుందో నని చాలా ఆసక్తికరంగా చదివాము. ముగింపు చాలా బాగుంది. కాకాని కమలగారి "జీవితం చేజారిందా" చాలా థ్రిల్‌గా ఉంది.

- సుతారం వీరాంజనేయులు,
చెరువుకొమ్ముపాలెం- ఒంగోలు

★ ★ ★

శ్రీ దూరి వెంకటరావుగారి సిరియల్ "కాల్‌గర్ల్" చాల బాగుంది.

- అబ్దుల్ ఆరిఫ్, మహబూబాబాద్

★ ★ ★

18-24జూలై '86 నటి బబిత ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక చాలా బాగుంది. శ్రీ దూరి వెంకటరావు గారి "కాల్‌గర్ల్" సిరియల్ ముగింపు చాలా బాగుంది.

చోడాబత్తుల సరోజ,
విశ్వనాధన్, కుప్పనపూడి

★ ★ ★

"బబిత" ముఖచిత్రంతో వెలువడిన పత్రికలో దూరి వెంకట్రావ్ గారి "కాల్ గర్ల్" ముగింపు చాలా బాగుంది. రచయితకు మా అభినందనలు.

- సింగం దత్తాత్రేయమూర్తి,
రఘురామారావ్, ఒంగోలు

★ ★ ★

నటి బబిత ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఎంతో ఆకర్షణీయంగా ఉంది. "జీవితం చేజారిందా?" సీరియల్ వారం వారం మమ్ములనెంతో ఆకట్టుకుంటోంది.

నాగండ్ల వెంకటేశ్వరరావు,
అమ్మాపాలెం

18-24 జులై సంచిక చాల ముచ్చటగా ఉన్నది. కాల్‌గర్ల్ (సిరియల్) ఇంత తొందరగ ముగుస్తుందని అనుకోలేదు. రచయిత దూరి వెంకటరావుగారు చాల మంచిగా రచించినందుల్లకు అభివందనములు.

కె. అనంతరావు, పునేకర్,
న్యూఢిల్లీ

శీర్షికలు

18-24 జులై '86 సంచికలో నటి "బబిత" ముఖచిత్రం ఎంతో బాగుంది. "సెక్స్ ఎడ్యుకేషన్ అవసరమా?" అన్న శీర్షిక చాలా విజ్ఞానదాయకంగా ఉంది. నా అభిమాన తార కుమారి విజయశాంతి సమాధానాలు శీర్షిక ప్రవేశపెట్టినందుకు; ధన్యవాదాలు.

పెసల దుర్గారావు, ఖర్గపూర్

వ్యాసాలు

18-7-86 తేది ఆంధ్ర సచిత్ర వారపత్రిక యందు ప్రచురించబడిన "లండన్ మ్యూజియంలోని భారతీయ శిల్పాలు" వ్యాసం, "అందానికి వన్నెలు పెట్టే గోల్డెన్ బీచ్" వ్యాసం, వాటి సంబంధించిన ఫోటోలు చాల చక్కగా వున్నాయి. అటువంటి ప్రదేశాలను దర్శించని మాకు - ఈ వ్యాసాలు చదువుతూ, ఫోటోలు చూస్తుంటే, స్వయంగా దర్శించినంత అనుభూతి కల్గింది.

కె. వి. నాగేశ్వరరావు,
యన్. ఆర్. పాలెం (నెల్లూరు)

★ ★ ★

'అందానికి వన్నెలు పెట్టే గోల్డెన్ బీచ్', 'లండన్ మ్యూజియంలోని భారతీయ శిల్పాలు' వ్యాసాలు ఎంతో ఆసక్తికర విషయాలు తెలియజేయడమే గాకుండా, కన్నులపండుగగా ఫోటోలతో ఎంతో సుందరంగా మా హృదయాలను ఆకట్టుకోవడమే కాకుండా, స్వాచ్యుమ్యాన్ 'బొమ్మ మనిషి' గురించి తెల్సి ఆశ్చర్యపోయాం.

కిర్తి కిష్టయ్య, లక్ష్మిదేవిపల్లి

"చరిత్ర మరుగున పడిన శిధ్దవటంకోట" వ్యాసం ఫోటోలతో సహా నాకు ఎంతో నచ్చింది.

అరటి పండు ఒలిచి చేతిలో పెట్టినట్లు, మన జాతి సంస్కృతి, చరిత్ర గురించి మరుగున పడిన శిల్పకళలు, దేవాలయాలను వెలికి తీసి ఎప్పటికప్పుడు మాముందుంచుతున్నారు. నిజంగా ఇది ఎంతో హర్షించ తగిన విషయము.

కీరి కిష్టయ్య, లక్ష్మిదేవిపల్లి

ముఖచిత్రం

25–31 జూలై సంచిక 'విజయశాంతి' ముఖచిత్రం చాలా అందంగా ఉంది.

బి. లక్ష్మణశాస్త్రి,
భీమవరం

కథలు

విజయశాంతి ముఖ చిత్రంగా గల జూలై వారపత్రికలో - కాలువ శ్రీ గారి మాలిన్యం కథ, మన సమాజపు వాస్తవ రూపాన్ని ఒక సహజ సంఘటన ఆధారంతో, అరుణ లాటి వ్యక్తులు బుద్ధిని గుర్తెరగవలసిన అవసరాన్ని చాటి చెప్పింది.

సిద్దినేని వెంకటేశ్వరరావు,
సంగంజాగర్లమూడి

సీరియల్స్

ఆద్యంతం అత్యంత ఆశక్తి కరంగా చదివింప జేసిన 'కాల్ గర్ల్' సీరియల్ ముగింపు ముచ్చటగా వుంది. రాయవెల్లూరు హాస్పిటల్ గురించి ఇచ్చిన సమాచారం, వ్యభిచార గృహాల తీరు తెన్నుల వివరణ చాలా సహజంగా వున్నాయి. రచయిత పై విషయ సేకరణకు చేసిన కృషి ఎంతో కొనియాద దగింది.

ఎమ్. ఎస్. రామానుజాచార్యులు,
నెల్లిమర్ల

★ ★ ★

డాక్టర్ కొత్త రవీంద్ర బాబు గారి కొత్త సీరియల్ "సంకెళ్లెవరికి?" ప్రారంభంలోనే ఆసక్తిని రేకెత్తించింది.

ఆకెళ్ళ సుబ్బారావు,
కందికుప్ప

★ ★ ★

సూపర్ హీరోయిన్ విజయశాంతి అందాల ముఖ చిత్రంతో వెలువడిన ఆంధ్రపత్రిక ఆకర్షణీయంగా చాలా అద్భుతంగా మా యింటిల్లిపాదిని ఆనంద పరిచినది. 'కాల్ గర్ల్' సీరియల్ చాలా బాగా ముగిసినది.

పువ్వాల సత్యనారాయణ,
టిట్లాఘర్

గమనిక

1–7– అగస్టు '86 సంచికలో "కట్టెకొరత తెచ్చిన తిప్ప" వ్యాసంలో పడిన ఫోటోలు వ్యాసకర్త శ్రీ టి. సంపత్‌కుమార్ తీసినవికావు. అవి ఎం. సి. ఆర్. సి. వారి సౌజన్యంతో ప్రచురింపబడినవని గమనించకోరుతున్నాము.

–సం. □

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి

సంకుచిత దృష్టి ఉంటే అంతా అగమ్యమే!

శ్రీమతి గాంధి ఎలాంటి వ్యక్తో, రాజకియవేత్తో మనకి తెలియటానికి పదేళ్లు పట్టింది. 1966లో ఆమె అధికారంలోకి వచ్చారు. అత్యవసర పరిస్థితి సంవత్సరం అయిన 1975కి తాము ఎలాంటివారో మనకి తెలియచెప్పారు. 1962లో చైనావారు మనమిద దాడి చేసినప్పుడు ఆమె తండ్రిచేసిన దానికన్నా ఈమే ఎక్కువగా చేసారనవచ్చు. మనలో చురుకుతనమన్నా పెరిగి ఉండాలి లేదా నెహ్రూలలో హుషారన్నా తగ్గి ఉండాలి. అందుకే రాజీవ్‌గాంధి ఎలాంటి వ్యక్తో, రాజకియవేత్తో తెలుసుకోడానికి ఈ దేశానికి 20 నెలలు కూడా పట్టలేదు. ఎన్నికలలో అంతకుముందెన్నడూ లేనంత పెద్ద మెజారిటితో నెగ్గిన రాజీవ్‌గాంధి తాము ప్రస్తుతం ఉన్న పదవికి ఎంత మాత్రమూ తగని వ్యక్తిగా నిరూపించుకున్నారు. పంజాబ్ సమస్య మొదలు టొకు ధరల సూచి వరకూ ఆయన పట్టుకున్న ప్రతిది మట్టి గొట్టుకు పోయింది.

దీనిని నేను కోపంతో కాకుండా ఎంతో దుఃఖంతో రాస్తున్నాను. ఎందుకంటే భారతదేశ ప్రధానమంత్రులు తాము చేపట్టిన ఏ కార్యక్రమాలలో అయినా విఫలం కావటం నాకు ఇష్టం ఉండదు కాబట్టి. రాజీవ్‌గాంధి పూర్తిగా విఫలమైనారనటంలో నాకు ఎలాంటి సందేహంలేదు. అయనా, ఆయన సహచరులు ఈ దేశాన్ని ఒకటిగా ఉంచలేరు, ఈ ప్రజలని ఒకటిగా ఉంచలేరు, ఈ జాతిని ఒకటిగా ఉంచలేరు. అది వారి తప్పు కాకపోవచ్చు. కానీ తప్పు వాళ్లదా కాదా అన్నది కాదు ముఖ్యం. వాళ్లు డ్రైవర్ స్థానంలో ఉన్నారు. వెళ్లవలసిన రోడ్డు మిద కాకుండా బస్సు పక్కదారి పడితే అది ప్రయాణం చేస్తున్న వారి తప్పుకాదు కదా!

రాజీవ్‌గాంధికి అసలు ఏ దారిని ఎంచుకోవాలన్నది తెలియక పోపటమే ఆయనలో ప్రధానమైన తప్పు. అంటే అక్కడేదో ఓ వెయ్యి దారులు ఉన్నాయని కాదు. బహుశః భారత్ వంటి దేశానికి రెండు మూడు దారులకన్నా ఉండవు. ఇది చాలా పెద్ద దేశం కాబట్టి రాజ మార్గాలనే ఎంచుకోవాలి గానీ చిన్న చిన్న సందులని, గొందులని కాదు. పార్లమెంటులో మెజారిటీ సాధించటం కంటే సరైన మార్గాన్ని ఎంచుకోవటమే చాలా కష్టమైన పని. ఎంతో జ్ఞానం ఉన్నవారే ఆ పని చెయ్యగలుగుతారు. ఈ కుర్రకారుకి లోపించినది అదే. అది లేనప్పుడు ఎన్ని కంప్యూటర్‌లని పని చేయించినా, అంగరక్షకులకి ఎన్ని వాకీ - టాకిలు ఉన్నా నిష్ప్రయోజనమే అవుతుంది. మిడి మిడి జ్ఞానంగల పిల్లంతా విచక్షణారహితంగా ప్రవర్తిస్తున్నారు.

పంజాబ్ విషయాన్నే తీసుకోండి. శ్రిమతి గాంధి హత్యానంతరం రాజీవ్‌గాంధికి తాను తలుచుకున్నదేదైనా చేయటానికి తగిన అవకాశం దాదాపు లభించింది. పంజాబ్ వ్యవహారంలో ఆయనకి ఉన్న పరిచయం చాలా స్వల్పం. గతాన్ని మరిచిపోయి నూతనాధ్యాయానికి నాంది పలుకుదామని అకాలీలని, తదితరులని ఒప్పించగల అనుభవం లేని క్రొత్తవాడాయన. పంజాబ్ సమస్య అకాలీల సమస్య అనే భావాన్ని అకాలీలు కలిగించినా అది వారి సమస్యకాదు, భారతదేశం మొత్తానికి చెందిన సమస్యగానే ఉన్నది. అయినా రాజీవ్ బృందం ఏమి చేసారు? కనిపించిన ప్రతి వారి వెంటా వెళ్లి పంజాబ్ భవిష్యత్తు కేవలం లోంగోవాల్, బర్నాలా బృందానికే తప్ప వేరెవరికి సంబంధం లేనట్లు అకాలీలలో ఒక వర్గం వారితో బూటకపు ఒప్పందాన్నొక దానిని కుదుర్చుకున్నారు. సూక్ష్మంగా చెప్పాలంటే మహాత్మాగాంధి చేసిన పెద్ద పొరపాటులాంటిదే ఇది కూడా. ఆయన కూడా జిన్నాతో చర్చల కొసం బొంబాయిలోని మౌంట్ ప్లెజంట్ రోడ్డులో కాళ్లరిగేలా తిరిగారు. ఒకప్పుడు జాతియవాదిగా ఉన్న జిన్నా ఆ తర్వాత దేశవిభజన జరగాలని పట్టుపట్టారు.

ఈ దేశంలో ప్రతి సమస్యా, అదెంత స్థానికమైనదిగా పైకి కనిపించినప్పటికి, జాతియ సమస్యేనన్న విషయం రాజీవ్ బృందానికి అర్థం కావటంలేదు. గోవన్‌లు అధికార భాష విషయంలో తమలో తాము ఎంతగా పోట్లాడుకుంటున్నా వాళ్లు కొన్ని నియమాలకి కట్టుబడి పోరాడుతున్నారు కానీ వాళ్ల ఆదర్శాలు మాత్రం జాతియమైనటువంటివే. వివిధ మతాలని ప్రబోధించే, వివిధ భాషలు మాట్లాడేవారు ఉన్నప్పటికి భారతదేశం అన్నది ఇక మిదట కొన్ని రాష్ట్రాల సముదాయం మాత్రమే కాదు. గతంలోలాగా కాక ఇప్పుడు అది ఒక జాతిగా రూపుదిద్దుకుంటున్నది. అలా జరగటానికి కారణం ఆర్థికాభివృద్ధి. అందువల్ల బ్రిటిష్‌వారి కాలంలో లాగా ముక్తసర్ దుర్ఘటన ఎంత మాత్రం స్థానికమైనదిగా అక్కడికక్కడే ఉండబోదు. ఆ రోజులలో జాతియ ఉద్యమాలని నీరుగార్చటానికి బ్రిటిష్‌వారు ఏదైనా సంభవమే అన్నట్లు చేసారు. కానీ ఇప్పుడు అలాకాదు.

ఆర్థికమైన, తదితర ఒత్తిడుల వల్ల గత నలభై ఏళ్లుగా ఈ దేశం చరిత్రలో ఇదివరకు ఎన్నడూ లేనంతగా ఒకటిగా రూపొందింది. గత 500 ఏళ్లలో ఇలా జరగటం అన్నది ఇదే మొదటిసారి. ఇప్పుడు భారతదేశాన్ని భారతీయులే పరిపాలిస్తున్నారు. మొగలాయీలని నేను భారతీయులుగా భావించను. అలాగే వాళ్ల తొత్తులుగా ఉన్న రాజపుత్రులని, తదితరులని కూడా నేను భారతీయులుగా భావించను. ఒక జాతిగా రూపొందుతున్న ఈ దేశానికి ప్రపంచాన్ని కాకపోయినా ప్రాచ్యదేశాలన్నిటినీ అద్యతన భావిలో నే మించిపోగల సత్తా ఉన్నది. అదే మన లోపలి శత్రువులకి, బయట శత్రువులకి ఇష్టం లేనటువంటిది.

మనం గతంకన్నా మిన్నగా ఉన్న ఒక జాతి అనే వాస్తవాన్ని ఒప్పుకున్నప్పుడు పంజాబ్ సమస్య కేవలం అకాలీల వ్యవహారమే అనీ, లేదా మిజోరం సమస్య లాల్‌డెంగాకే సంబంధించినదనీ అనుకోవడానికి తావే లేదని స్పష్టమవుతుంది. పంజాబ్‌లో జరుగుతున్నది లూధియానాలోని సింగ్‌కి లాగే త్రిచూర్‌లోని నాయర్‌కి, సిలిగురిలోని ముఖర్జీకి కూడా సంబంధించినదే. అందువల్ల అది ఒక జాతీయ అవగాహన అన్నది కలిగించవలసినటువంటి సమస్య. అటువంటి అవగాహనని కలిగించటం అన్నదే ఢిల్లీలో ఉన్న ప్రభుత్వం చెయ్యవలసిన మొట్ట మొదటి పని. అసలీ సమస్య ఎందుకు, ఎలా తల ఎత్తిందన్న లోతులకి మనం వెళ్లకూడదు. అది దానంతట అది పుట్టుకురాలేదు. బాహాటంగా నెహ్రూలే దానిని సృష్టించారు. నెహ్రూలు అధికారంలో ఉన్నంతవరకూ అది పోదని నమ్మేవారు కూడా ఎంతో మంది ఉన్నారు. కానీ ఆ విషయం వేరు. రాజీవ్ బృందం దానిని ఒక స్థానిక సమస్యగా, పరిష్కారానికి అర్జున్‌సింగ్ వంటి వారిపై ఆధారపడితే చాలన్నట్లుగా భావిస్తున్నారు. కానీ అది అర్జున్‌సింగ్‌కి తలకు మించిన సమస్య. ఎందుకంటే అర్జున్‌సింగ్ ఇష్టాలకన్నా ఎంతో పెద్దది ఈ దేశం. భారత్ వంటి దేశం సమస్యలని పరిష్కరించటానికి అర్జున్‌సింగ్ వంటి వారిపై ఆధారపడే ఆ పార్టీ, దాని నాయకుడి మిద నాకు చాలా తక్కువ అభిప్రాయం ఏర్పడుతున్నది.

ఇప్పటి నుంచి ఒక సంవత్సరంలో, బహుశః ఇంకా ముందే కావచ్చు, ఇప్పుడు మనం పంజాబ్‌లో ఎదుర్కొంటున్నటువంటి సమస్యనే ఎదుర్కోవలసి రావచ్చు. ఎందుకంటే ఇదే అర్జున్ సింగ్‌లూ, తదితరులూ అలాంటి ఒప్పందాన్నే చేసుకొన్నారు. పంజాబ్ సమస్య లోంగోవాల్ సమస్య కానట్లుగానే మిజోరం సమస్య లాల్‌డెంగా సమస్యకాదు. ఈ ప్రభుత్వానికి లేని సమస్యలని సృష్టించే నేర్పు ఉన్నది. దానికి కారణం అందులో ఉన్న వ్యక్తులు పరిస్థితులని చాలా సంకుచిత దృష్టితో పరిశీలిస్తారు. సరైన జ్ఞానం కలవారెప్పుడూ భవిష్యత్తుని లోతుగా పరిశీలించి గాడాంధకారంలోకి కూడా తమ జ్ఞానదృష్టిని సారించి సరైన గమ్యాన్ని తెలుసుకోగలుగుతారు. సంకుచితమైన దృష్టికల ఇలాంటి వారికి అంతా అగమ్యంగానే గోచరిస్తుంది. □

సీరియల్

కరిగిన శిల

రావినూతల  సువర్ణకన్నన్

(గత సంచిక తరువాయి)

ఏకాగ్రతగా చదువుతున్న సరయు వీధి తలుపు చప్పుడవడంతో ఉలిక్కిపడి తలుపు తీసింది.

అక్కడ వనజా వాళ్ళ నౌకరు బంధూ నిల్చుని వున్నాడు.

"లోపలికి రా బంధూ! ఏవిఁటి ఇంత పొద్దుపోయాక వచ్చావ్?" అంది ఆశ్చర్యంగా.

"మిమ్మల్ని రమ్మన్నారు!" అంటూ బంధూ ఓ కాయితం ఆమె చేతిలో పెట్టాడు. "ఏవిఁటిది?" అంటూ కాయితం విప్పి చూసింది. అందులో ఇలా వుంది.

"సరూ! ... సూర్యోదయాని కన్నా ముందుగా మా ఇంటికి రావాలి! ... ఓ మంచి వార్త నీ కోసం ఎదురు చూస్తోంది.

నీ వనజ."

"అలాగే! నువ్వెళ్ళు! పొద్దున్నే వస్తాను!" అని అతన్ని పంపి ఆలోచనలో పడిపోయింది సరయు.

"ఎందుకు ఇంత అర్జంట్‌గా రమ్మంది? ఏవిఁటో అంత మంచి వార్త? ... వాసంతి వాళ్ళొచ్చి వుంటారా? ... లేక ... కల్పన తల్లి కాబోతోందా?" ఇలా ఆలోచిస్తూ తలుపులు వేసుకుని మంచం మీది కొరిగింది సరయు. ఆమెకి భోం చెయ్యాలని కూడా అనిపించలేదు.

* * * *

చీకటితో నే నిద్ర లేచి స్నానపానాలు కానిచ్చి వనజా వాళ్ళింటికి బయల్దేరింది సరయు.

వనజ అత్తగారు ఆమెని ఆప్యాయంగా ఆహ్వానించింది.

"గుడ్‌మార్నింగ్ మహారాణీ గారికి!" అంటూ వచ్చింది వనజ.

"వెరీ గుడ్ మార్నింగ్! ఏవిఁటి తల్లీ విషయం! సస్పెన్స్‌తో చంపుతున్నావ్?" నవ్వుతూ అంది సరయు.

"తొందర పడకు మరి!" అంటూ స్నేహితురాల్ని మేడ మీదకి తీసికెళ్ళింది వనజ.

అక్కడ ఓ నడివయస్కురాలు కూర్చుని వుంది.

"ఇదేనండి సరయు! .. నా డియరెస్ట్ ఫ్రెండ్! ఇదిగో సరూ! ... ఈవిడ మా పిన్నత్తగారు. పేరు ప్రభావతిగారు" అంటూ ఒకర్నొకరికి పరిచయం చేసింది వనజ.

"నమస్కారమండీ!" రెండు చేతులూ జోడించి వినయంగా అంది సరయు.

"కళ్యాణమస్తు!" అందావిడ చిరునవ్వుతో, సరయుని పరిశీలనగా చూస్తూ.

సరయు సిగ్గు పడింది.

"కూర్చోమ్మా!" అందావిడ.

సరయు కూర్చుంది.

"పిల్ల చూడ ముచ్చటగా వుంది!" అనుకుంది ప్రభావతి. ఆమెని చాలా వివరాలు అడిగి తెలుసుకుంది. తల్లి కాలం చేసిందని విని సానుభూతి వాక్యాలు పలికింది.

సరయుక్కూడా ఆవిడ కట్టు బొట్టు, సౌమ్యంగా మాట్లాడే ఆ మాట తీరు ఎంతగానో నచ్చాయి.

"లక్ష్మీదేవిలా చేతులెత్తి నమస్కరించేలా వుందివిడ!" అనుకుంది.

అందుకేగంటల తరబడి హాయిగా గడిపిందామెతో కబుర్లు చెప్తూ.

అందరూ కలిసి కింది కొచ్చారు. మరో సారి కాఫీ అందించింది వనజ.

"ఇంక నేనొస్తా నక్కా!" అంది ప్రభావతి లేస్తూ.

"అదేవిఁటే ప్రభా! భోం చెయ్యకుండా వెళ్తావా?" అన్న అక్కగారి మాటలకి తేలిగ్గా నవ్వేసి –

"లేదక్కా! అక్కడ ఈపాటికే నా మీద కారాలు మిరియాలు నూరుతూంటారు మీ మరిదిగారు! అబ్బాయి రాగానే అన్నీ చెప్తాను.... అని, సరయు క్కూడా మరో సారి ప్రత్యేకంగా చెప్పి వెళ్ళిపోయిందావిడ.

సరయుకంతా అయోమయంగా వుంది.

"తల్లీ! ఇంతకీ నన్ను ఎందుకు రమ్మనట్టు? అర్ధరాత్రి రాయబారం పంపావ్ ఏదో కొంపలు మునిగి పోతున్నట్టు... ఇంతవరకు విషయం ఏమిటో చెప్పలేదు!" అంది సరయు వనజతో.

"అలాగే! ముందు భోజనం కానీ!...." అంటూ సరయుని డైనింగ్ హాల్లోకి తీసికెళ్ళింది వనజ.

ఇద్దరూ భోజనం చేస్తూ కబుర్లలో పడ్డారు.

"తొందరగా చెప్పెయ్యి! ... ఇంక నా ఆఫీసు క్కూడా టైమయిపోతోంది!" తొందరపెట్టింది సరయు.

జరిగిన కథ:–9. రమణ తను సరయునుంచి దూరంగా పారిపోవాలనుకుంటున్నట్టు ఆమెతో చెప్పి వెళ్ళాడు. తనని అవమానించిన రమణని తిరిగి అవమానించాలని అతని రాకకై ఎదురు చూస్తూ ఉంటుంది సరయు. రమణ రాత్రివర్షంలో వస్తాడు. ఒకర్నొకరు ద్వేషించుకుంటూనే వాళ్ళిద్దరూ చేరువయ్యారు. రమణ సారి చెప్పి వర్షంలోనే వెళ్ళిపోయాడు. ప్రభాకర్ మోహన్‌రావుతో కలిసి ఆడిన నాటకంతో శ్యామల సౌమ్యురాలిగా మారిపోయింది. రమణ దగ్గరనుంచి సరయుకి ఉత్తరం వచ్చింది. అందులో ఆ ఉత్తరంతోపాటు రమణ రాసి పంపిన యదార్థగాథని చదవసాగింది సరయు.

"ఆహా! ఏం తొందర!" నవ్వింది వనజ.

"అబ్బబ్బ! ఏం ఫ్లూరించి చంపుతావే వనజా!" చిరాకు నటించింది సరయు.

"విషయం అలాంటిది మరి!" కొంటిగా అంది వనజ.

"చెప్తావా ...! నేను పోనా?"

"అమ్మో! ఒద్దులే చెప్పేస్తాను!... ఈ అందాల రాకూమారిని చేసుకోవడానికి ఓ అందాల రాకూరుడు రాబోతున్నాడు" ఉత్సాహంగా అంది వనజ.

"అబ్బబ్బ! కాస్త అర్థం అయేలా చెప్పుతల్లీ!" విసుక్కుంది సరయు.

"ఛ! ఛ! నువ్వేం కన్నెపిల్లవే! చక్కని హింట్స్ ఇచ్చినా తెలుసుకోవడం లేదు...." మరీ విసుక్కుంది వనజ.

"బావుందే వనజా! విషయం ఇదీ అని చెప్పకపోతే ఆ పిల్లకెలా తెలుస్తుంది?" మురిపెంగా కోడల్ని విసుక్కుంది వనజ అత్తగారు.

"సరే అయితే సూటిగా చెప్పేస్తున్నాను. ఇందాక చూశావ్‌గా మా పిన్నత్తగార్ని! ఆవిడకో అందమైన కొడుకున్నాడు. బుద్ధిమంతుడు. మంచి సరదా గలవాడు. నాలుగంకెల జీతం.

నిన్న మా అత్తగారు మన మధుకి మంచి సంబంధం వుంటే చూదండే అంటే వెంటనే నా మనసులో నువ్వే మెదిలావు. అందుకే వెంటనే కబురు చేశాను. ఆవిడ క్కూడా నువ్వు బాగా నచ్చావు. ఇంక ఆ రాకుమారుడు వచ్చి నిన్ను మెచ్చి...."

తన సహజ ధోరణిలో చెప్పుకుపోతున్న వనజ. సరయు ముఖం చూసి తక్కున ఆపేసింది. వనజ అత్తగారు వీధిలో ఎవరో పిలవడంతో వెళ్ళిపోయింది.

"ఏమిటి సరయూ! అలా అయిపోయా వేమిటి?" ఆతృతగా అంది వనజ.

"నువ్వీ విషయాన్ని కాస్త నాకు ముందే చెప్పాల్సింది వనజా!" అంది సరయు మెల్లగా.

బిత్తర పోయింది వనజ.

"ఇప్పుడేమైంది?" అంది ఆశ్చర్యంగా.

సరయు మాట్లాడలేదు.

"ఏమిటి సరయూ?"

"నువ్వు కాస్త తొందర పడ్డావు. రాత్రి వుత్తరంలో నే విషయం ఇదీ అని రాయాల్సింది!" అంది సరయు ఏదో ఆలోచిస్తూ.

"ఇపుడు మాత్రం ఏమయిందే?" కాస్త విసుగ్గా అంది వనజ.

"ఏం కాలేదు. కానీ ... రేపు నువ్వు చెప్పిన ఆ రాకుమారుడు వస్తే?"

"రానీ!"

"లాభం లేదు."

"ఏం నువ్వు పెళ్ళి చేసుకోవా?"

"ఎందుకు చేసుకోను?"

"మరి?..."

"కానీ ఇప్పుడు కాదు!" అంది సరయు తల దించుకుని అన్నం కెలుకుతూ.

"ఎవరికైనా మనసిచ్చావా?" ఆమెని పరిశీలనగా చూస్తూ అంది వనజ.

"ఛ! ఛ! అలాంటిదేం లేదు!" బలవంతంగా నవ్వుతూ అంది సరయు.

"అయితే మరెందుకు చేసుకోవు?"



కరిగిన శిల

"కారణం అంటూ ఏం లేదు వనజా! కానీ ఇప్పట్లో పెళ్ళి మాత్రం చేసుకోను!"

వనజ ముఖం గంభీరంగా అయిపోయింది.

"సారి సరయూ! నీ పర్మిషన్ తీసుకోకుండా చాలా చనువు తీసుకున్నాను.... కానీ ... ఒక్క సాయం చెయ్యగలవా?" సీరియస్‌గా అంది వనజ.

దెబ్బ తిన్నట్టు చూసింది సరయు.

"అదేవిఁటి వనజా! అంత నిష్ఠూరంగా మాట్లాడుతున్నావు? ... నీ మనసు నొప్పించాలని నాకు మాత్రం సరదానా? ... కానీ...."

"పరవాలేదు సరూ!... నువ్వన్నావని నేనేం బాధ పడ్డం లేదు... నేనే తొందర పడ్డాను... కాని చేసిన పొరపాటు దిద్దుకోవాలంటే నలుగురిలో నా పరువు నిలవాలంటే ... నువ్వో చిన్న సహాయం చెయ్యాలి!" గంభీరంగానే అంది వనజ.

"ఏవిఁటది?"

"రేపాదివారం మా మరిది వస్తాడు. నీకు కబురు చేసి నేనూ, అతనూ మీ ఇంటి కొస్తాం. అప్పుడు మామూలుగా ప్రవర్తించు. మిగతావన్నీ నేను చూసుకుంటాను. పెళ్ళి సంగతి నీ దగ్గర మళ్లీ ఎత్తను. ఇదంతా ఎందుకు చెప్తున్నానంటే అతన్ని ఆదివారం పంపమని మా పినత్తగారికి చెప్పాను!" అంది వనజ.

"అలాగే!" భారంగా అంది సరయు.

"సరే! అన్నం తిను!"

"మై గాడ్! ఆఫీసుకి టైమయిపోయింది." వాచ్ చూసుకుని ఒక్క అరుపు అరిచింది సరయు.

"పరవాలేదు త్వరగా తినె!" అంది వనజ.

గబగబా భోజనం ముగించి వనజకి, ఆమె అత్తగారికి చెప్పి బైటపడింది సరయు.

ఆ రాత్రి పనంతా ముగించుకుని... పడుకోబోయే ముందు ఆపేసిన కథ తిరిగి చదవడం మొదలుపెట్టింది.

* * * *

తేలిక పడ్డ మనసుతో వెళ్ళి డ్యూటిలో జాయినయ్యాడు శీను.

అతను వెళ్ళిన వారానికల్లా పెన్ని వచ్చి తనకి సహాయంగా వుందని చిన్నా దగ్గర్నించి వుత్తరం రావడంతో మరింత హాయిగా వూపిరి తీసుకున్నాడు. వారం వారం వుత్తరాలు రాస్తున్నాడు. చిన్నా కూడా అన్నింటికి జవాబులు రాస్తున్నాడు. తన ఆరోగ్యం బాగయిందని కూడా రాశాడు.

కాలం సాగిపోతోంది.

శీను ఆఫీసు పన్లతో వూళ్ళు తిరుగు తున్నాడు. ఇటీవల చిన్నా దగ్గర్నించి వుత్తరాలు కూడా తగ్గిపోయాయి.

చిన్నా కులాసాగా వున్నాడని తెలిసినా ఎందుకో తమ్ముడి దగ్గర్నించి వుత్తరాలు రాకపోతే అతనికి బెంగగా వుంటుంది.

అందుకే.... వుత్తరాలు శ్రద్ధగా రాయనందుకు చివాట్లు పెడుతూ చిన్నాకి వుత్తరం రాశాడు శీను. దాని జవాబు కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నాడు. రాజమ్మ కూడా చిన్నాని చూడాలనుందని ఒకటే గొడవ పెడుతోంది. అందుకే నాలుగు రోజులు శలవు పెట్టి రమ్మని కూడా రాశాడు.

వారం పది రోజుల తర్వాత చిన్నా దగ్గర్నించి ఓ పెద్ద వుత్తరం వచ్చింది. స్టాంప్స్ అంటించని ఆ పెద్ద కవర్ని అందించి డబ్బులు తీసుకుని వెళ్ళి పోయాడు పోస్ట్‌మేన్.

"ఎక్కణ్ణించి బాబూ వుత్తరం? చిన్నా దగ్గర్నించేనా?" ఆతృతగా అడిగింది రాజమ్మ.

"అవును రాజమ్మగారూ!.... చిన్నా దగ్గర్నించే.... ఏదో చాలా పెద్ద వుత్తరమే రాశాడు.... ముసి ముసిగా నవ్వుతూ కవరు విప్పాడు.

అందులో చాలా కాయితాలున్నాయి. అతని కనుబొమలు చిత్రంగా ముడివడ్డాయి. ఆతృతగా చదవడం మొదలు పెట్టాడు.

అన్నయ్యకి, చిన్న నమస్కరించి వ్రాయునది.... ఇది.... నీ చిన్న మామూలుగా రాసే వుత్తరం కాదన్నమాట! నీ గుండెల్లో అగ్ని రగిల్చే నిప్పురవ్వ లాంటి వుత్తరం! నీ మనసుని అల్లకల్లోలం చేసే నీ తమ్ముడి ఆఖరి వుత్తరం. చాతనైతే నేను చేసిన ఈ ఘోరాపరాధాన్ని మన్నించన్నయ్యా!

అన్నయ్యా! మనిద్దరం చిన్నతనంలోనే అమ్మ ఒడికి దూరమైనా నీ ఒడినే అమ్మ ఒడిలా చేసి లాలించావ్! నా తెలివి తేటల్ని చూసి కన్న తల్లికన్న మిన్నగా మురిసి పోయావ్! నాకు జ్వరం వచ్చి తిండి మానేస్తే నువ్వూ నాతో పాటు పస్తులున్నావ్! నా బాధే నీ బాధగా, నా ఆనందమే నీ ఆనందంగా భావించావ్.

కానీ అన్నయ్యా! ఇంత చేసిన నీకు ప్రతిగా నేనేం చేశాను? నిన్ను ఘోరంగా మోసగించాను. టైఫాయిడ్ కథని చెప్పి నమ్మించాను.

కాని అన్నయ్యా నాకే టైఫాయిడూ రాలేదు– నా రోగం నేను తెచ్చుకున్న స్వయంకృతాపరాధం వల్లే వచ్చింది. నేనో క్షుద్ర శక్తికి బానిసనైపోయాను.

నేనెలా.... పతనమయ్యానో మొదటినించి నీకు చెప్తాను. జాగ్రత్తగా చదువుకో.

ముఖాముఖిగా చెప్పడానికి కావల్సిన ఒపిగ్గానీ, సమయంగానీ నా కుంటుందనుకోను. అందుకే తప్పనిసరై ఈ వుత్తరం రాస్తున్నాను. నీ ప్రశాంత జీవితంలో తుఫాను రేపుతున్నాను. నన్ను క్షమించన్నయ్యా!

ఇంక అసలు కథ విను! కాదు! చదువు!

ఒక రోజు మా ఆఫీసుకి ఓ పెద్ద మనిషి ఏదో పని మీద ఒచ్చాడు. ప్రత్యేకంగా నా దగ్గరి కొచ్చి తనని తాను పరిచయం చేసుకున్నాడు. నా వివరాలడిగాడు. నాలాంటి యువకులంటే ఇష్ట మన్నాడు. తన వల్ల ఏదైనా సహాయం కావాలంటే మొహమాట పడకుండా అడగమన్నాడు. కాస్సేపు కబుర్లు చెప్పి వెళ్ళిపోయాడు.

అతని ప్రవర్తన నాకు వింతగా అనిపించింది. ఏదో ఆశించి నా దగ్గరి కొచ్చాడనీ, మరేదో ఆశపెట్టి తనచేత పన్లు చేయించుకోవాలను కుంటున్నాడనీ.... నాలుగూ దులిపి నా నిజాయితీని నిరూపించాలనీ అనుకున్న నా వూహలన్నీ తల్లక్రిందు లయ్యాయి.

అతనేమి అడక్కుండానే వెళ్ళిపోయాడు. తరవాత మళ్ళీ ఒస్తాడేమో అని చూశాను. రెండు మూడు నెలలదాకా అతను రాలేదు. తర్వాత వచ్చినా చిన్నగా నవ్వి వెళ్ళి పోయేవాడే తప్ప అతను ఎలాంటి సహాయం అడగలేదు.

అతనో కోటీశ్వరుడనీ, పేరు "సాగర్" అనీ, ఎన్నో రకాల బిజినెస్‌లతో పాటు భారీ ఎత్తున కాంట్రాక్ట్స్ కూడా చేస్తాడనీ, కూర్చున్న చోట్నించి కదలకుండానే అన్నీ చేయించగల సమర్థుడనీ.... అయినా, తరచూ ఇలా వచ్చి అందర్నీ సరదాగా పలకరిస్తాడనీ.... ఆఫీసులో చెప్పగా విన్నాను.

ఆయన గురించి తప్పుగా వూహించినందుకు సిగ్గుపడ్డాను. అందుకే ఆ తరవాత ఆయనొస్తే సగౌరంగా లేచి విష్ చేశాను. కాఫీ తెప్పించాను.

"థాంక్యూ యంగ్‌మాన్! మళ్ళీ కలుద్దాం. ఉయ్యార్ ఫ్రెండ్స్!" కాస్సేపు తర్వాత లేచి కరచాలనం చేసి వెళ్ళిపోయాడు.

అలా జరిగింది మా పరిచయం. తరవాత చాలాసార్లు తను వచ్చాడు. డబ్బు మంచినీళ్ళప్రాయంగా ఖర్చు చేసేవాడు. మన ఇంటి గురించీ, నీ గురించి చెప్తుంటే శ్రద్ధగా వినేవాడు. తన వ్యాపారాల్లోని మెలకువలు, కష్టసుఖాలూ చెప్పేవాడు.

అలా మా పరిచయం పెరిగింది.

మేమింత క్లోజ్‌గా వుండటం మా ఆఫీసులో చాలా మందికి ఆశ్చర్యం, ఈర్ష్య కలగ చేశాయి.

అలాంటి సమయంలో ఒకానొక విషఘడియలో ఆయన నన్ను తన ఇంటికి డిన్నర్‌కి ఆహ్వానించాడు. ఆఫీసులో మరెవర్నీ పిలవకుండా నన్ను మాత్రమే పిల్చేసరికి పొంగి పోయాను. గర్వపడ్డాను. ఆనందంగా వెళ్ళాను.

దేవేంద్ర భవనంలా వుంది ఆ ఇల్లు.

విందులో దాదాపు పది మంది మాత్రమే వున్నారు. అందరూ యువకులే. అందంగా, ఆరోగ్యంగా వున్నవారే.

అందర్నీ నాకు పరిచయం చేశాడాయన. నన్ను వాళ్ళకి పరిచయం చేశాడు.

ఉత్సాహంగా కబుర్లు చెప్పుకుంటున్నాం.

డిన్నరుకి ముందు హాట్ డ్రింక్స్ సప్లై చేశారు. నాకు అందించబోతుంటే–

"సారీ సర్! నా కలవాటు లేదు!" అన్నాను మెల్లగా.

"వ్వాట్?" అన్నారు మిగతా యువకులు, "నువ్వు గాలే పీల్చవా?" అన్నంత ఆశ్చర్యంగా.

"అవునండి! – నాకు అలవాటు లేదు!" కాస్త గర్వంగా అన్నాను. అప్పుడు నువ్వు గుర్తొచ్చావు. నీ పెంపకం గుర్తొచ్చింది. మనసు హాయిగా అనిపించింది. నాకేసి వింతగా చూశారంతా.

"వాటేపిటి!" జాలిగా చూశాడొకతను.

"అలవాటనేది పుట్టుకతో రాదు బ్రదర్! కాలానుగుణంగా ప్రవర్తించడమే మన ధర్మం. అంతెందుకు దేవతలు సైతం సురాపానం చేసారు..... ఆనాడే... ఇంక ఈ కలియుగంలో మడికట్టుక్కూర్చుంటే ఎలా? బతికిన్నాలుగు రోజులూ హాయిగా బతుకు.....

అయినా బ్రదర్!.... ఒక్క పెగ్ బ్రాంది తాగడమే కష్టమనుకునేవాడివి ముందు ముందు జీవితంలో ఏం సాధిస్తావ్?..... నా మాట విని...... ఒక్క పెగ్ పుచ్చుకో. అమర సుఖాలు అనుభవించు..... అదే మనకి మిగిలేది!....." మందు తలకెక్కుతున్న ఓ యువకుడు ఓ పెద్ద లెక్చరిచ్చాడు.

"ఎస్!..... నువ్వెన్నడూ కలలో కూడా చూడని స్వర్గం నీ దగ్గరికొచ్చేస్తుంది..... ఉఁ కేరియాన్!" మరొకతను ముద్ద ముద్దగా అన్నాడు.

నాకు కాళ్ళల్లోంచి ఒణుకొచ్చింది. ఊపిరి అందనట్టు అనిపించింది. ఎలాగో నోరు పెగల్చుకుని,

"అయామ్‌సారీ!..... నా కిష్టం లేదు. మీరు కానివ్వండి..... నేనేదైనా..... కూల్‌డ్రింక్ తీసుకుంటాను" అన్నాను.

"లీవిటాఫ్!.... అతనికి ఇష్టం లేందే ఎందుకు బలవంతం చేస్తారు?" గంభీరంగా అన్నాడు సాగర్.

"అదికాదు సర్...."

"మిస్టర్ కృష్ణా!.... మీకు ఇష్టం లేకపోతే బలవంతం ఏంలేదు..... కానీ..... ఆడవాళ్ళు సహితం..... పబ్లిక్‌గా తాగే ఈ రోజుల్లో..... మీలాంటివారున్నారంటే..... నిజంగా గొప్ప విషయమే!" అన్నాడు సాగర్.

అది ప్రశంసో, వ్యంగ్యమో అర్థం కాలేదు నాకు. కానీ ఆయన మాటలకి అందరూ పగలబడి నవ్వారు, అదేదో పెద్ద జోక్ అయినట్టు.

నాకు కోపం వచ్చింది. చటుక్కున లేచి ఒకతని దగ్గరున్న నిండు గ్లాసు అందుకుని గడగడా తాగేశాను.

"దట్స్ గుడ్!....." నవ్వాడు సాగర్.

అందరూ ప్రశంశాపూర్వకంగా చప్పట్లు కొట్టారు.

పంతానికి తాగానేగానీ దాని వాసనకి డోకు వచ్చేలా వుంది. గొంతంతా ఒకటే మంట! చేతులు ఏదో నెర్వెస్‌గా ఒణుకుతున్నాయి.

నా అనుమతి లేకుండానే మళ్ళీ గ్లాసు నింపారు. కోపంగా అదీ తాగేశాను.

రెండు నిమిషాల్లో ఒళ్ళంతా తెలికైనట్టు, అలా గాల్లో తేలిపోతున్నట్టు, హాయిగా, ఎంతో హాయిగా వున్నట్టు అనుభూతి చెందాను.

"గురుడు రుచి మరిగాడు" అన్నాడు సాగర్.

అందరూ నవ్వారు.

నేనూ నవ్వాను.

తాగాను!

మళ్ళీ తాగాను!

మళ్ళీ మళ్ళీ తాగాను.

అంతే! ఆపైన నాకు ఒళ్ళు తెలియలేదు. పెద్దగా వాంతి చేసుకున్నాను.

ఆపై ఏం జరిగిందో నాకు తెలియదు.

ఉదయం ఎనిమిది గంటలకి మెలకువ వచ్చి చూస్తే, నేనో గదిలో మెత్తని యూఫోమ్ బెడ్‌మీద పడుకుని వున్నాను.

తలంతా భారంగా వుంది. ఇంకా ఒళ్ళు తూలుతున్నట్టే వుంది. రాత్రి జరిగిందంతా ఓ కలలా గుర్తొచ్చింది. కృంగిపోయాను. నన్ను నేను తిట్టుకున్నాను. అసహ్యించుకున్నాను. ఆడదానిలా ఏడ్చాను.

తరవాత మెల్లగా లేచి అక్కడున్న నౌకర్లకి చెప్పి బైటపడ్డాను.

ఆఫీసులోనూ, ఇంట్లోనూ కూడా అందరూ నన్నే పట్టి పట్టి చూస్తున్నట్టనిపించింది. ఇంటావిడ అనుమానంగా చూసినట్టు ఫీలయ్యాను. పక్క సీట్లో అతను నా దగ్గర బ్రాంది వాసన వస్తున్నందుకు ముఖం చిట్లించాడని అనిపించింది. ఇదంతా నా వూహే కావచ్చు. అయినా ఇంకెప్పుడూ ఆ చాయల క్కూడా పోకూడదని గట్టిగా అనుకున్నాను.

మర్నాడు సాగర్ దగ్గర్నించి మళ్ళీ పార్టీకి రమ్మని... నేను వెళ్ళలేదు.

మరో నెల గడిచింది.

సాగర్ వచ్చి చిరునవ్వుతో పలకరించాడు. తన పుట్టిం రోజనీ, "టీ"కి రమ్మనీ ఆప్యాయంగా ఆహ్వానించాడు.

అతన్ని చూడగానే ఆ నాటి అనుభవం గుర్తొచ్చింది. ఆ హాయి గుర్తొచ్చింది.

అంతే!

నా నిర్ణయాలన్నీ గాలికి ఎగిరి పోయాయి.


కోతిలాంటి మనసు మళ్ళీ ఆనాటి హాయిని కోరింది.

నిజానికి ఆయన నన్ను పిల్చింది కేవలం టీకే! నాకు మాత్రం మళ్ళీ మొన్నటిలా వెళ్ళి.... ఆనాటి సుఖాన్ని పొందాలని పించింది.

"ఏవిఁటి కృష్ణా! ఆలోచిస్తున్నారు?" అన్నాడు సాగర్.

"సారీ! ఏం లేదు!" తడబడ్డాను.

గడుసులోకం — బాబు





కరిగిన శిల

"సాయంత్రం ఆరు గంటలకి.... పార్టీ...."

"కానీ...."

"మీరు భయపడక్కర్లేదు!.... కేవలం టీకే నేను పిల్చేది!" నవ్వాడాయన.

"సరే!" అనేశాను.

అతను తృప్తిగా వెళ్ళిపోయాడు.

అనుకున్నట్టు ఆ సాయంత్రం సాగర్ ఇంటికి వెళ్ళాను. ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది. ఎవరూ వున్నట్టు లేరు.

"బాబుగారున్నారా?" అక్కడే తోట పని చూసుకుంటున్న నౌకర్ని అడిగాను.

"వెల్‌కమ్ మిస్టర్ కృష్ణా!" అంటూ వచ్చాడు సాగర్.

నేను తీసి కెళ్ళిన ప్రజెంటేషన్ ఆయన కిచ్చి గ్రీటింగ్స్ చెప్పాను. ఆయన నవ్వాడు అదోలా.

"ఎవరూ.... ఇంకా వచ్చినట్టు లేదేం?" అన్నాను చుట్టూ చూస్తూ.

"ఎవర్నీ పిలవ లేదు!" అన్నాడాయన.

"అదేవిటి?" ఆశ్చర్యంగా చూశాను.

"అవును మిస్టర్ కృష్ణా!.... ఎందుకో ఈసారి పెద్దగా ఏం ఫంక్షన్ చేద్దామనుకోలేదు. కానీ హటాత్తుగా మీరు గుర్తొచ్చారు. పిలవాలని పించింది. పిల్చాను!" అన్నాడాయన.

"థాంక్యూసర్!" అన్నాను మనస్ఫూర్తిగా. "అంతటి పెద్ద మనిషి ఎవర్నీ పిలవకుండా నన్ను మాత్రం పిల్చాడంటే.... అంతకన్న అదృష్టం ఏం వుంది?" అనుకున్నాను.

"కాఫీ.... ఆర్ టీ?... ఏం తీసుకుంటారు?" నన్ను తన పర్సనల్ రూమ్‌లోకి తీసికెళ్ళి కూర్చొపెడుతూ అడిగాడు సాగర్.

"ఏదైనా పర్లేదు సర్!"

"ఏదైనా పర్లేదా?" సూటిగా చూస్తూ అన్నాడతను.

నేను తడబడ్డాను.

"అదే.... కాఫీ, టీల్లో!" గొణిగినట్టు అన్నాను.

పక్కున నవ్వాడతను.

నేను తలదించుకున్నాను. మనసులో మాత్రం "హాట్ డ్రింక్ ఆఫర్ చేస్తే బావుండు" అనిపించింది.

"అది సరే.... హాట్ డ్రింక్స్ అంటే మీరెందుకంత హేట్ చేస్తారు?" కుతూహలంగా అడిగాడతను.

"హేట్రెడ్ కాదు.... ఎవరైనా చూస్తే.... బావుండదు." గొణిగినట్టు అన్నాను.

"ఎవరు చూస్తారు?"

"చూడకపోయినా.... వాసన తెలుస్తుంది. ఆ వాసన నాకూ నచ్చలేదు!"

క్షణం ఆలోచించిన సాగర్–

"వాసన సంగతి సరే.... ఆ అనుభవం నీకు నచ్చిందా?" పరిశీలనగా నన్నే చూస్తూ అన్నాడతను. నేను మాట్లాడ లేదు.

"ఒక్క వాసన మాత్రమే మీ అభ్యంతరానికి కారణం అయితే మరో వుపాయం వుంది!"


"ఏవిటది?" ఆతృతగా అడిగాను.

నా ఆతృత గ్రహించిన సాగర్ చిన్నగా నవ్వాడు.

"రేపు సాయంత్రం ఇదే టైమ్‌కి రండి. చెప్తాను!" అన్నాడు. నేను సరే అన్నట్టు తల వూపాను.

తరవాత కాఫీ, టిఫిన్స్ తెప్పించాడు– ఇద్దరం తిన్నాం. నేను అతనితో మాట్లాడుతున్నా, నా మనసంతా ఆ వాసనలేని బ్రాంది మీదే ఉంది.

(ఇంకా ఉంది)


రోజూ స్కూలు అయిపోగానే, మా స్నేహితులతో కలిసి, గ్రౌండ్‌కి వెళ్ళి బాస్కెట్ బాల్ ఆడుకుంటాను. ఒకసారి గ్రౌండ్‌లోకి వెడితే, అలిసిపోయి, కదలలేనంత వరకు ఆడతాము. అయితే ఏం? ఇంటికి వెళ్ళగానే మా అమ్మ నాకు ఒక కప్పు హార్లిక్స్ యిస్తుంది. అహా, శక్తినిచ్చే పానీయం, హార్లిక్స్! నిజంగానే బలే రుచిగా ఉంటుంది.
మాల్టెడ్ బార్లీ, వెన్నతో కూడిన పాలు, బంగారు వన్నె గోధుమలలోని పోషక శక్తుల మంచితనమంతా చక్కగా రంగరించబడిన హార్లిక్స్ ఎంతో రుచికరమైన పానీయం.
పోషక శక్తిని సమకూర్చేందుకు ఉత్తమ మార్గంగా అందరు నమ్ముతారు. 100 సంవత్సరాలకు పైగా ప్రపంచమంతటా లక్షలాది కుటుంబాలు హార్లిక్స్‌ని నమ్ముకున్నాయంటే ఆశ్చర్యం ఏముంది?
Horlicks
The Great Nourisher
కొత్త సమయం, కొత్త రూపం
మంచి పుష్టికరమైనది

HMM-9044TEL

వ్యక్తిగతం



పెపిటానోబుల్ (44) ఇంగ్లాండుకు చెందిన మహిళ. సిపాయిల తిరుగుబాటు కాలంలో భారత దేశంలో పని చేసిన ఈమె ముత్తాత డైరీ చదివి ఈ దేశం పట్ల ఆకర్షితురాలై 1970లో ఇక్కడికి వచ్చింది. భారతీయ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల పట్ల అనురక్తి కలిగిన ఈమె దేవాలయాలలో జరిగే క్రతువులని గురించి తెలుసుకోడానికి కేరళలో స్థిరపడింది. ఒకప్పుడు ఇంగ్లాండులో చలనచిత్ర రంగంలో ఫిలిం ఎడిటర్‌గా పనిచేసిన ఈమె హిందూ ఆచార వ్యవహారాలు, దేవాలయ ఉత్సవాలకి సంబంధించిన దృశ్యాలన్నిటినీ తన కెమేరాలో బంధించింది. వాటిలో 30వర్ణ చిత్రాలని సెప్టెంబరులో న్యూయార్క్‌లోని రాక్‌ఫెల్లర్ సెంటర్‌లో జరిగే ప్రదర్శనలో ఉంచుతున్నారు. ఈమె ఆ ప్రదర్శన ప్రారంభోత్సవానికి ఒంటరిగా వెళ్ళటంలేదు. 'గాంధీ' చిత్రంలో నెహ్రూ పాత్ర ధరించిన రోషన్‌సేత్‌ని ఈమె జూలై 12న ఢిల్లీలో వివాహం చేసుకున్నది. దంపతులిద్దరూ దానికి హాజరవుతారు. పెపిటాకి ఏనుగులంటే చాలా ఇష్టం. ఆశియా క్రీడోత్సవాలకి ఢిల్లీ వెళ్ళిన ఏనుగులతో పాటు ఈమె కూడా వెళ్ళి వాటి ప్రవర్తనని ప్రత్యక్షంగా తెలిపే రీతిలో ఫొటోలు తీసిందీమె ... □



సెర్గీ బుబ్‌కా రష్యాకి చెందిన పోల్‌వాల్ట్ ఛాంపియన్. ఇటీవల మాస్కోలో జరిగిన గుడ్‌విల్ గేమ్స్‌లో ఆయన 6.01 మీటర్లు (19 అడుగుల 8 1 3 అంగుళాలు) ఎత్తు దూకి పోల్‌వాల్ట్‌లో కొత్త రికార్డు నెలకొల్పారు. ఆ విజయం తర్వాత జరిగిన పత్రికా సమావేశంలో విలేఖరులు ఆయనని ఇరుకున పెట్టాలని ఓ తమాషా ప్రశ్న వేసారు. ఈ ఘనవిజయాన్ని ఎవరికి అంకితం ఇస్తారని ఆయనని అడిగారు. కొందరు ఆయనకి తర్ఫీదు ఇచ్చిన కోచ్ అని చెబుతాడని అనుకుంటే మరికొందరు అక్కడ ఉన్న అత్యున్నత రాజకీయ వ్యవస్థకని. ఒకళ్ళు గోర్బచేవ్ అనుకుంటే మరొకరు గుడ్‌విల్ గేమ్స్‌కి ఆద్యుడైన టర్నర్‌కి అని చెబుతాడని ఊహించుకున్నారు. కాని వాటిని తలక్రిందులు చేస్తూ ఈ కొత్త విజయాన్ని ఏడాది వయసు నిండబోతున్న తన కుమారుడికి అంకితం ఇస్తానని బుబ్‌కా అనటంతో వాళ్ళంతా అవాక్కయినారు. □

వారఫలం

29-8-1986 శుక్రవారం మొదలు 4-9-1986 గురువారం వరకు

★ **మేషం :** బాగా పుంజుకొంటారు. ఉత్తమ వారఫలం. రాశిబలం బాగున్నది. ఇంట 'శుభం' జరుగనున్నది. యత్న కార్యసిద్ధి. వ్యాపారమందు లాభం. నాట్య నాటక రంగాన కొందరకు, చలనచిత్రరంగాన కొందరకు సదవకాశాలు, ద్రవ్యాదాయం. స్త్రీలకు : ఉద్యోగ లాభం, ఆదాయం.

★ **వృషభం :** నూతనంగా మీరు ఈ వారంలో, ఒకానొక వ్యవహారం సాధింప యత్నిస్తారు. అనుకూల ఫలం సాధింపనున్నారు. చాలామందికి ఆరోగ్య విషయంలో హెచ్చరిక. బంధు విరోధం వస్తుందేమో, ఓర్మితో వ్యవహరించండి. అనవసర వ్యాసంగంతో ప్రొద్దుపుచ్చుట జరుగుతుంది. గ్రహించండి. స్త్రీలకు : స్థిరాస్థి చిక్కులు.

★ **మిధునం :** సహచరులు, ధనాఢ్యులు, మిత్ర బృందం మీకు అనుకూలురు కాగలరు. మాటకు విలువ పెరుగుతుంది. ఆదాయ వ్యయాలు సమపాళ్ళలో ఉంటవి. పత్రికాధిపతులకు. ఉద్యోగస్థులకు మేలైన వారం. స్త్రీలకు : కొందరకు సభా గౌరవం, వృత్తియందనుకూలం. స్వల్పాదాయం.

★ **కర్కాటకం :** ఏ పని చేసినా, ఏ వ్యవహారం తలపెట్టినా, ఏ వ్యాపారానికి 'నాంది' పలికినా, ఎక్కడికి ప్రయాణం సాగించాలన్నా, ఏ కళా రంగాన యత్నించాలన్నా ఈ వారం చాలమందికి అనుకూలం. అవకాశాలు చిక్కుతాయి. ఆదాయమున్నది. స్త్రీలకు : చాల మందికి వస్తు వాహన వస్త్రాదులు సేకరించుటకు వారఫలం అనుకూలం.

★ **సింహం :** వయసు మీరినవారు, ఈ రాశి జాతకులు ఆరోగ్యరీత్యా జాగ్రత్తగా ఉండాలి. ఉద్యోగ సంబంధంగా చేసిన యత్నాలు ప్రయోజన కరములు. ధనాదాయమున్నది. తగిన వ్యయం కూడా లేకపోలేదు. స్త్రీలకు : ఉన్నత విద్యావకాశాలు కొందరకు. ఆశించిన 'సీట్లు' కొందరకు లభిస్తాయి. శుభవార్తా శ్రవణం.

★ **కన్య :** హోదా పెరిగే అవకాశాలున్నాయి. శ్రమకు తగిన పారితోషికం అందుతుంది. నాట్య నాటక, చిత్రరంగకోవిదులకు, రచనా ప్రవీణులకు చక్కని అవకాశాలున్నాయి. గ్రహించి, వ్రాకులాడాలి. స్త్రీలకు : ఉద్యోగమందు పెంపు, అనుకూల వార్తాశ్రవణం, ద్రవ్యలబ్ధి. కొందరకు లాటరీలందు గెలుపు చెప్పదగిన అంశాలు.

★ **తుల :** కొంతకాలం పట్టుదలతో చేసిన వ్యవహారం, నడుమలో వదిలారుగా! మరి యిప్పుడైనా పూర్తి చేయాలిగా! శ్రమకరమే, అయినా వదలవచ్చునా? రాజకీయంగా మేలుగాదు. డబ్బు అందుట నిజం. వ్యయం కాచుకొని ఉన్నది. స్త్రీలకు : దూర ప్రయాణాలు సూచితం. ద్రవ్యాదాయం.

★ **వృశ్చికం :** ఏ విధంగా ఉత్తమఫలం ఆశింపరాదు. వారఫలం అనుకూలం గాదు. వారమంతా శ్రమించినా ఉత్సాహంరాదు. అధిక వ్యయం, గ్రహస్థితి అనుకూలంగాదు. చాలామందికి ఆరోగ్యం చెడవచ్చు. మరి ముందు జాగ్రత్తకు 'రాశిఫల పఠనం' అవశ్యమేగా!. స్త్రీలకు : ఉద్యోగావకాశం కొందరకు, వృత్తి మార్పు కొందరకు.

★ **ధనుస్సు :** వ్యవహారరీత్యా ఉత్తమం. ఆదాయమున్నది. వ్యాపారం సుగమంగా జరుగుతుంది. నాట్య, నాటక, చలనచిత్ర, ఆటపాటల్లో చేయి తిరిగినవారికి సదవకాశాలుంటాయి. కాస్త శ్రమిస్తే చాలు, అనుకూలమే. స్త్రీలకు : వృత్తి వికాసం, శుభవార్తా శ్రవణం, కుటుంబానందానికి అవకాశంగల వారం.

★ **మకరం :** ఉద్దేశించి, త్రికరణశుద్ధితో మీరు ఏ వ్యవహారం తలపెట్టినా శుభాంతంగా ముగుస్తుంది. ఈ వారంలో మీకు చేరవలసిన సొమ్మైనా చేరుతుంది. మీ పట్ల యింతవరకు విరోధ భావంతో ఉన్నవారు, సామరస్యంతో వ్యవహరిస్తారు. రాజకీయంగా అడుగు ముందుకు వేయటం మేలే. స్త్రీలకు : గృహానందం. ఉద్యోగ లాభం. బంధుప్రీతికి అనుకూలం.

★ **కుంభం :** సాటివారితో గొడవలు రాకుండా, మిత్ర బంధువుల వలన మనస్తాపం రాకుండా చూచుకొండి. పత్రికారంగాన అనుభవం గడించిన వారికి, సాహితీరంగాన మెలకువగల వారికి, భారీ వ్యాపారం చేసేవారికి 'వారఫలం' అనుకూలం. ధనాదాయముంటుంది. గమనించండి. స్త్రీలకు :- సర్వవిధాలా మేలైన వారం.

★ **మీనం :** మీ శ్రద్ధాసక్తులు లాభదాయకాలు. ఏమో వ్రాయబడిందని, అలక్ష్యం చేయకండి. అంతా గ్రహబలాన్ని అనుసరించే అనుకూల ప్రతికూలాలు. లాభనష్టాలు, ఆదాయ వ్యయాలు, కళారంగాన మీకు సదవకాశాలున్నాయి. శ్రమించి అందుకోండి. స్త్రీలకు : ఉద్యోగరీత్యా, వ్యవహారరీత్యా అనుకూలప్రదాయక వారం.

—విద్వాన్ కోట సత్యారంగయ్య శాస్త్రి

చీర

"సుచరిత"

"పండక్కి అమ్మాయి వస్తానని ఉత్తరం రాసింది. దాన్నెప్పుడూ వట్టి చేతులతో పంపవలసి వస్తోంది. ఈసారైనా దానికి చీరపెట్టి పంపాలి".

ఆడపిల్లలు ఈ నగ మా అమ్మ పెట్టింది. ఈ చీర మా పుట్టింటొరు పెట్టారు. ఈ వస్తువు మా ఆయన కొన్నాడు అని చెప్పుకోవడంలో ఆనందపడిపోతారు అలాంటిది తాను చీర పెట్టడం యింత వరకు కుదరనే లేదు కూతుర్ని మేనల్లుడికి యిచ్చాం గాబట్టి అతగాడికి తమ పరిస్థితి పూర్తిగా తెల్సు గాబట్టి తమ వద్ద నుండి అతగాడు కూడా ఏం ఆశించడు. ఎప్పుడైనా పండక్కో పబ్బానికో పిలిస్తే ఎందుకత్తా ఖర్చు అని దాటేస్తాడు. నర్సమ్మ ఆ రోజు వంట చేస్తున్నంత సేపూ యివే ఆలోచనలు.

భర్త తెచ్చింది తనూ భర్తా తినడాన్కే సరిపోతోంది. తను గూడా ఏదో ఒక పని చేస్తానంటే. నువ్వు సంపాదిస్తుంటే నేను గాజు తేసుకొని నూకోవాలా? అంటాడు. ఏలాగైనా అమ్మాయి వచ్చేసరికి చీర రెడి చెయ్యాలి అనుకొంది నరస్సమ్మ.

* * * * *

'పన్నమ్మ సినిమా కెడదాం వస్తావా?' పక్కింటి రామలక్ష్మి వచ్చి పిల్చింది.

ఏం సినిమానో ఏమోనే అమ్మాయ్! నాకు భక్తి సినిమాలు తప్ప నచ్చవే. నువే పోరాదూ? నర్సమ్మ అంది.

"భక్తి సినిమానే పిన్ని చానా బాగుందట! ఉదయం ఆటలెగా బాబాయ్ డ్యూటీ నుండి వచ్చేసరికి మనం సినిమా చూచి రావచ్చు" బ్రతిమలాడింది రామలక్ష్మి.

'డబ్బులు లేవు లేవే రామలక్ష్మి నువ్వు వెళ్లిరా నా మనస్సు కూడా ఏం బాగలేదు".

'నా దగ్గరున్నాయిలే పిన్ని నువ్వు చీర మార్చుకొని బయలుదేరు ముందు. బట్టలు మార్చుకు వస్తానేను' అని వెళ్లింది రామలక్ష్మి.

హాలు దగ్గర జనం కిక్కిరిసి వున్నారు.


టిక్కెట్లు దొరికేలా లేవు పిన్ని' అంది రామలక్ష్మి.

"నువ్వుండవే. యింత దాకా వచ్చి సినిమా చూడకుండా వెళ్లిపోవడమా నువ్వు యిక్కడే వుండు నేను వెళ్లి పట్టుకొస్తాను టిక్కట్లు" అంటూ నర్సమ్మ జనంలోకి వెళ్లిపోయింది. పది నిముషాల్లో చేతిలో టిక్కట్లుతో వచ్చిన నర్సమ్మను చూచి ఆశ్చర్యపోయింది రామలక్ష్మి.

సినిమా మొదలయ్యింది. పదిహేను నిముషాల తర్వాత భక్తిరసంతో మునిగిపోయారందరూ. దేవతా వేషధార్లు తెర పైకి రాగానే మేనేజిమెంట్ వారు యథాశక్తి ధూప దీపాలు హారతులు వెలిగిస్తున్నారు.

ఢమరుకాల మోతలతో తప్పెట డోలు వాయిద్యాలతో పాట మొదలైంది తెర మీద. కన్పించే దృశ్యానికి అనుగుణంగా హాల్లో చిందులు మొదలయ్యాయి. యిలాంటిది ముందే వూహించిన మేనేజిమెంటు వారు పసుపు నీళ్లు, వేపమండలు, సాంబ్రాణీ పొగ సామాగ్రి సిద్ధం చేశారు. పూనకాలు వచ్చిన వాళ్లను శాంతింప జేయుడాన్కి తాపత్రయ పడుతున్నారు. ఒకళ్లను శాంతపర్చే సరికి మరొకళ్లకు వస్తోంది పూనకం.

తెర మీద గోల కంటే హాల్లో గోలతో పాటు ఎవర్ని



దేవత ఆవహిస్తుందో నన్న భయం ఏర్పడింది. పాట అయిపోయిన తర్వాత పది నిముషాలకు సద్దుమణిగింది.

యింటర్‌వెల్ అయిపోయింది.

హాలు ముందు ఆవరణలో దేవి విగ్రహాన్కి యధావిధి పూజలు జరుగుతున్నాయి. అందరూ విభూతి కుంకుమా తీసుకు వెడుతున్నారు.

నర్సమ్మ రామలక్ష్మి కూడా తీర్థ ప్రసాదాలు విభూతి కుంకుమలు తీసుకొన్నారు.

విభూది పెట్టుకో పిన్ని నీకసలే భక్తి ఎక్కువ. అమ్మవారు పూనిందంటే.... అసలే నాకు భయం మళ్లీ లోనికి వెళ్లేటప్పుడు చెప్పింది రామలక్ష్మి.

'పిచ్చిదానా భయమెందుకో నవ్వుతూ అంది నర్సమ్మ.

* * * * *

మళ్లీ సినిమా ప్రారంభం అయ్యింది. మరో భయంకర సన్నివేశం వుందనీ అప్పుడింకా పూనకాలు ఎక్కువ వస్తాయని జనం అనుకొంటున్నారు. ఆ సన్నివేశం ఎప్పుడా అని అందరూ ఎదురు చూస్తున్నారు. అరగంట గడిచింది.

ఆ సన్నివేశం రానే వచ్చింది. ముందు జాగ్రత్తగా మేనేజిమెంటు వాళ్లు రంగంలోకి దిగారు సాంబ్రాణీ వగైరాలతో ...

వూఁ హూఁ హఁ హఁ ......

పూనకాల వాళ్ళు వూగుతున్నారు. చిందులు వేస్తున్నారు.

'వూఁ హూఁ హూఁ......'

నర్సమ్మ లేచింది కుర్చీలోంచి. రామలక్ష్మి దూరంగా పోయింది. సాంబ్రాణీ పొగవాడు – వేపమండల వాడు. పసుపునీళ్ల బకెట్ వాడూ అందరూ చేరారు.

"అమ్మా శాంత పడమ్మా. ఏం అపచారం జరిగిందమ్మా?" సాంబ్రాణీ పొగవాడు గుప్పెడు సాంబ్రాణీ నిప్పుల్లో పోసి విసిరాడు.

"ఆఁ ఆఁ వూఁ వూఁ హహ హఁ"

వూగిపోతోంది నరసమ్మ.

"ఏం తల్లీ ఏం కావాలి తల్లీ?" చుట్టూ చేరిన వారిలో నుండి ఒకాయన అడిగాడు.

చీర

"రేయ్ నా సంగతి బొత్తిగా మర్చిపోయార్రా".

'అమ్మా! ఎవరమ్మా నువ్వు?'

నెనా! నన్ను గుర్తు పట్టవా? నేను రా మహంకాళి చెల్లెల్ని మరిడమ్మని.

"దండాలు తల్లీ దండాలు." ఎందుకొచ్చావ్ తల్లీ ఏం గావాల?

'రేయ్? అన్ని పూజలూ మహంకాళికి అయితే మరి నా సంగతేమిట్రా'.

'తల్లీ శాంతించు తల్లీ. నువ్వే కన్నెర్రజేస్తే వామెం మాడిపోతామ్'

ఆఁ ఆఁ అలా రండిరా దారికి. నాగ్గావలసింది యిస్తారా?' నర్సమ్మలోని మరిడమ్మ అడిగింది.

'ఏం గావల జెప్పు తల్లి. కొలుపులు జెయ్యమంటావా. మేకపోతును బలి యివ్వమంటావా?' 'అయేం వద్దు. నాకు యింత పసుపు కుంకుమలిచ్చి ఫట్టుచీర పెట్టి పంపండి' చిందులు తొక్కుతూ అడిగింది నర్సమ్మ ఉరఫ్ మరిడమ్మ.

'అలాగే తల్లీ అలాగే శాంతించు, శాంతించు' అంటూ హాలు కుర్రాడిని ఓనరు దగ్గరకు పంపించారు జనం.

"సార్! సార్! ఎవరో ఒకామెకు పూనకం వచ్చింది సార్ మరిడమ్మ పూనింది".

ఆఁ అయితే ఏమంటావ్? ఓనరు అడిగాడు. హాలంతా గోలగా వుంది సార్. పసుపు కుంకుమా పట్టు చీరా కావాలంట. అవి తెమ్మని అందరూ నన్ను పంపారు సార్.

"ఏడిశావ్. మరిడమ్మ పూనటమేమిట్రా. రోజూ గంతులేసే ఆ పూనకాల వాళ్లంతా మనం డబ్బులిచ్చి పిలిపించే వాళ్లె కదా క్రొత్తగా ఈవిడెవరు. రహస్యంగా పదో పరకో కావాలంటే సరిచెయ్ యిచ్చేద్దాం" ధీమాగా అన్నాడు ఓనరు.

నావల్ల కాదండీ. ఆమె అలాంటి రకం కాదు. నిజంగానే ఆ మరిడమ్మ తల్లి పూనినట్టుంది.

రేయ్ సాంబడూ నిజంగా పూనకాలు వస్తాయంటావా? "ఏమో వాదనకు యిది సమయం కాదండీ. ఆవిడను చూస్తుంటే మిమ్మల్ని నన్ను కూడా పీక్కుతినేలాగుంది ముందు పట్టు చీర తేకపోతే జనం నన్ను బ్రతక నిచ్చేటట్టు లేరు. అదుగో వాళ్లె వస్తున్నారు చెప్పండి."

నలుగురైదుగురు అడామగా వచ్చారు ఆఫీసు దగ్గరకు "ఏవండీ ఓనరు గారూ మీరేం పట్టించుకొన్నట్టు లేదు. హాల్లో ఆవిడను పట్టుకో లేకుండా వున్నాం ముందా పసుపు కుంకుమ పట్టు చీర తెప్పించండి." దబాయించారు వాళ్లందరూ.

యింక తప్పలేదు ఓనరు గార్కి క్యాష్ కౌంటర్లోంచి మూడొందలు తీసి యిచ్చారు సాంబడికి.

రయ్యిన పోయి పట్టు చీర తెచ్చాడు సాంబడు.

"రేయ్ తెండిరా ఆ చీర యిలా తెండి. అమ్మా! తల్లీ మరిడమ్మ తల్లీ యిదిగో పట్టుచీర శాంతించు తల్లీ" హాల్లో జనంలో ఒకామె చీర లాక్కొని నర్సమ్మ మీద కప్పింది.

ఆఁ హాఁ. యిక వెళుతున్నానురా. నన్ను మరువకండి నర్సమ్మలోని మరిడమ్మ పలికింది.

'పోయిరా తల్లీ పోయిరా' అరిచారందరూ.

* * * * * *


రామలక్ష్మి నర్సమ్మను బయటకు తీసుకు వచ్చింది. "రావుడూ ఎందుకే అపుడే బయటికి రమ్మన్నావ్. సినిమా యింకా అయిపోలేదుగా" అమాయకంగా అడిగింది నర్సమ్మ.


నీకు తెలీదు పిన్నీ నిన్ను మరిడమ్మ తల్లి పూనింది బాగా అలిసిపోయావ్. సినిమా పోతేపోయింది యింటికి పోదాం పద అని రిక్షా మాట్లాడింది రామలక్ష్మి.

నర్సమ్మను యింటి దగ్గర దింపి తనూ వెళ్లింది.

నర్సమ్మ ఒక్క ఉదుటున లోనికి వచ్చింది. కనకదుర్గ పటం ముందు వాలింది. "నన్ను క్షమించు తల్లీ నన్ను క్షమించు. కూతురికి చీర కొని పెట్టలేని స్థితిలో నాటకం ఆడాను. నాకు యింత కంటే మార్గం కన్పించలేదు. నా మీద పగపట్టమాకు నన్ను నీవే...."

మ్రాన్పడి పోయింది రామలక్ష్మి. నర్సమ్మను పరామర్శిద్దామన్న తల్లిని వెంట బెట్టుకొని వచ్చింది. నర్సమ్మ వేడుకోలు యింకా విన్పిస్తూనే వుంది రామలక్ష్మికి. □






"నాకు తెలుసు... చిన్న-చిన్న పళ్ల
రాక్షసులు నా పళ్లలో కన్నాలు చేస్తాయి.
ఎందుకంటే, మా అమ్మ నాకు
విడమర్చి చెప్పిందిగా: అవి నిజంగా
'బ్యాక్టీరియా' అట, అవి నోట్లో
మిగిలిపోయిన అన్నం ముక్కలతో కలిసి
'ఆమ్లాల'ను పూరించి 'పంటి ఎనామిల్'పై
దాడి చేసి కన్నాలు అంటే 'పుప్పిపళ్లు' చేస్తాయి.
కాని నా పళ్లు పాడవవని నాకు తెలుసు.
ఎందుకంటే నా దగ్గర వుందిగా
నా సూపర్ ఫైటర్!
ఫోర్‌హెన్స్ ఫ్లోరైడ్...
దీని సహాయంతో పుప్పిపళ్లతో
పోరాడ్తా. గెలిచేస్తా!
REPLACE CAP
FOAMING Forhan's FLUORIDE
The toothpaste that tightens gums, fights cavities
The Super Fighter
నా సూపర్ ఫైటర్‌లోని ఫ్లోరైడ్
నా 'పంటి ఎనామిల్'ను గట్టి చేసి,
నొప్పి కల్గించే పుప్పిపళ్లు కాకుండా చేస్తుంది.
మా అమ్మ ఎంత మంచిదో. రుచికరమైన, నురుగునిచ్చే
నా సూపర్ ఫైటర్ గురించి నాకంతా నేర్పింది."
ఆకర్షణీయమైన క్రొత్త ప్యాక్‌లో!
FOAMING Forhan's FLUORIDE
ఫోర్‌హెన్స్ ఫ్లోరైడ్
పుప్పిపళ్లను ఎదుర్కొనే సూపర్ ఫైటర్!
429-GM-244 TEL

సీరియల్:

నిశ్శబ్ద సంగీతం

బెహరా వెంకట సుబ్బారావు

(గత సంచిక తరువాయి)

భర్త బయటకు వెళ్ళగానే ఫోను చేసింది. ఉషని వెంటనే పంపమని రమకి చెప్పింది. బాగా పొద్దుపోయాక యిల్లు చేరుకొంది ఉష. కూతురు రాగానే అడిగింది తల్లి.

"ఆ చంద్రశేఖర్ దేవూరు?" అని.

"అమలాపురం అని చెప్పేడు!" చెప్పింది.

"వాళ్ళమ్మగారు సాయంత్రం మీ నాన్నగారితో మాట్లాడారు!"

తడబడింది ఉష.

"నాన్నగారితో నా? ఏమని?" భయంగా అడిగింది.

"మీరిద్దరూ ప్రేమించుకొన్నారనీ – పెళ్ళి చేసుకోవాలనుకొంటున్నారనీ! నాన్నగారు రెచ్చిపోయారు! నా మీద విరుచుకు పడ్డారు!"

ఉష మౌనం వహించడంతో అనుమానం ధృవపడి అడిగింది.

"నిజమా? మీరిద్దరూ ప్రేమించుకొన్నారా?" తల్లి నిగ్గదీసి అడుగుతూంటే నీళ్ళు నమిలింది ఉష.

"చెప్పవే? నిజమా?" హుంకరించింది.

"అవునమ్మా!" అంది తల వంచుకొని వణికే పెదవులతో. కూతురి జవాబుకి అదిరి పడింది తల్లి.

"ఎంతకు తెగించావే! నాతో ఒక్క మాటైనా చెప్పావా?" నోరు నొక్కుకుంది పార్వతమ్మ.

నేల చూపులు చూస్తూ వుండిపోయింది ఉష.

"ఈ విషయం మీ నాన్నగారికి తెలిస్తే మనిద్దర్ని కలిపి ముక్కలు ముక్కలుగా నరికి హుసేన్‌సాగర్‌లో పడేస్తారు! వెర్రి వెర్రి వేషాలు వేయక నోరు మూసుకొని యింట్లో పడి వుండు! అయిన సంబంధం! మేనరికం! అయిశ్వర్యం, హోదా రెండూ వున్న కుటుంబం! అవ్వ! యివేం బుద్ధులే! వచ్చేనెల్లో కాదు! పది రోజుల్లోనే ఓ ముహూర్తం వుందిట! ఆ ముహూర్తానికే నీకు పెళ్ళి చేసేస్తాం!" ఆవేశపడింది పార్వతమ్మ.

"అమ్మా!" తలెత్తింది ఉష. ఆమె కళ్ళలో నీరు నిండుకొంది.

జరిగిన కథ :-3 : రేణుకకి టెలిఫోన్ ఆపరేటర్ ఉద్యోగానికి యింటర్వ్యూ వస్తే హైదరాబాద్‌లోని డాక్టరుగారింటికి వచ్చింది. డాక్టరుగారు చనిపోయి నాలుగేళ్ళయిందని తెలుసుకున్న రేణుక బాధపడింది. శంకరం ఏక్సిడెంట్‌లో చనిపోయాడని తెలుసుకొని బాధపడ్డాడు రఘు రేణుకకి ట్రైనింగ్ అయిపోయి హైదరాబాద్‌లోనే ఉద్యోగం రావడంతో తను వేరుగా అద్దె ఇంట్లోకి వెళ్ళిపోయింది అనసూయమ్మ అన్నయ్య రామనాథంగారు తన కూతురు ఉషను రఘుకిచ్చి పెళ్ళి చెయ్యాలని ఉందని అనసూయమ్మని అడిగి వెళ్ళారు. రేణు తండ్రి చనిపోయారు. ఉష తను శేఖర్‌ని ప్రేమించానని, అతనినే పెళ్ళి చేసుకుంటానని, ఈ విషయం అత్తయ్య వాళ్ళకి చెప్పమని రేణుని అడుగుతుంది. ఉష శేఖర్‌ని ప్రేమించిందని తెలుసుకున్న రామనాథంగారు ఉగ్రులయ్యారు.

"నాకీ పెళ్ళిష్టం లేదమ్మా! చేసుకొంటే శేఖర్నే చేసుకొంటా! లేకపోతే హుసేన్‌సాగర్‌లో పడి చస్తా!"

కూతురి మాటలకి నిర్ఘాంతపోయింది పార్వతమ్మ.

"ఇలాంటి పనులు చేసే కన్నా చచ్చినా పర్వాలేదే! నాలుగు రోజులేడ్చి వూరుకొంటాం! ఆ కులం గోత్రం తెలీని వాడ్ని పెళ్ళాడితే నిన్ను చూసి జీవితాంతం ఏడ్వాల్సి వస్తుంది. చస్తే చావ్! ఎవర్ని బెదరిస్తావ్?"

ఉద్రేకంలో ఏం మాట్లాడుతోందో తెలీని పరిస్థితిలో వుంది పార్వతమ్మ.

"అమ్మా!" అంటూ బావురుమని ఏడుస్తూ సోఫాలో కూలిపోయింది ఉష.

మెయిన్ గేటు దగ్గర కారు హారన్ వినిపించింది. రామనాథం గారొచ్చారని ఆ తల్లీ కూతుళ్ళు గ్రహించారు. కంగారుపడ్డారు. తర్వాత భయంతో గడగడలాడారు.

"లేమ్మా లే! బాత్‌రూంకి పోయి మొహం కడుక్కో!" కూతుర్ని లోపలకి పంపించింది పార్వతమ్మ.

"నాన్నగారికి ఏమీ సమాధానం చెప్పకు! ఎదురు జవాబు చెబితే మరి రెచ్చిపోతారు!" లోనికి పోతూన్న కూతుర్ని హెచ్చరించింది.

భర్త హాల్లోకి ప్రవేశిస్తూంటే కంగారుని కప్పిపుచ్చుకొంటూ ఎదురుగా వెళ్ళింది. హాల్లో అడుగు పెడుతూనే ప్రశ్నించారు రామనాథంగారు.

"ఉష వచ్చిందా?"

జవాబు చెప్పలేదు పార్వతమ్మ.

"ఏవిటింత హడావిడిగా వున్నారు? కూర్చోండి! కాఫీ తెస్తా!" అంది సాఫీగా.

"కాఫీ వద్దు! అర్జంటుగా నాగార్జునసాగర్‌కి వెళ్ళాలి! అక్కడ కూలీలు కొట్టుకొన్నార్ట! ఎంత రాత్రికైనా తిరిగొస్తా! ఈ సంగతి చెప్పడానికి ఫోన్ చేసా! ఎంత సేపు రింగైనా ఆన్సరు చేయలేదు! ఇంట్లో లేవా?"

అప్పుడు జ్ఞాపకం వచ్చింది పార్వతమ్మకి. కూతురుతో మాట్లాడుతుంటే ఫోన్ చాలా సేపు మ్రోగింది.

"లేదండి! మేడ మీద గులాబి మొక్కలకి నీళ్ళు పోస్తున్నా! ఇప్పుడే కిందకి దిగా!" చెప్పింది.

"సరే! ఎంత రాత్రైనా తిరిగి వచ్చేస్తా!" అని నాలుగడుగులు వేసి వెనక్కి తిరిగి మరలా అడిగారు.

"ఉష యింటి కింకా రాలేదా?"

"లేదండి! ఒదిన ఫోను చేసింది! భగవద్గీత చదివించుకొంటోందిట! భోజనం అయాక పంపిస్తానని చెప్పింది." చెప్పింది తడబడుతూ.

"సరే!" అని సంతృప్తి పడి గబగబా వెళ్ళి కారెక్కారు. కారు కదిలింది. పార్వతమ్మ గుండె దడ తగ్గింది.

తన గదిలో బోర్లా పడుకొని ఏడుస్తున్న కూతుర్ని చూసి పిచ్చి పిల్ల అనుకొంది.

రాత్రి పడుకొనే ముందు కూతురు టానిక్ కలిపి అందిస్తూంటే అంది.

"రేప్పొద్దున్న నీవు అత్తారింటికి వెళ్ళిపోతే నా ఆలనా పాలనా ఎవరు చూస్తారు తల్లీ! మీ నాన్నగారి కెప్పుడూ కాంట్రాక్టుల గొడవే! ఒక్కక్షణం

యింటి పట్టున వుండరు!"

"నేనెక్కడికి వెళ్ళనమ్మా!" అంది తల్లి పక్కనే మంచం మీద కూర్చుంటూ ఉష.

"పెళ్ళి చేసుకొని అత్తారింటి కెళ్ళవా?" ఆశ్చర్యపోయింది.

"అసలు పెళ్ళే చేసుకోనమ్మా!"

"అయితే బికారిలా తిరిగే ఆ శేఖర్నే పెళ్ళి చేసుకొంటావన్న మాట!" ఆవేశ పడింది తల్లి.

"అమ్మా! ఆతనికి మనసిచ్చాను! కోరిన వరుణ్ణి పెళ్ళి చేసుకోవాలని, హాయిగా ఆనందంగా జీవించాలని అందరు కన్నెపిల్లల్లాగే కలలు కన్నాను. నాకు నచ్చిన నేను మనసిచ్చిన వానితో వివాహం కుదరదని మీరంటున్నారు. ఒకరికి మనసిచ్చి వేరొకర్ని కట్టుకొని జీవితాంతం ఆత్మవంచన చేసుకొని నటించలేనమ్మా! కపట ప్రేమ చూపిస్తూ కాపురం చేయలేనమ్మా! కన్నెపిల్లల కోరికలు ఎలా వుంటాయో నీకు తెలియనివి కావమ్మా! కన్నతల్లితో గాక మరెవరితో చెప్పుకోగలనమ్మా!"

తల్లి ఒడిలో తల దూర్చి వలవలా ఏడ్చింది ఉష. తల్లి హృదయం తల్లడిల్లింది. ఒడిలో ఎక్కి ఎక్కి ఏడుస్తున్న కూతుర్ని లేవదీసి అనునయించసాగింది.

"లేమ్మా లే! ఎలా జరిగేది అలా జరుగుతుంది! కానీ ఒక్క సంగతి! మీ నాన్నగారికి మాత్రం ఎదురు సమాధానం చెప్పకు! వీలు చూసుకొని నేనే ఆయనతో మాట్లాడ్తా!"

ఉష మనస్సు ఊరట పొందింది.

* * * *

ఉషకి తెలివచ్చేసరికి బాగా పొద్దెక్కింది. బ్రష్ తీసుకొని గది బయటకు వెళ్ళింది. పక్క గదిలో వున్న తండ్రికి కాఫీ తీసుకొని వెళ్తూ తల్లి కన్పించింది. రాత్రి తండ్రి తిరిగి వచ్చాడని గ్రహించింది. తల వంచుకొని నెమ్మదిగా తండ్రి గుమ్మం దాటింది. ఎక్కడ చూస్తారో! చూసి పిలుస్తారన్న భయం! బాత్ రూం నుంచి తిరిగి వస్తూ, తలిదండ్రుల మాటలు విన్పించడంతో గుమ్మం దగ్గర ఆగిపోయింది.

"ఆ చంద్రశేఖర్ మినిష్టరు గారి బావమరది కదా! మంచి సంబంధమే! ఓసారి ఆలోచించండి!" తల్లి తండ్రికి సలహా యిచ్చింది.

"ఆ కుర్రాడి ఆస్తిపాస్తు లేవిటో, అంతస్థేమిటో తెలీదే! మినిష్టరు గారికి ఏ ఆస్తిపాస్తులు లేవుట! నాలుగు డబ్బులు సంపాదించుకొనే రోజులే అయినా ఆయన దేనికీ ఆశ పడ్తూ. కింద వాళ్ళని తీసుకోనీయడు! పనులు చేయించుకో లేక చస్తున్నాం! రెండేళ్ళయినా ఫైనలు బిల్లు యింకా పేమెంటు కాలేదు! పని బాగులేదని ఇంజనీర్లని గట్టిగా మందలించార్ట! తిరిగి పని చెయ్యమంటున్నారు యింజనీర్లు! అతనో కొరకరాని కొయ్య!"

"అవును! తప్పేముంది!" అంది తల్లి మామూలు ధోరణిలో యధాలాపంగా.

"అలా అంతా కరక్టుగా చేసుకొని పోతే నీకీ నాడు ఈ బంగళా వుండేదా? మునుపటి లాగే ఆ అద్దె కొంపలో నే వుండాల్సి వచ్చేది. కారులో కాదు రిక్షాల్లోనూ ఆటోల్లోనూ తిరగాలి! తెల్సిందా?"

చికాకు పడ్డాడు తండ్రి.

భర్తను అనవసరంగా రెచ్చగొట్టినందుకు నొచ్చుకొంది పార్వతమ్మ. సముదాయించడానికి ప్రయత్నించింది.

"పోనీండి! ఆ గొడవలు ఎప్పుడూ వుండేవే! కాకపోతే మరి కాస్త ఖర్చవుతుంది! ఒకదానిలో వస్తుంది మరో దానిలో ఏమీ మిగలదు!"

భర్తను ప్రసన్నుని చేసుకోవాలనుకొంది.

"అబ్బాయి బియ్యేయో ఏదో పాసయాట్ట!" అంది.

"ఎమ్మే పాసయానని చెప్పాడు!" – తండ్రి.

"ఎమ్మే పాసైన వాడికి ఉద్యోగం దొరక్కపోదు! వాళ్ళ బావగారే వేయిస్తారు మంచి ఆఫీసరు ఉద్యోగం! మంచి స్థితిపరుడిలాగే కన్పిస్తున్నాడు! అయినా మనకున్నది ఒక్కర్తే కూతురు! వాళ్ళ ఆస్థితో మనకి పనేం వుందండి! మన ఆస్థి ఉషకే కదా!"

"మేనరికం కాదని రేప్పొద్దున్న నా చెల్లిలికి ఎలా మొహం చూపించమంటావ్?"

"నేనొకటి చెబుతా వినండి!" అంది నిదానంగా.

"ఏమిటి?" ఆతృత పడ్డారు రామనాధంగారు.

"మనకి మగ సంతతి లేదు! ఎల్ల కాలమూ యిలా వుండిపోము! ఆ అబ్బాయిని యిల్లరికం వచ్చేయ మందాం! మీకు సాయంగా వుంటాడు. అల్లుడూ కూతురూ మన కళ్ళ ముందే తిరుగాడుతూ వుంటారు. అతనికి వుద్యోగం లేకపోతే ఏం? అబ్బాయి మొహం చూసైనా నాలుగు పెద్ద కంట్రాక్టు లిప్పిస్తారు మినిష్టరు గారు! బంధుత్వం కల్సాక అంత కఠినంగా



నిశ్శబ్ద సంగీతం

వ్యవహరించరు! ఆవేశ పడకుండా కాస్త నిదానంగా ఆలోచించండి! మేనరికం అని వల్లమాలిన అభిమానానికి పోతే అంత్య దశలో మనం అగచాట్లు పడాల్సి వస్తుంది. డబ్బు ముఖ్యం కాదు! ఆఖరి కాలంలో మనల్ని కనిపెట్టుకొని చూసే వాళ్ళు కావాలి!"

ఆలోచనలో పడ్డారు రామనాథంగారు.

"టిఫిన్ తయారైందేమో చూసి వస్తా!" అంటూ బయటపడింది పార్వతమ్మ.

తేలిక పడిన హృదయంతో తల్లిని అనుసరించింది ఉష.

* * * *

మూడు రోజులు గడిచాయి. తండ్రి కెదురు పడకుండా మసలింది ఉష. రామనాథంగారు యింటి దగ్గర వుండడవే అరుదు! ఉదయం ఎనిమిది గంటలకి బయలుదేరతారు. ఒంటి గంట ప్రాంతంలో భోజనం చేసి, ఓ గంట విశ్రమించి తిరిగి వెళ్తారు. పది గంటలు దాటాక రాత్రి యిల్లు చేరుకొంటారు. ఆఫీసులకి, వర్క్‌స్పాట్‌కి తిరుగుతూ వుంటారు. చాలా బిజీ మనిషి. రాత్రి పదిన్నరైంది. భర్త భోజనం ముగించి గదిలోకి వెళ్ళాడు. తక్కిన పనులు గబగబా ముగించుకొని భర్త గదిలోకి వెళ్ళింది పార్వతమ్మ. ఉష నిద్ర పోతోంది. భర్తతో ఏ విషయమైనా మాట్లాడ్డానికి పార్వతమ్మకి అదే అదునైన సమయం.

కుర్చీ లాక్కొని భర్త కెదురుగా వేసుకొని కూర్చొంది. ఆయన న్యూస్ పేపరు చూస్తున్నారు. భార్య రాకను గమనించారో లేదో తెలీదు.

"అబ్బ! ఆ పేపర్ని పక్కకి పెడుదురు!" విసుక్కొంది. పేపర్ని పక్కకి పెట్టి ఏం కావాలన్నట్టు భార్య వైపు చూసారు రామనాథంగారు.

"ఏమాలోచించారు?" అడిగింది.

"ఏ విషయం?"

"అదేనండి! మన ఉష పెళ్ళి సంబంధం విషయం!" మతి మరపుకి చికాకు పడింది.

"ఆలోచించాలి! తొందర పడ్తే ఎలా?"

"ఇలా ఆలోచిస్తూ రోజులు గడిపితే ఆ కుర్రాణ్ణి చక్కా ఎవరో ఎగరేసుకు పోతారు! మినిష్టరు గారి బావమరది! అందమైన వాడు! పైగా చదువుకొన్న వాడు! లక్షలకి లక్షలిచ్చి పిల్లనిస్తామంటారు! మన అదృష్టం కొద్దీ అతనే చేసుకొంటానంటున్నాడు. ఓసారి వెళ్ళి మంత్రిగార్ని కలవండి!"

భర్తను తొందర చేసింది.

శివోక్తం

(ప్రఖ్యాత కన్నడ కవి సర్వజ్ఞ వచనాలు ఆధారంగా)

తనువున విభూతి రేఖల దాల్చినంత
కాయమును కావి బట్టల గప్పినంత
మనుజుని పరమయోగీంద్రుడనకుమయ్యా
ఇంద్రియ విజేతయే యోగి ఇలను సుమ్ము.

లింగధారణ చేయంగ లేదు ఫలము
ధాత్రి చుట్టి వచ్చిన ఫలితమ్ములేదు
పరమ నిశిత దోషజ్ఞ తన్ ఫలము సున్న
ఆశను మనమ్ము వీడని యంతవరకు.

వేద సమ్మత వాక్కుల పేదవాడు
చెప్ప, ప్రజ పరిహాసమ్ము చేయునతని
కలిమి గలవాడు చొప్ప మాటలను బలుక
ఇతడె శేషాహి యనుచు భజించునతని

\- కనమలూరు వెంకట శివయ్య

"కనుక్కోవడ మెందుకు? ఇద్దరూ పెళ్ళి కిష్ట పడ్డారుగా! పోతే ఉషని అతనికిచ్చి పెళ్ళి చేయడవా(మానడవా(అని ఆలోచిస్తున్నా!"

భర్త మళ్ళీ మొదటికి రావడంతో పార్వతమ్మకి కోప మొచ్చింది. అయినా బయట పడలేదు.

"అంతకన్నా పెద్ద సంబంధం తేగలరుటండి మీ కూతురికి?"

రామనాథంగారు మౌనం వహించారు. కొంత సేపు నిశ్శబ్దంగా గడిచింది.

"ఈ రోజు మధ్యాహ్నం శేఖర్ వచ్చాడు!" చటాల్న తలెత్తి భార్య వైపు చూసారు రామనాథంగారు.

"ఏమన్నాడు?" అడిగారు.

"ఏమంటాడు! నేనేమైనా అడిగితే కదా! మామూలుగా ఉషతో ఓ అరగంట మాట్లాడి వెళ్ళాడు!"

"చాలా పొరపాటు చేశాను పార్వతీ!" ఆయన మాటల్లో పశ్చాత్తాపం ధ్వనించింది.

"ఏం జరిగింది?" పార్వతమ్మకి అర్థం కాలేదు.

"ఆనాడు ఆఫీసు నుంచి తిరిగి వస్తూంటే శేఖర్ నా కారు దగ్గర నిలబడ్డాడు. మంత్రిగారి బావమరిది కదా అని మర్యాదకోసం లిఫ్టు కావాలా అని అడిగా! కారెక్కాడు. ఇంటిదాకా వచ్చాడు కదా అని లోపలికి ఆహ్వానించాను. అదే నే చేసిన పొరపాటు! అప్పటి నుంచీ రోజూ మనింటికి రావడం ఉషతో, బాతాఖానీ కొట్టడం మొదలు పెట్టాడు. అదే యింతవరకూ వచ్చింది!"

"ఏ పొరపాటూ లేదు! మన అమ్మాయి అదృష్టం బావుండి అతను మనకు తటస్థపడ్డాడు. వేరే ఆలోచనలు పెట్టుకోకండి! రేపు అతని అభిప్రాయం ఏవిఁటో కనుక్కొందాం! ఆ తర్వాత నెమ్మదిగా మీ చెల్లెలుకి నచ్చ చెప్పొచ్చు!" తేలిగ్గా తేల్చి పారేసింది పార్వతమ్మ.

మర్నాడు మధ్యాహ్నం ఎక్కడకీ వెళ్ళలేదు రామనాథం గారు. నాలుగ్గంటల వేళప్పుడు శేఖర్ వచ్చి ఉష గదిలోకి వెళ్ళాడు. ఆ సమయంలో రామనాథంగారు తన గదిలో నిద్ర పోతున్నారు. భర్తని లేపింది పార్వతమ్మ. శేఖర్ రాకను వివరించింది. ఒక గంట గడిచింది. హాల్లో సోఫాలో కూర్చున్నారు రామనాథం గారు. ఉషా శేఖర్ లిద్దరూ మేడ మెట్లు దిగుతూ కన్పించారు. తండ్రిని చూసాక పైమెట్టు మీదనే ఆగిపోయింది ఉష. శేఖర్ అది గమనించ లేదు. మెట్లు దిగాడు.

"శేఖర్! యిలా వచ్చి కూర్చో!" ఎదురుగా వున్న సోఫాని చూపారు. భర్త పక్కనే సోఫాలో కూర్చుని వున్న పార్వతమ్మ లేచి ఎడంగా నిలబడింది. తండ్రి ప్రశాంతంగా కన్పించడంతో ధైర్యం చేసి నెమ్మదిగా మెట్లు దిగింది ఉష. ఎదురుగా వున్న సోఫాలో ఆశీనుడయ్యాడు శేఖర్. తండ్రికి వెనుకగా శేఖర్‌కి తల్లికి ఎదురుగా నిలబడింది ఉష.

"నీ వుద్యోగ ప్రయత్నం ఎంతవరకూ వచ్చిందోయ్?" పలకరించారు రామనాథంగారు.

చిన్నగా నవ్వి చెప్పాడు శేఖర్–

"నాకేమో ఉద్యోగం చేయాలని వుందండి! బావగారు వద్దంటారు. ఇంటి పట్టున వుండి వ్యవసాయం చూసుకో మంటారు! అమ్మ కూడా అలాగే అంటుంది! అక్క వాళ్ళకి వంత పాడుతోంది! ఎమ్మే పాసయి పొలం దున్నుకోవడమా అని ఆలోచిస్తున్నా!"

"ఏపాటి వ్యవసాయం వుంటుంది బాబూ?" మధ్యలో కలుగ జేసుకొని అడిగింది పార్వతమ్మ.

"మా తండ్రి గారికి నేనొక్కడినే కొడుకుని! ఆయన పోతూ యాభై ఎకరాల మాగాణీ, నలభై ఎకరాల కొబ్బరితోటా మిగిల్చారు! అంత వ్యవసాయం నేను చూసుకోగలనా చెప్పండి?"

ఆశ్చర్య పోయింది పార్వతమ్మ. నోట మాట రాలేదు కొంతసేపు. భర్త మొహం లోకి చూసింది. ఆయన సుముఖంగానే వున్నట్లు తోచింది. కొండంత బలం వచ్చింది.

"అయితే ఏం చేద్దామనుకొంటున్నావ్?" అడిగింది ఆనందాన్ని అణచుకొంటూ.

"బాగా ఆలోచించానండి! పెద్దవాళ్ళు చెప్పినట్లుగానే


మీ పాపాయికి
అందించండి సెరిలాక్ లాభం
ఘనపదార్థాలను తొలిసారిగా రుచి చూపిస్తూ
సుమారు 4వ నెల నుంచి మీ పాపాయికి పాలతోపాటు ఘనపదార్థాలూ కావాలి. దీన్ని సెరిలాక్ కానుకతో ప్రారంభించేందుకు ఇదే సరైన సమయం.
పోషకాహార లాభం :
సెరిలాక్ ప్రతి మోతాదులోనూ మీ పాపాయికి కావలసిన పోషక పదార్థాలు-ప్రొటీన్లు, కార్బొహైడ్రేట్లు, క్రొవ్వుపదార్థం, విటమిన్లు, ఖనిజాలు అన్నీ ఉన్నాయి. మీ పాపాయికి ప్రత్యేక అవసరాలకు తగినట్టుగా సరైన పాళ్ళలో అన్నీ సమతూకంలో ఉన్నాయి.
రుచి లాభం :
సెరిలాక్ మంచి పోషక పదార్థాలకు, మంచి రుచిని కలిపింది. పాపాయిలకు సెరిలాక్ రుచి భలే ఇష్టం.
సమయం ఆదా లాభం :
సెరిలాక్ ముందుగా వండినది. దానిలో పాలూ పంచదార ఉన్నాయి. దాన్ని వెచ్చటి నీటిలో కలిపితే చాలు. క్షణంలో ఆహారం తయారు.
మీ పాపాయికి సమతూకంలో పోషకాహారాన్ని అందించేందుకు తయారుచేయడంలో పరిశుభ్రతను పాటించేందుకూ డబ్బా మీది సూచనలను జాగ్రత్తగా పాటించండి.
ఉచిత సెరిలాక్ పుస్తకం కోసం వ్రాయండి.
సెరిలాక్
పోస్ట్‌బాక్స్ నం: 3.
న్యూఢిల్లీ-110 008.
Nestlé
Cerelac
instant milk cereal
Already contains milk just add to water
Nestlé
సెరిలాక్ రక్షణ: పోషకాహారంలో పరిపూర్ణం-ఎంతో రుచికరం

ఏరు

శ్రీమతి జి. స్నేహలత కొప్పాకొత్త

సన్నని ఆ కాలిబాట వెంట వడివడిగా నడుస్తున్నాడు మధుసూధన్. మధ్యాహ్నపు ఎండ చాలా తీక్షణంగా వుంది. నడుస్తున్నవాడు ఒక్కసారి ఆగి రుమాలుతో నుదుటిమీద చెమట తుడుచుకుని గాఢంగా నిట్టూర్చాడు చుట్టూ చూస్తూ. దూరంగా మందగమనంతో ప్రవహిస్తున్న ఏరు కనిపించింది. చుట్టూ ఎటు చూసినా పచ్చని వరిచేలూ, చేలగట్లమీద వరుసలుగా నిలబడిన కొబ్బరి చెట్లూను. ఆ మిట్ట మధ్యాహ్నం ఎండలో, ఆ ఆకుపచ్చని ప్రకృతి మధ్య అతను వేసుకున్న సూట్, బూట్లు చాలా కృత్రిమంగా అసహజంగా వున్నాయి. ఇవేవీ అతను పట్టించుకున్నట్లు లేదు. ఉక్కని భరించలేక వేసుకున్న జాకెట్ విప్పేసి చేత్తో పట్టుకుని ఏరు వంక నడవసాగాడు మధు. కాస్సేపు అక్కడ కూర్చోగానే ప్రాణం లేచి వచ్చింది అతనికి. ఒక్కసారి అలసట అంతా తీరిపోయినట్లు అనిపించింది. ఏరు మీదుగా వచ్చేగాలి చల్లగా, హాయిగా అతన్ని తాకింది.



ఈ ఏరుకీ తనకీ వున్నది ఎప్పటి అనుబంధం! తను చిన్నప్పుడంతా ఆ పల్లెలో పుట్టి పెరిగాడు. చిన్నతనం గురించి తనకు ఏమి మధురస్మృతులు లేవు. అన్నీ కష్టాల కథలే! చిన్నతనం గురించిన భయంకర జ్ఞాపకాలే! మనస్సు చిన్నబోయినప్పుడూ, తన నెవరైనా మాటలతో బాధించినప్పుడు ఈ ఏటి గట్టుకు వచ్చి కూర్చునేవాడు తను. ఏటిలోని అలలను చూస్తుంటే మనసుకి ఎంతో ఊరట కలిగేది. అమ్మ వెతుక్కుంటూ వచ్చి తనను బ్రతిమాలి వెనక్కు తీసుకు వెళ్ళేది.

ఈ ఏటి నుండి పది నిముషాలు నడుస్తే తన పల్లె వస్తుంది. తన తాత ముత్తాతలంతా పల్లెలోనే వుండేవారు. తనకి జ్ఞానం తెలిసేటప్పటికే తండ్రి పోయాడు. తాతలనాటి ఇల్లు అప్పుల వాళ్ళ పాలయింది. అమ్మ అక్కడే వున్న ఒక డాక్టరు గారింట్లో వంటమనిషిగా చేరింది. తను వంట పని చేస్తూ తనకు చదువు చెప్పించింది.

తనను అందరూ "వంటావిడ భారతమ్మగారి కొడుకు" అంటూనే రిఫర్ చేసేవారు. డాక్టరుగారి పిల్లాడు, ఇంజనీరు గారి అబ్బాయి వగైరా టైటిల్స్ ఎప్పుడు లేవు తనకు. వాళ్ళ పిల్లల్ని, వాళ్ళు తమ తండ్రులని గురించి చెప్పుకుని గర్వపడే తీరూ చూస్తే, తనకు చాలా అసూయ, బాధ కలిగేది. డాక్టరుగారు తన కొడుకుని ఒళ్ళో కూర్చోపెట్టుకుని "బాబూ ప్రసాద్! నువ్వు అమెరికా వెళ్ళి పెద్ద చదువులు చదివి గొప్పవాడి వవ్వాలి" అంటూ కొడుకుని ముద్దు పెట్టుకునే వారు. ఆ దృశ్యం చూసినప్పుడు తన మనస్సు తండ్రి లేనందుకు విలవిల్లాడేది. అమ్మ దగ్గరకు పరిగెత్తుకొని వెళ్ళి కొంగు పట్టుకుని ఏడ్చేవాడు.

డాక్టరుగారి పిల్లలు సుజాత, ప్రసాద్ తనతో చాలా స్నేహంగా వుండేవారు. సుజాత తనకంటే నాలుగేళ్ళు చిన్న. ప్రసాద్ తనకంటే ఐదేళ్ళు పెద్ద. ఎప్పుడూ ముగ్గురూ కలిసి ఆడుకుంటూ వుండేవారు.

ఇప్పుడు తనకున్న ఒకే ఒక కోరిక.... ఆ పల్లెకి వెళ్ళి తన ఐశ్వర్యం, చదువూ, దర్పా, పొజిషన్ అన్నీ పల్లె వాళ్ళకి చూపించుకోవాలి. ముఖ్యంగా డాక్టరుగారి ఇంట్లో అందరూ తనను చూసి జెలసి ఫీల్ అవ్వాలి. వంట మనిషి కొడుకైనా సరే, ఎవరైనా సరే కష్టపడితే ఎంతటి ఉన్నత శిఖరాలని అధిరోహించగలరో అందరికి తెలియ జేయాలి!

అమెరికా నుండి ఇండియాకు విజిట్‌కి వచ్చి, మళ్ళీ ఈ పల్లె చూడడానికి రావడానికి మరో కారణం కూడా వుంది. అమ్మకు చేసిన ప్రామిస్! తాతలనాటి ఇల్లు, నాన్న పోయాక, రక్షించుకోలేక అమ్మ ఏడిచిన ఏడుపు తను ఎప్పటికి మరిచి పోలేదు. అమ్మని ఊరుకోబెట్టడానికి చిన్నపిల్లాడైన తను చేస్తున్న ప్రయత్నాలు చూసిన వాళ్ళు కంట తడిపెట్టుకున్నారు.

"బాబూ! అమ్మలా నువ్వు ఏడవకు. పెద్దాడవయ్యాక ఈ ఇల్లు మళ్ళీ కొను. మీ తాతలనాటి ఇల్లు నువ్వు తిరిగి సంపాదించుకోవాలి" అన్నారు అప్పటి తన మాష్టారు రామనాథం గారు తన తల నిమురుతూ. ఆయన మాటలు తన చిన్నారి మనసులో గాఢంగా నాటుకున్నాయి. ఇవాళ ఆ ఇంటికి వెళ్ళి, అక్కడ ఎవరు నివసిస్తున్నా సరే, ఎంత ధర అడిగినా సరే.... ఆ ఇల్లు కొనేసి, ఆ ఇల్లు వున్న స్థానంలో ఒక పెద్ద మేడ కట్టేసి, తాతలనాటి తన లోగిలి, గర్వంగా ఆ పల్లెలో తలెత్తుకు నిలబడేటట్టు చెయ్యాలి. ఆ ఊహతోనే అతని శరీరం

గగుర్పాటు చెందింది. మనస్సు నూతనోత్సాహంతో నిండి పోయింది.

జేబులో రుమాలు తియ్యబోతూంటే ఒక "ఎన్వలప్" క్రిందపడి దాంట్లో వున్న ఫోటోలు చెల్లాచెదురయ్యాయి. అవి వంగి చేత్తో తీసుకొని వాటిమీద వున్న మట్టి దులిపాడు. అందమైన నలుగురి అమ్మాయిల ఫోటోలు. తన పెళ్ళి సంబంధం కోసం వచ్చిన అమ్మాయిల ఫోటోలు. అంతా ధనవంతుల బిడ్డలే! పెద్ద చదువులు చదువుకున్న వారే! ఇవన్నీ డాక్టర్ గారికి చూపించాలి. అప్రయత్నంగా చిన్న తనంలో ఆయన అన్న మాటలు గుర్తు వచ్చాయి మధూకి.

చిన్నప్పుడు సుజాత ఒకసారి "మధూ! బువ్వాలాట ఆడుకుందాం రా! నువ్వు మొగుడూ, నేను పెళ్ళామూనూ...." అంటూ పిలిచిందితన్ని. అక్కడే హాల్లో పేపరు చదువుకుంటున్న డాక్టర్‌గారు మండిపడ్డారు. "సుజీ! అలా ఎప్పుడూ అనకు. నీకు వంటావిడ కొడుకుని పెళ్ళి చేసుకునే ఖర్మ ఏమిటి! దర్జా అయిన సంబంధం చూసి చేస్తాను" అంటూ సుజాని దగ్గరకి పిలిచి ముద్దు పెట్టుకున్నారు.

"ఛీ! ఫో! నువ్వు నా మొగుడివి కావు!" అంటూ నాన్నగారి అండ చూసుకుని తనని ఛీత్కారం చేసింది. తను వస్తున్న ఏడుపుని ఆపుకుందుకు విశ్వ ప్రయత్నం చేస్తూ వంటింట్లోకి పరిగెత్తి అమ్మని పట్టుకుని బావురుమని ఏడ్చాడు.

డాక్టరుగారికి తప్పకుండా తనకు వచ్చిన గొప్ప గొప్ప సంబంధాల గురించి చెప్పాలి. మధూలో అణువణువూ ప్రతీకారం కోరింది తనకు చిన్నప్పుడు జరిగిన అవమానానికి.

ఆ పల్లెకి వెళ్ళి తన ఐశ్వర్యం చూపించుకుంటే తప్పించి తనకున్న హోదాకు విలువ లేదనిపించింది ఆ క్షణంలో మధూకి.

"ఎంత ఐశ్వర్యం సంపాదించినా అందరి ముందూ ఎంతో నిరాడంబరంగా వుండే తను, పల్లె అనగానే ఎందుకు ఇంత అహంకారం నిండిన మనస్సుతో ఆలోచిస్తున్నాడు?" మనసులో ఒక మూల గిల్టీగా ఫీల్ అయ్యాడు.

"చిన్నప్పుడు నీవు గడిపిన చిన్నతనమే ఈ అహంకారానికి కారణం!" అంటూ మనసు మరో మూల సర్ది చెప్పసాగింది.

లేచి నిలబడి తన ఖరీదైన పాంట్సుమీద అంటిన దుమ్ముని గట్టిగా దులుపుకున్నాడు. అమెరికాలో కొన్న అతి ఖరీదైన అతని సూటు మురికిగా అయింది. తను వేసుకున్న సూట్ వైపు అపురూపరంగా చూసుకున్నాడొకసారి. ఆ పల్లెలో తను ఎప్పుడూ "ఓవర్ సైజ్" బట్టలు వేసుకునే బ్రతికాడు. తనకంటే పెద్దాడైన ప్రసాద్ వెలిసిపోయిన బట్టలూ, అప్పుడప్పుడు డాక్టరుగారు కొనిచ్చిన బట్టలూ వేసుకుని బ్రతికాడు. తన ఇష్ట ప్రకారం బట్టలు కొనిపెట్టేవారు ఎవరూ లేరు తనకు. ఆ క్షణంలో తన బ్రతుకుమీద తనకే జాలి వేసింది మధూకి.

* * * *

పరిచయమున్న ఆ ఇంటి గుమ్మం వైపు ఉత్సాహంగా నడిచాడు మధూ! వీధి గుమ్మం తలుపు వేసి వుంది. మునపట్లా అక్కడ సందడిగా లేకపోవడం అతనికి ఆశ్చర్యం కలిగించింది. ఎప్పుడూ నిత్య కల్యాణం పచ్చతోరణంలా వుండేది ఆ ఇల్లు. నిత్యం పది మంది ఆ ఇంట భోజనానికి లేచేవారు. వున్నది ఇద్దరే పిల్లలయినా వచ్చి పోయే అతిథుల కోసం డాక్టరు గారికి అమ్మ వంట సాయం కావలసి వచ్చేది.

ఇంటికి ఎవరైనా వస్తే, "భోజనానికి లేవండని" సరాసరి వాళ్ళని వంటింట్లోకి తీసుకు వెళ్ళడమే డాక్టరు గారికి తెలుసు. ముందు వంటింట్లోకి వెళ్ళి భార్యతో చెప్పడం వగైరా అలవాట్లు లేవు ఆయనకు. ఆయన పిలిచే అతిథులకీ, అమ్మ రుచిగా చేసే వంటలకీ, డాక్టరుగారి భార్య విమలమ్మగారు చూపించే మర్యాదలకీ చక్కగా సరిపోతుందని అంతా అనుకునే వారు ఆ రోజుల్లో.

ఏ సందడీ లేకుండా బావురుమంటున్న ఆ ఇంటి గుమ్మం మధూ మనస్సుని కలచి వేసింది ఎందుకనో! ఆ వీధి గుమ్మం వైపు దొడ్డిలోనే ఎప్పుడూ తనూ, సుజాత, ప్రసాద్ ఆడుకునే వారు. అపురూపంగా ఆ పరిసరాలన్నీ చూస్తున్నాడు మధూ వీధి గుమ్మం దగ్గరే నిలబడి.

"బాబూ! నువ్వు ప్రసాద్ స్నేహితుడవా! నేను పెద్దదాన్ని అవుతున్నాను. నీ పేరు గుర్తులేదు బాబూ!" తలుపు తెరుస్తున్న విమలమ్మగారి మాటలకి ఉలిక్కిపడి తలెత్తి చూశాడు మధు.

నిశ్చేష్టుడయ్యాడు. నోట మాట రాలేదు. ఎప్పుడూ కలకలలాడుతూ బోలెడు నగలూ, నుదుట పెద్ద కుంకం బొట్టూ, పూలూ, జరి చీరలలో కనిపించే ఆవిడ బొట్టులేని ముఖం, తెల్ల చీర....

"అమ్మగారూ! నేనూ మధూ నండి" అన్నాడు గొంతు పెగుల్చుకుని. ఆవిడ గుర్తు తెచ్చుకుందుకు ప్రయత్నం చేస్తోంది.

"నేనమ్మా! మీ ఇంట్లో వంటావిడ భారతమ్మగారి కొడుకుని" అన్నాడు మధూ.

ఆవిడ కళ్ళలో సన్నని కన్నీటి తెరలు వాలాయి. ప్రశంసతో కూడిన ఒక చిరునవ్వు ఆవిడ పెదాలపైన వెలిసింది.

"చాలా సంతోషం బాబూ! నువ్వు బాగా పైకి వచ్చినట్టున్నావు. భారతమ్మ అనుకున్నది సాధించింది. మీ అమ్మను కూడా తీసుకు రావలసింది. ఇక్కడ వున్నన్నాళ్ళూ నాకు ఒక అక్కలా వుండేది భారతమ్మ" ప్రేమ, ఆప్యాయత పొంగి పొర్లాయి ఆవిడ మాటల్లో.

మధూ కళ్ళు అప్రయత్నంగా చమర్చాయి.

"అమ్మగారూ! నేను అమెరికాలో మంచి ఉద్యోగంలో సెటిల్ అయ్యాను. నేను ఇంత పైకి వచ్చాక, సరిగ్గా సుఖపడే రోజుల్లో అమ్మ బ్రతికి లేదు" నిస్సహాయత, వేదనా తొంగి చూస్తున్నాయి మధు మాటల్లోనూ, ముఖంలోనూ.

"బాబూ! బాధపడకు. ఎక్కడ వున్నా ఆవిడ ఆత్మ శాంతిస్తుంది" కళ్ళు చీర కొంగుతో వత్తుకుంటూ



అన్నారు ఆవిడ.

"లే బాబూ! అన్నం తిందువుగానీ...." అంటూ వంటింటి వైపు దారితీస్తున్న ఆవిడ వెనకే వెళ్ళాడు మధు.

చాలా తృప్తిగా, సంతోషంగా వుంది మధూకి ఆ వంటింట్లో కూర్చుని భోజనం చేస్తుంటే. తనూ, ప్రసాద్, సుజాత అక్కడే కూర్చుని భోజనం చేసేవారు. సుజాత తన కిష్టంలేని పన్నీ తన కంచంలో పడేస్తూ వుండేది. అమ్మ చూడకుండా. చిరునవ్వు వెలిసింది మధూ పెదాల పైన.

విమలమ్మగారు కొసరి కొసరి వడ్డిస్తూ తన కష్ట సుఖాలు చెప్పుకుంటున్నారు. పెళ్ళయిన ఏడాదికే భర్త మరణించి పుట్టింటికి చేరిన సుజాత గురించి. ఎమ్. ఏ. పాసైనా ఉద్యోగం సంపాదించుకోలేక పోతున్న తన కొడుకు గురించి, కూర్చుని తింటూంటే తరిగి పోతున్న ఆస్తుల గురించి ఆవిడ చెప్తూంటే. మధూ మనస్సు వికలమైంది. అన్నం గొంతు దిగలేదు. మెల్లిగా చెయ్యి కడుక్కుని వీధి గదిలోకి వెళ్ళాడు మధూ. మధు కళ్ళల్లో నిండిన నీరు చూసి అతనిని ఇంకా భోజనం చెయ్యమని బలవంతం చెయ్యలేక పోయారు విమలమ్మగారు.

వీధి గదిలో నిలువెత్తు డాక్టరుగారి ఫోటో వుంది. ఆయన అక్కడ నిలబడి సంతోషంగా తన వైపే చూస్తున్నట్లుగా వుంది. అప్రయత్నంగా చేతులు జోడించి ఆయనకు నమస్కరించాడు మధూ.

ఆయన మాటల వల్ల తను చిన్నప్పుడు బాధపడినది నిజమే! కాని ఆయన చూపించిన ఆప్యాయతను తను మరిచి పోలేడు! తండ్రిలేని తనకు, ఒక రకంగా, తండ్రి లాగానే ఆయన బాధ్యత తీసుకున్నారు. తనను స్కూల్లో మొదట జేర్పించినది ఆయనే! తనకి మొదట ఇంగ్లీషు నేర్పించినది ఆయనే! ఒకసారి తనకి టైఫాయిడ్ వస్తే, ఆయన రూమ్‌లో తనను పడుకోబెట్టుకుని కంటికి రెప్పలా చూసుకున్నారు.

ఆ క్షణంలో మధూ తన డాబూ, దర్పం అన్నీ మరిచి పోయాడు. అతని హృదయం ఆ ఇంట్లో అందరిపట్లా ప్రేమతో నిండి పోయింది.

★ ★ ★ ★

ఏరు

"పోనీలే బాబూ! మా బిడ్డల్లో ఒక బిడ్డగా పెరిగావు. నువ్వేనా వృద్ధిలోకి వచ్చినందుకు సంతోషంగా వుంది నాకు" వక్కపొడి అందిస్తూ అన్నారు విమలమ్మగారు.

"సుజాత ఎంతవరకూ చదివిందండీ!" అడిగాడు మధూ వక్కపొడి అందుకుంటూ.

"బి.య్యే. అయింది. ఇప్పుడు ప్రయివేటుగా యమ్.ఏ. చదువుతోంది. కాలక్షేపానికి ఇక్కడే పక్క వీధిలో వున్న కాన్వెంట్‌లో పని చేస్తోంది. అది ఎమ్.ఏ. అవ్వగానే ఏదన్నా మంచి ఉద్యోగంలో జేరితే నాకు మనశ్శాంతిగా వుంటుంది. ప్రసాద్‌కి కూడా ఏదో ఒక ఉద్యోగం దొరక్క పోదన్న ఆశ నాలో చావ లేదు బాబూ!"

"అమ్మగారూ! పది మందికి అన్నం పెట్టిన లోగిలి ఇది. తప్పకుండా మీ పిల్లల జీవితాలు బాగు పడతాయి. నాకు ఆ నమ్మకం వుంది" నిండు మనస్సుతో అన్నాడు మధూ.

"బాబూ! నీ చల్లని మాటలు నిజమైతే అంతకంటె నాకు కావలసినది ఏముంది" గాఢంగా నిట్టూర్చారు విమలమ్మగారు.

★ ★ ★ ★

తన ముత్తాతగారు కట్టించిన పెంకుటిల్లు అది! సగం కూలిపోయి శిథిలావస్థలో వుంది. ఆ ఇల్లు కొన్నవాళ్ళు ఏమీ పట్టించుకున్నట్లు లేదు. ఆ ఇంటిని తను సొంతం చేసుకోవాలి! తన ఇంటిని, తన తాతలనాటి ఇంటిని తను సొంతం చేసుకోవాలి. ఆ ఇంటిని ఈ ఊర్లో గర్వంగా తలెత్తుకుని నిలబడేటట్లు చెయ్యాలి. తరువాత ఆ ఇంటిని ఏదన్నా బ్యాంకుకి ఇస్తే తను ఖర్చు పెట్టిన డబ్బు అంతా వెనక్కు తిరిగి వస్తుంది. మధూలో వున్న సెంటిమెంట్స్, బిజినెస్‌మైండ్ పోటీలు పడి ఆలోచనలు చేస్తున్నాయి.

ఆ ఇంటి వీధి తలుపులు బార్లా తెరిచి వున్నాయి. హాల్లో పడక్కుర్చీలో కూర్చుని ఏదో పుస్తకం చదువుకుంటున్న రామనాథం మేస్టారు బూట్ల చప్పుడు విని తలెత్తి చూశారు. "ఎవరు కావాలి బాబూ!" అన్నారు తన దగ్గర చదువుకున్న పందొమ్మిది స్టూడెంట్స్‌లో ఇతను ఎవరై వుంటారా అని ఆలోచిస్తూ.

"నేను మాస్టారూ! మధూని.... మధుసూధన్‌ని.... వంటలు చేసే భారతమ్మగారి కొడుకుని" అనుకోకుండా మాస్టారు అక్కడ కనపడడంతో సంతోషంతో ఉబ్బితబ్బిబ్బు అయ్యాడు మధూ.

"నువ్వా బాబూ! ఏం చేస్తున్నావు ఇప్పుడు. ఇలా నా పక్కనే ఈ బల్లమీద కూర్చో!" వాత్సల్యంగా అన్నారు మాస్టారు.

తను ఈ ఊరు విడిచి వైజాగ్ వెళ్ళడం, అక్కడ తల్లి వంటలు చేస్తూ తనని యూనివర్శిటీలో చదివించడం, తరువాత స్కాలర్‌షిప్ మీద అమెరికా చదువుకోవడానికి వెళ్ళడం, అక్కడ బాగా సెటిల్ అవ్వడం.... అన్నీ మాస్టారికి చెప్పుకున్నాడు.

మాస్టారి కళ్ళు సంతోషంతో మెరిశాయి.

"చాలా సంతోషం బాబూ! నాకు నీలాంటి శిష్యుడున్నందుకు చాలా గర్వంగా వుంది!" మధూ వీపు మీద ఆప్యాయంగా తట్టారు మాస్టారు.

మాస్టారి యోగక్షేమాలు అడిగాడు మధు.

ఎప్పుడూ సరిపోని తన పెన్షన్ డబ్బు, రోగిష్టి భార్య, తన కుటుంబమే పోషించుకోలేని తన కొడుకు పరిస్థితి, శిథిలావస్థలో వున్న ఆ ఇంటిని చాలా తక్కువ ధరకు తన కిచ్చిన భూకామందు ఔదార్యం, ఆ ఇంటిని అమ్మాలని ప్రయత్నిస్తున్న భూకామందు ప్లాన్.... అన్నీ మధూకి చెప్పుకుంటూ,

"బాబూ! ఈ ఇల్లు అమ్మకమైతే, నా బ్రతుకు ఇంక రోడ్డుమీదే బాబూ! ఈ మాత్రం ప్రశాంతత కూడా లేనట్లుంది నా జీవితానికి." బాధగా అన్నారు, మాస్టారు.


మాస్టారి చిరుగు పట్టి మాసిపోయిన చొక్కా, పంచెల వైపూ, కొద్దిగా విరిగి వెలిసి పోయిన పడక్కుర్చీ వైపు జాలిగా చూశాడు మధూ.

"నీకు కాఫీ కూడా ఇవ్వలేను నేను. నెలాఖరు రోజులు. నా చేత్తో కాసిని మంచి నీళ్ళయినా ఇవ్వనీ. నా కోసం కష్టపడి ఎండలో చూడడానికి వచ్చావు." మంచి నీళ్ళు తీసుకు రావడానికి వంట ఇంటిలోకి వెళ్ళారు మాస్టారు.

మాస్టారు ఎప్పుడూ తన ఉద్యోగం అంటే ఒక పవిత్రమైన బాధ్యతగా, చాలా సీరియస్‌గా తీసుకునేవారు. పిల్లలకి ఎప్పుడూ దేశభక్తి, నీతి, నిజాయితీ, సత్ప్రవర్తనలను గురించి బోధించేవారు. స్కూల్లో పిల్లలంతా తన సొంత బిడ్డలే అన్నంత ప్రేమతో చూసేవారు. ఏ పిల్లలకి ఏ "డౌట్స్" వచ్చినా, ఆయన ఇంటికి వెడితే "ఫ్రీ"గా ట్యూషన్ చెప్పేవారు. తను తరచూ మాస్టారి దగ్గరకు వెళ్ళి లెక్కలు చెప్పించుకునే వాడు.

"అందరు మాస్టార్లు ట్యూషన్‌లు చెప్పి బోలెడు డబ్బు సంపాదిస్తున్నా, మీరు మటుకు గంటల కొద్దీ ఫ్రీగా ప్రయివేట్లు చెబుతారు" అంటూ సతాయించేది మాస్టారుగారి భార్య.

"డబ్బు ఒకటేకాదే కావలసింది మనిషికి. ప్రిన్సిపల్స్.... ప్రిన్సిపల్స్ వుండాలి" అంటూ దర్పంగా పలికేవారు మాస్టారు.



అలాంటి మాస్టారు ఈ రోజు కటిక దరిద్రం అనుభవిస్తున్నారు. రేపు నిలువ నీడ కూడా వుండదేమోనని భయపడు తున్నారు. మధూ మనస్సు చివుక్కు మంది.

తనా ఇల్లు కొని ఉద్ధరించబోయే విషయాలు ఆయన ముందు ఎత్తడానికి ధైర్యం చాలలేదు మధూకి.

* * * *

"వస్తాను ప్రసాద్! మళ్ళీ సరిగ్గా వారం రోజుల్లో వస్తాను" అంటూ ప్రసాద్‌కి "బై" చెప్పి సన్నని కాలిబాట వెంట నడక సాగించాడు మధూ పట్నం వైపు.

ఏదో చెప్పలేని సంతోషం. తృప్తితో అతని మనస్సు నిండి పోయింది. జీవితానికి ఒక సార్థకత లభించినట్లు ఫీలయ్యాడు. అతను వేసుకున్న కాటన్ షర్ట్, కాటన్ ప్యాంటుకి ఆ ఎండలో ఎంతో హాయిని చేకూరుస్తున్నాయి. కాళ్ళకి వేసుకున్న ఆకు చెప్పులు ఆ గతుకుల బాట మిద నడవడానికి చాలా "కంఫర్టబుల్"గా వున్నాయి.

ఆ పల్లెకి ఏం సాధించాలని వచ్చాడు తను? ఏం సాధించాడు? తనకితనే నవ్వు కున్నాడు మధూ.

ప్రతీకార వాంఛతో అహంకారం నిండిన మనస్సుతో ఆ పల్లెకి వెళ్ళాడు తను. అక్కడి మనుష్యులనూ, వాళ్ళ ప్రేమాభిమానాలనూ చూడగానే ముడుచుకుని వున్న తన మనస్సు విచ్చుకుంది. మనస్సులో మమకారం తప్ప మరే భావమూ తొంగి చూడలేదు.

"వంటలు చేసే భారతమ్మగారి కొడుకు నంటూనే" అందరికి పరిచయం చేసుకున్నాడు.

తను కొంత పెట్టుబడి పెట్టి ప్రసాద్‌చేత బిజినెస్ పెట్టించడానికి ఒప్పించాడు. పెళ్ళి కూతురు కోసం చూస్తున్న తనకు సుజాత, దేవుడు పంపించిన కానుకలా కనిపించింది.

సుజాతని ఒప్పించడానికి చాలా కష్టపడాల్సి వచ్చింది. చిన్నప్పటి నుండీ తెలిసిన సుజాత కంటే మంచి అమ్మాయి తనకు దొరుకుతుందని నమ్మకం లేదు.

మంచి వ్యక్తిత్వం, చదువు, గుణం, అందం, నిరాడంబరత, మంచితనం– కలిస్తే సుజాత లాంటి వ్యక్తి ఉద్భవిస్తుంది. షర్టు జేబులోంచి సుజాత ఫోటో తీసి మెల్లిగా ముద్దు పెట్టుకున్నాడు మధూ.

తన తాతలనాటి ఇల్లు కొనేశాడు తను. ఆ ఇల్లు 'మంచి షేప్‌'కి తీసుకు వచ్చే బాధ్యత ప్రసాద్‌కి అప్పగించాడు. ఒక వైపు పోర్షన్‌లో రామనాథం మేస్టారు అద్దె లేకుండా వుండేటట్టు, మరొక వైపు పోర్షన్ అద్దెకిచ్చి, ఆ అద్దె డబ్బు రామనాథం మాస్టారికి చెందేటట్లు ఏర్పాటు చేశాడు.

తన ప్లాన్స్ చెప్పగానే మాస్టారి కళ్ళలో వెల్లి విరిసిన ఆనందం చూడగానే జన్మ సఫలమైనట్లే అనిపించింది తనకు.

"బాబూ! నువ్వు వెయ్యేళ్ళు వర్ధిల్లు బాబూ!" మాస్టారు ఆశీర్వదించారు.

"మాస్టారూ! మీలా ప్రిన్స్‌పిల్స్ వున్న వ్యక్తుల్ని దేవుడు ఎప్పుడూ చల్లగా చూస్తాడు." చేతులు జోడించి మాస్టారికి నమస్కరించాడు తను.

నిండుగా గలగలా ప్రవహిస్తూ మధూని ఆహ్వానిస్తుంది ఏరు. ఏటి ఒడ్డున గడ్డిమీద చతికిల బడ్డాడు మధు. ఆ ఏటిని తను ఎన్నో రూపాల్లో చూశాడు తను.


ఎండాకాలం ఎండిపోయి, చిన్నబోయి వుండేది ఈ ఏరు! మిగిలిన టైమ్‌లో గలగలా ప్రవహిస్తూ ఈ రోజు లాగానే నిండుగా, అందంగా వుండేది.

ఏ కాలంలోనైనా సరే, ఏ "షేప్"లో వున్నాసరే, ఈ ఊరిని అంటిపెట్టుకుని, ఈ ఊరి వాళ్ళకు అండగా అక్కడే నిలబడి వుంది అందాల సెలయేరు.

ఆ ఏరు లాంటి తన మనస్సు గుర్తుకు వచ్చి నవ్వుకున్నాడు మధూ. తన మనస్సులో ఈ ఊరుపట్ల, ఇక్కడ మనుష్యుల మధ్యా ఏ రకమైన తాత్కాలిక కోపతాపాలున్నా, తన మనస్సులో అట్టడుగున గలగలా నిండుగా ప్రవహించే మమకారాల సెలయేరు ఎప్పుడూ తను పుట్టి పెరిగిన ఈ ఊరినీ, ఈ ఊరివాళ్ళనీ అంటి పెట్టుకునే వుంటుంది.

ప్యాంట్ జేబులోంచి పెళ్ళి కూతుళ్ళ ఫోటోలు తీసి ముక్కలు ముక్కలుగా చేసి ఏరులో పడేశాడు మధూ. □

ఈ వేమన పద్యాలు



నీళ్ళు పోసి కడగి నిత్యంబు శోధించి
కూడు పెట్టి పైన కోక గట్టి
యేమి పాటు పడుదురీ దేహి గ్రంధికి
విశ్వదాభిరామ వినురవేమ.

ప్రపంచం బరువు!

ప్రపంచాన్ని మొట్ట మొదట సారిగా 1797–98లలో ఇంగ్లండుకు చెందిన హెన్రీ కెవేన్డిష్ అనే శాస్త్ర వేత్త తన మేధాశక్తితో తూచి బరువు కట్టాడట. భూభాగాన్నంతా ఆయన 12,500,000,000,000,00కోట్ల పౌనులుగా తెల్చి చెప్పారట. ఆయన తరువాతి కాలంలోని విజ్ఞానులు కూడా దాదాపు ఆయనతో ఏకీభవించారట.

ఏడాదికి నూరు కాలేజీలు!


1950–51లో మన దేశంలో సుమారు 700 కాలేజీలు 14 విశ్వవిద్యాలయాలు వుండేవట. ఇపుడు 5200 కాలేజీలు 140 యూనివర్సిటీలుగా అభివృద్ధి చెందాయట. దేశంలో ఏడాదికి సుమారుగా నూరు కాలేజీలు తెరువబడుతున్నాయట– అనగా పాపులేషను ఎంత పెరిగిందో అని అర్ధమా– అనర్ధమా!

తాగుబోతు పెళ్ళికొడుకు!

తంజావూరు జిల్లా అనంత మంగళం గ్రామానికి చెందిన 19 ఏళ్ళ సుందరికి 24 ఏళ్ళ పన్నీరు అనే వో యువకునికి పెళ్ళి నిశ్చయమై తంతు ఆ వూరి రాజగోపాల స్వామి కోవెలలో ఆరంభమయిందట. తాళి కట్టే వేళ వరకూ వరుడెక్కడ అన్న ప్రశ్నకు సమాధానం దొరకలేదట. చివరికా పుంగవుడు తాగి



తూగుతూ "నాన్ వందివిట్టేన్" అంటూ మంటపానికి విచ్చేశాడట. దాంతో సుందరికి కోపం వచ్చి తాగుమోతు పెళ్ళికొడుకును తాను మొగుడుగా వప్పుకోనన్నదట. అప్పటి కప్పుడే పెళ్ళి పెద్దలంతా చేరి వేరే పనిమీద గుడికి వచ్చిన మణి అనే అతన్ని వప్పించి, ఆమె సమ్మతితో ఆ పెళ్ళి జరిపించారట తాగుమోతు మాజీ పెళ్ళికొడుకు పందిట్లో వో మూల స్పృహతప్పి పడున్నాడటప్పుడు– బ్రేవో సుందరి!



తల్లిని నరికిన తనయుడు!

మేల్‌పాలయంకు చెందిన 45 ఏళ్ళ సక్కయ పిళ్ళై భార్య ఆరుగురు పిల్లల తల్లి 40 ఏళ్ళ ఈశ్వరి ఎదురింట్లో వారి వ్యాను డ్రయివరు 25 ఏళ్ళ గోపాలకృష్ణునితో అక్రమ సంబంధం పెట్టుకుని, అదేమంటే అతనితో లేచిపోయి అతనింట్లోనే మకాం పెట్టిందట. సక్కయ పిళ్ళై కోర్టులో భార్యకు విడాకులు కోసం దరఖాస్తు పెట్టుకున్నాడట. అతడు తన పేర పెట్టిన యిల్లును ఈశ్వరి అమ్మేసుకుని సొమ్ము చేసుకోవాలని ప్రయత్నించిందట. దాంతో సక్కయ పిళ్ళై మూడో కొడుకు ప్రభాకర్ కొడవలి తీసుకుని నేరుగా గోపాలక్రిష్ణ యింటికి వెళ్ళి వరండాలో కూర్చున్న తల్లి పీక నరికేశాడట. చావుబ్రతుకుల మధ్యలో ఆమె ఆసుపత్రిలో వుందట– అతనో! షరా మామూలే కదా!

విద్యరాని విద్యార్థులు!

ఎ నుంచి జడ్ వరకూ ఒక్కక్షరం కూడా వదలకుండా ఎవ్వరాయగలరో రాసి చూపండి అంటే కర్నాటక హొస్‌పేటకు చెందిన మెత్తి స్కూల్లోని పిల్లలలో ఏ ఒక్కరూ కూడా గత మూడేళ్ళుగా అంత పని చేయలేక పోతున్నారట. 15 సంవత్సరాల నుంచి నడుస్తున్న ఆ స్కూలులో ఒకటి నుంచి ఏడు తరగతులు, 500 పిల్లలూ వున్నారట. ఎవరో వో మహానుభావుడు హొన్నల్లి సిద్దప్ప అనే ఆయన 28 ఎకరాల నేల ఆ స్కూలుకోసం దానం చేసి, స్కూలు పుట్టుకకు కారకుడయ్యాడట– పాపం!

హైకోర్టు భవంతికి మూడు సార్లు శంకుస్థాపన!

కర్నాటక హైకోర్టు భవంతి కొత్తది కట్టడానికి గత కొన్నేళ్ళలో ముగ్గురు ప్రముఖులు శంఖుస్థాపన చేశారట. బెంగళూరులో మూడంతస్తుల హైకోర్టు భవన నిర్మాణం జరపాలని నిశ్చయం అయ్యాక ఛీఫ్. జస్టిస్ సిక్రి కొన్నేళ్ళ క్రితం శంకుస్థాపన చేశారట. ఆ తరువాత కొన్నేళ్ళు గడువులో మరో యిరువురు ప్రముఖులు అదే పని (శంకుస్థాపన వరకే) చేశారట– అహోబెత!

అవమానం భరించ లేక ఆత్మహత్య!


మేల్ పొన్నగరం గ్రామానికి చెందిన 40 ఏళ్ళ జాకబ్ అనే ఆయన స్టేట్ ఎలక్ట్రిసిటీ ఆఫీసులో వో పెద్ద వుద్యోగంలో వున్నాడట. ఆయనకు యిద్దరు పిల్లలట. కొన్ని నెలల క్రితం భార్య మేరి చనిపోయిందట. జాకబ్ తన మామగారితో తనకు మేరి చెల్లెలినిచ్చి పెళ్ళి చేయమని అడిగాడట. దానికాయన జాకబ్‌ను ముఖం వాచేలా చీవాట్లు పెట్టేసరికి అవమానం భరించలేక విషం త్రాగి ఆత్మహత్య చేసుకున్నాడట.

పదేళ్ళలో ఇద్దరే పిల్లలు!

బరోడా జిల్లా అమ్ల అనే గ్రామం కుటుంబ-నియంత్రణను నూటికి నూరు పాళ్ళూ సాధించిందట. ఆ వూళ్ళో గత పదేళ్ళలో యిద్దరే యిద్దరు పుట్టారటంతే! ఆవూరు వేరే పని మీద వెళ్ళిన గుజరాత్ ముఖ్యమంత్రి ఆ వూరును అభినందించారట– అన్నట్లు గానసలా వూరి జనాభా ఎంత!

అందం తెచ్చిన తంటా!

కళనివాసల్ అనే వూరుకు చెందిన నటేశన్ భార్య 26 ఏళ్ళ పూమయిల్ చాలా అందగత్తెట. ఆ వీధి చివరవున్న పాండ అనే వో 25 ఏళ్ళ కుర్రాడు ఆమె



వీధి పంపు నుంచి నీళ్ళు తెచ్చుకునేటపుడు ఆమెని చూస్తూ గుటకలు వేసేవాడట. ఒకనాడామె వంటరిగా వుండగా వెళ్ళి మంచినీళ్ళడిగి, ఆమె లోపలకు వెళ్ళేసరికి వీధి తలుపు వేసి ఆమె తిరిగొచ్చేసరికి తక్కున ఆమెను కౌగిలించుకుని ఆవేశంతో ఆమె చీర, జాకెట్టు చింపి బలాత్కరించబోయి, ఆమె కేకలకు భయపడి, అంతతో వదిలి, పారిపోయాట్ట. □



ఆ సున్నితమైన అనుభవం మిమ్మల్నొక్క నిట్టూర్పులో ఆఘమేఘాల మీదుంచుతుంది

పొగమంచుకన్నా పల్చన, ఎగిరే ఈకకన్నా తేలిక, అదే మీరు కోరే నిశ్చింత నిస్తుందిక. డ్యూరెక్స్ ఫెదర్ లైట్ అంతఃరరాష్ట్రీయ కాండోము లిప్పుడు ఇండియాలో లభిస్తున్నాయి.

ప్రపంచానికి తెలిసిన అతి తేలికైన, సున్నితమైన సంరక్షతను తెలుసుకోవడానికి మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము.

అతి పల్చనిది

డ్యూరెక్స్

ఫెదర్‌లైట్

ఇది జగమెరిగిన గొప్ప అనుభవం.

MAA (S) LRDF 1A TEL 85

సూపర్ హీరోయిన్ విజయశాంతి సమాధానాలు



జి.ఆర్.కె. రెడ్డి, పెదగాడి

మీరు నటించిన సినిమా మీరు చూసినప్పుడు మీకేమనిపిస్తుంది?

బాగానే వుందనిపిస్తుంది. మీలాంటి చక్కని అభిమానులు ఆ సినిమాలోని నా నటన గురించి తెలియజేస్తే ఇంకా సంతోషిస్తాను.

జె. ఉషారాణి, విజయనగరం

నేటి స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలపై మీ అభిప్రాయం?

ఏ అత్యాచారాల గురించి అడుగుతున్నారు?

కె. భ్రమరాంబ, న్యూపాల్వంచ; యం. శ్రీనివాసరావు, ఆచంట

హీరో కృష్ణగారిపై మీ అభిప్రాయం తెలుపరూ?

చాలా మంచివారు.

బి. నారాయణరెడ్డి, రాయచోటి

భర్తలేని స్త్రీ కఠిన ఆర్థిక దుస్థితిలో కూడా పిల్లల్ని ప్రేమతో పెంచగలదు. అదే భార్యలేని పురుషుడు ఆర్థికంగా మంచి పరిస్థితిలో వున్నా పిల్లల్ని ప్రేమతో పెంచలేడు. కారణం?

"పురుషులందు పుణ్య పురుషులున్నారు" అన్న సూక్తిని, నిజాన్ని మర్చిపోకూడదు. పురుషులందరూ అలాగే..., అలాంటివారే వుంటారని అనుకోవడం అవివేకం.... అసమంజసం అవుతుంది.

యం.వి.యల్.యన్. శాస్త్రి, పార్వతీపురం

నేటి యువకుల్ని రెచ్చగొడుతూ పిల్లల భవిష్యత్‌ని మారుస్తూ నిత్య జీవితంలో ఒక కార్యక్రమంగా మారిన నేటి సినిమారంగంపై మీ అభిప్రాయం.

సినిమా ఒక శక్తివంతమైన సాధనం. రెండు గంటల పాటు వినోదాన్ని అందిస్తూ మనసు సరిగ్గాలేని ఎంతో మందిని ఆనందమయం చేస్తున్నది నేటి సినిమా. ఈ నా అభిప్రాయంతో మీరు ఏకీభవిస్తారని ఆశిస్తాను.

యస్. మునిస్వామి, కర్నూల్

నేటి సమాజంలో 'కళ' మనిషికి ఉపయోగమా? మనసుకు ఉపయోగమా?

మంచి మనసున్న మనుషులు 'కళ'ని ఆరాధిస్తారు ... అభిమానిస్తారు!

ఉత్తమ ప్రశ్న

పుప్పాల వెంకటస్వామి, చిలకలూరిపేట

నేటి సమాజంలో వరకట్న దురాచారం తొలగి పోవాలంటే ఏం చెయ్యాలి?

మార్పు రావాలి. అదీ నవ యువతీ యువకుల్లోంచి. అప్పుడే వరకట్న పిశాచిని రూపుమాపొచ్చు!

పి. లలితకుమారి, గుంటూరు

మీరు నటించే ప్రతి చిత్రంలోనూ ప్రతి పాత్రలోనూ ఆ పాత్రకు జీవం పోసి నటిస్తున్నారు. మీరు సొంతంగా చిత్రం నిర్మించే ఉద్దేశ్యం ఉందా?

మీ అభిమాన లేఖ నన్ను ఆనంద పరిచింది. చక్కని పాత్రలు ధరించే అవకాశాన్ని నాకు ఇస్తున్న నిర్మాత.... దర్శకుల్ని ఏనాడూ మర్చిపోను. నాకు ఏదన్నా చిత్రంలో బాగా నటించానన్న పేరొస్తే ఆ పేరు ముందుగా ఆ చిత్ర నిర్మాత – దర్శకుడికే చెందుతుంది.

ఇప్పట్లో సొంత చిత్ర నిర్మాణం ప్రసక్తే లేదు.

వి. భాస్కర్, చిత్తూరు

మీరు ఎక్కువగా ఎవర్ని అభిమానిస్తారు?

నన్ను ఇంతగా అభిమానిస్తున్న నా అభిమాన ప్రేక్షకులంటే నాకెంతో అభిమానం.

యస్. నిర్మల, యస్. రేణు, గూటి

ప్రేమించుకున్న యువతీ యువకులు సమాజానికి దడిసి, సంఘానికి భయపడి ఉండకూడదంటాను. అలా భయపడే వాళ్ళు ప్రేమించుకోకూడదని అంటే మీరేమంటారు.

మీ అభిప్రాయంతో ఏకీభవిస్తాను అని అంటాను.

పుప్పా పెద్దన్న, చిలకలూరిపేట

యువతీ యువకుల మధ్య ప్రేమ త్యాగముగా ఎందుకు మారుతుందో చెప్పండి?

ప్రేమ పరిపక్వమైతే త్యాగమవుతుంది. "లైలా మజ్ను, రోమియో జూలియట్" కథల్ని చదవలేదా మీరు?

యన్. భాస్కరశర్మ, ఒంగోలు

అసహజత్వంతో సహజత్వాన్ని ముడిపెట్టి, ప్రేక్షకుల మనోభావాలపై దెబ్బ తీసే (తీస్తున్న) చిత్రాలపై మీ అభిప్రాయం?

ప్రేక్షకులు "పిచ్చివారు" ఏమీకాదని మీరన్న అనుకుంటున్న ఎన్నో చిత్రాలు దెబ్బ తిన్నాయి.... తింటున్నాయి. ప్రేక్షకులకు నచ్చిన– మెచ్చిన చిత్రాలు చాలావరకూ మంచి చిత్రాలే. అలాంటి చిత్రాల్నే వారు చూస్తున్నారు... విజయాన్ని సాధిస్తున్నాయి. □

కూపన్

ఆంధ్రసచిత్ర వారపత్రిక

విజయశాంతి సమాధానాలు

ప్రశ్న : ______________________________

____

పంపిన వారి పేరు : ______________________________

పూర్తి చిరునామా : ______________________________


భార్యాభర్తల ప్రేమకు నిర్వచనం!
దాసరి నారాయణరావు
శ్రీ భ్రమరాంబికా ఫిలింస్
ధర్మపీఠం దద్దరిల్లింది
నిర్మాత: కె. కేశవరావు
సహనిర్మాత: బొడ్డు సత్తిరాజు
కెమెరా: పి. శరత్‌బాబు
సంగీతం: జె.వి. రాఘవులు

సినిమాని




"తేనె మనసులు"లో జయప్రద, కృష్ణ

"ఈతరం అమ్మాయి"

తనను ఇష్టపడ్డ బావను కాదని, తను ప్రేమించిన వ్యక్తి చేత మూడు ముళ్ళు వేయించుకుని, విధి వక్రించినప్పుడు ఎగతాళిగా మారిన తాళిని విసిరి కొట్టిన అభాగ్యురాలి వ్యథ. నలుగురికి సాయం చేసి, తనకేమీ మిగుల్చుకోలేకపోయిన ఓ బేల కథ." అన్నారు శ్రీ విఘ్నేశ్వరా సినీ క్రియేషన్స్ పతాకంలో పై చిత్రాన్ని సమర్పించే దేసు వెంకటసుబ్బారావు. రాధ, శరత్‌బాబు, అంబిక, రాజేష్, జయలలిత, విజయకాంత్, గెస్ట్‌గా కమలహాసన్ నటించారు. గోపి రచన, ఎం. ఎస్. విశ్వనాథం సంగీతం, నరసింహారావు కూర్పుతో ఎస్. వి. సుబ్బారావు నిర్మించిన ఈ చిత్రానికి ఆర్. సి. శక్తి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించారు.


భానుప్రియ, మురళీమోహన్, "శ్రావణ మేఘాలు"లో



స్మిత సమర్పించే "బ్రహ్మా! నీ రాత తారుమారు"

"బ్రహ్మరాత అనే ఛాందసుల మూఢనమ్మకాన్ని తారుమారు చేసి, కులమతాలను అధిగమించి దంపతులవుతారు ఈ చిత్రంలోని నాయికా నాయకులు. ఈ సాంఘిక సమస్యతో ఆద్యంతం సరదాగా నవ్వించే చిత్రం. బ్రహ్మగా సత్యనారాయణ నటిస్తున్నారు." అన్నారు త్రిపురనేని వరప్రసాద్. ఈయన దర్శకత్వంలో ఎన్. రాధాకృష్ణ నిర్మిస్తున్న యస్సార్ సినీ ఎంటర్‌ప్రైజెస్ వారి పై చిత్రంలో చంద్రమోహన్, రాజేంద్రప్రసాద్, వీరభద్రరావు, కోట శ్రీనివాసరావు, స్మిత, పూర్ణిమ, శ్రీలక్ష్మి నటిస్తున్నారు. పూసల సమకూర్చిన మూల కథకు ఆదివిష్ణు రచన చేశారు. సీతారామశాస్త్రి, జాలాది గీతాలకు రాజ్-కోటి బాణీలు కూర్చారు. ఎస్. ఎస్. రాజా ఛాయ, తోట యాదు శిల్పం, ఉదయభాస్కర్

"లేడీస్ టైలర్"లో



గోపాలి జి.వి.జి.

సహకార ద ర్శకత్వం. మల్లి- రామకృష్ణ ప్రొడక్షన్. గౌతంరాజు కూర్పుతో స్మిత సమర్పించే ఈ చిత్రం తొలి షెడ్యూల్ పూర్తయింది.

శరత్ దర్శకత్వంలో సుమన్ నటించే ద్వితీయ చిత్రం

"సెప్టెంబర్ 1 న రికార్డింగ్, 10 న షూటింగ్ ప్రారంభోత్సవాలు జరుగుతాయి. 'చాదస్తపు మొగుడు' అనంతరం సుమన్, నేను కలిసి పద్మప్రభా మూవీ క్రియేషన్స్ చిత్రంలో పని చేయబోతున్నాం." అన్నారు డైరెక్టర్ శరత్. రజని నాయిక. సుధాకరరెడ్డి ఛాయాగ్రాహకుడు. "యాక్షన్‌తో పాటు సెంటిమెంట్ కూడా ఉంటుంది," అన్నారు ఈ చిత్రాన్ని సమర్పించే ప్రముఖ రచయిత ఉషశ్రీ. ఎ. ఎ. పద్మనాభారెడ్డి, ఎ. జి. ప్రభాకరరెడ్డి నిర్మాతలు.




కృష్ణంరాజు, జయప్రద, "తాండ్ర పాపారాయుడు"లో

కృష్ణ "శాంతి నివాసం" త్వరలో

"జూలై 21 నుంచి 31 వరకు చివరి షెడ్యూల్ జరిగింది. పిక్చర్ ఎక్సలెంట్‌గా వచ్చింది," అన్నారు అంగర సత్యం. ఈయన నిర్మించిన రాజ్యలక్ష్మి మూవీస్ వారి ఈ చిత్రంలో కృష్ణ సరసన సుహాసిని, రాధిక నాయికలు. జయంతి, శ్రీలక్ష్మి, సత్యనారాయణ, గుమ్మడి, కాంతారావు, నూతన్ ప్రసాద్, సాక్షి రంగారావు, పొట్టి ప్రసాద్, ధమ్ ఇతర నటవర్గం. భీశెట్టి కథకు సత్యానంద్ సంభాషణల కర్త. చక్రవర్తి సంగీతం, ఎ.ఎస్.ఆర్. స్వామి ఛాయ, బి. చలం శిల్పం, డి. వెంకటరత్నం కూర్పు. డి. కోటేశ్వరరావు నిర్వహణతో అంగర విజయకుమార్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. స్క్రీన్‌ప్లే, దర్శకత్వం జి. రామమోహనరావు.

"ఈ తరం అమ్మాయి"లో శరత్‌బాబు, రాధ



ధ్య, రాజేంద్రప్రసాద్





"బ్రహ్మరుద్రులు"లో అక్కినేని నాగేశ్వరరావు

ఎ. ఎన్. ఆర్; నాగార్జున కలిసి నటించే చిత్రం

"తరాల అంతరాల మధ్య సమన్వయం కుదరని సంఘర్షణ. అక్టోబర్‌లో షూటింగ్ ప్రారంభించి, డిసెంబర్‌లో పూర్తి చేస్తాం. సంక్రాంతి విడుదల," అన్నారు బి. గోపాల్. ఈయన దర్శకత్వంలో ఎస్. ఎస్. క్రియేషన్స్ అధినేత యార్లగడ్డ సురేంద్ర నిర్మించే చిత్రంలో ఎ. ఎన్. ఆర్. సరసన శారద,

సినిమా

నాగార్జున సరసన రజని నటిస్తారు. గణేష్‌పాత్రో మాటలు, వేటూరి పాటలు, చక్రవర్తి సంగీతం, ఎస్. గోపాలరెడ్డి ఛాయ తెర వెనుక హంగులు.

"పోలీస్ ఆఫీసర్"లో పానకంలో పుడక

కొత్తగా పెళ్ళి చేసుకున్న అలుమగల మధ్య అన్యోన్యమైన ఆటలు ముచ్చటగా ఉంటాయి. ఆ రసకందంలో ఉన్న వాళ్ళ మధ్యకు పాయసంలో ఈగలాగ ముసలాళ్ళు వచ్చి వాలితే తమాషాగా ఉంటుంది! ఆఫీసుకు బయలుదేరబోయే భాను (భానుచందర్), కూతురు సీత (సుహాసిని) మధ్యకు ముసలాయన (మురుగేశ్) అడ్డొస్తూ, "అల్లుడూ, ఏమిటి అమ్మాయి ప్రాణం తీస్తున్నావ్? నన్నడిగితే నేనివ్వనూ? ఇంతకూ, కిస్సు అంటే ఏమిటి?" అని అడిగారు.

"కిస్ అంటే.... అంటే," అని భాను తడబడుతూంటగా "కిస్సు అంటే గులాబి పువ్వు." అని లకీమని అందమైన అబద్ధం చెప్పింది సీత.

"ఓహో! అవును. గులాబి పువ్వంటే నాకు చాలా ఇష్టం. ఉండు నేను తీసుకొస్తాను," అంటూ ముసలాయన వీధిలోకి పరుగెత్తాడు. ఇంతలో సిగనిండా గులాబి పువ్వులు అలంకరించుకుని వెళ్తున్న సరోజ (కల్పన) అనే అమ్మాయి రోడ్డు మీద వస్తూ కనిపించింది. వెంటనే ముసలాయన ఆమె దగ్గరికి పరుగు తీసి, "అమ్మాయ్, ఆగాగు! నేనొకటి అడగనా? అడిగింది ఇస్తావా?" అన్నాడు.

"ఫర్వాలేదు. అడగండి," అందా అమ్మాయి.

"ఒక్క కిస్సు," అన్నాడు ముసలాయన.

"యూ రాస్కెల్!" అంటూ ఆ అమ్మాయి చాచి చెంపకాయ వేసింది.

ముసలాయన కళ్ళు బైర్లు కమ్మాయి.

ఆ గొడవకు భాను, సీత ఇంట్లోంచి బయటకు వచ్చారు. జరిగింది తెలుసుకుని తెల్లబోయారు.

విజయబాపినీడు కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో తయారైన శ్రీ రమణా మూవీస్ "పోలీస్ ఆఫీసర్" చిత్రానికి మేడికొండ శ్రీనివాసరావు, పాలడుగు గోపాల కృష్ణయ్య నిర్మాతలు.

సెన్సారువాళ్ళు శృంగారం మొత్తం తీసేశారు! ఇక మిగిలిందేవిటీ, ఏడుపు సంగీతం తప్ప!



"పసుపుతాడు"లో నారీ ద్వేషం

"ప్రేమ్!- ప్రేమ్!" అని పిలిచాడు శ్రీకాంత్ (శరత్‌బాబు).

"పిలిచావా, అన్నయ్యా!" అంటూ వచ్చాడు ప్రేమ్‌కుమార్ (తులసిరామ్)

"అరిచాన్రా ... ఒక్కసారి కాదు; రెండుసార్లు. నీ మనసెక్కడో తిరుగుతూందన్నమాట!"

"నా మనసేమన్నా గాలిపటమా నేనింట్లో ఉంటే అది బయట తిరగడానికి?"

"పటప్! ఎదురు ప్రశ్న వేశావా - దవడ పగిలిపోతుంది. నీకేం చెప్పానురా నేను?"

"చెప్పడమా! ఎప్పుడూ తిట్టడమేగా?"

"కుళ్ళు జోకులెయ్యకు. మనకు కావలసిన స్టెనోని అప్పాయింట్ చేయమని చెప్పాను. చేశావా? చేశావురా ఓ రంభను."


"ఆ అమ్మాయి పేరు లక్ష్మి; రంభ కాదు."

"వయసులో ఉన్న ఆడపిల్లల పేర్లు లక్ష్మి అయినా, సీత అయినా - అట్రాక్షన్‌లో మాత్రం రంభా ఊర్వశులే. విశ్వామిత్రుడంతటి పవర్‌ఫుల్ ఓల్డ్‌మాన్‌ని కూడా పల్టీ కొట్టించే శక్తి ఆ వయసులో ఉన్న ఆడపిల్లకుంటుంది. అందుకే ఆడపిల్లలను పీఏలుగానూ, స్టెనోలుగానూ అప్పాయింట్ చేయకూడదు. వాళ్ళు మొదట్లో పి. ఏ. లుగా చేరి, తర్వాత పెళ్ళాలుగా ఇంట్లో తిష్టవేసిన కేసులు బోలెడున్నాయి."

"మరి ... ఆ రంభో?"

"డిస్మిస్ చేశాను".

"ఆఁ!" అని నిర్ఘాంతపోయాడు ప్రేమ్‌కుమార్. ఎం. బాలయ్య కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో అలపర్తి సూర్యనారాయణ, మన్నవ వెంకట్రావు నిర్మించే అమృతా ఫిలిమ్స్ "పసుపుతాడు" చిత్రంలో నవ నాయకుడు తులసీరామ్ అత్యద్భుతంగా నటిస్తున్నాడని రషెస్ చూసినవారంటున్నారు.



విజయవాడ అనుపమ హోటలులో 'బంధం' చిత్ర నిర్మాతల అభినందన సభకి అధ్యక్షత వహించిన శ్రీ ఎస్. వెంకటేశ్వర్లుకి వసుధా చిత్ర శ్రీ కాట్రగడ్డ ప్రసాద్ పూలమాల వేస్తున్న దృశ్యం



DESIGNED BY P A RANGA

జంధ్యాల రచన, మోహన్‌గాంధి దర్శకత్వంలో రోజా ఆర్ట్స్ మూవీస్ చిత్రం

"ఓ కుటుంబంలోకి ప్రవేశించిన యువతి, అందరి హృదయాలనూ చూరగొని, చివరికి ఆ ఇంటి కోడలవుతుంది. ఆమె, ఆమె భర్త, తాత చుట్టూ తిరిగే ఒక గమ్మత్తయిన కథ. సెంటిమెంట్‌తో పాటు కామెడి కూడా పుష్కలంగా ఉంటుంది. పూర్తి తెలుగు వాతావరణంలో తణుకు దగ్గరున్న గోటేరు గ్రామంలో ఆగస్టు 22 నుంచి 30 రోజుల ఒకే షెడ్యూల్లో షూటింగ్ పూర్తవుతుంది." అన్నారు మోహన్‌గాంధి. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో కె. శివరామరాజు నిర్మించే రోజా ఆర్ట్స్ మూవీస్ చిత్రంలో భానుచందర్, శోభన, వేలు, రాళ్ళపల్లి, పొట్టి ప్రసాద్, పి. ఎల్. నారాయణ, వై. విజయ, అనూరాధ పాత్రధారులు. జంధ్యాల మాటలు, ...




"మన్నెంలో మొనగాడు"లో గొల్లపూడి

సంగీతం, డి. సాయికృష్ణ సంయుక్త దర్శకత్వం, సి. హెచ్. రామచంద్రరావు – బాలాజీ ప్రొడక్షన్, భాస్కర్ – రామశంకరం సహకార దర్శకత్వం నిర్వహిస్తున్నారు.

వెంకటేశ్‌తో ఎస్. వెంకటరత్నం చిత్రం

"సెప్టెంబర్ నుంచి మూడు షెడ్యూల్స్‌తో నవంబర్‌కి షూటింగ్ పూర్తవుతుంది." అన్నారు పల్లవి ఫిలిమ్స్ అధినేత, ప్రముఖ ఛాయాగ్రాహకుడు, నిర్మాత ఎస్. వెంకటరత్నం. ఈయన చిత్రంలో వెంకటేశ్, శోభన, జగ్గయ్య, సత్యనారాయణ, గుమ్మడి, శారద అదిగాగల వారు పాల్గొంటారు. భీశెట్టి కథ, సత్యానంద్ సంభాషణలు, చక్రవర్తి సంగీత సారథ్యం వహిస్తారు. కె. రాఘవేంద్రరావు దర్శకుడు.



"అపూర్వ సహోదరులు"లో బాలకృష్ణ, భానుప్రియ

సినిమా

నందమూరి సోదర ద్వయంతో "మామా కోడలు సవాల్"

"అలక్ష్యం వల్ల సంభవించే పరిణామాలు ఎలా ఉంటాయో అద్భుతంగా తెలియ జేస్తూ కె. భాగ్యరాజా సమకూర్చిన "సాట్ట ఇల్లాద పొంగరం" తమిళ చిత్రం మాతృక. మన వాతావరణానికి తగ్గట్టు మార్పులు చేశాం. చాలా కాలం తర్వాత నేను సంభాషణలు రాసిన చిత్రమిది. అంతేకాదు; కల్యాణ్‌కు మామగా నటించాను. నందమూరి త్రివిక్రమరావు పుత్రులు కల్యాణ చక్రవర్తి, హరిన్ చక్రవర్తి కలిసి నటించిన తొలి చిత్రమిది. ఇద్దరూ చాలా బాగా చేశారు." అన్నారు గొల్లపూడి మారుతిరావు. బి. భాస్కరరావు స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో తాళ్ళూరి కృష్ణ సుందరరావు నిర్మించిన కృష్ణ సన క్రియేషన్స్ వారి ఈ చిత్రంలో నూతన్ ప్రసాద్, సారథి, కె. కె. శర్మ, వేలు, మాడా, వై. విజయ ఇతర భూమికలు నిర్వహించారు. సి. నారాయణ రెడ్డి గీతాలు, సత్యం సంగీతం, ప్రసాద్‌బాబు ఛాయ, కుదరవల్లి నాగేశ్వరరావు శిల్పం, రఘు– సారథి సహకార దర్శకత్వం, కె. నాగేశ్వరరావు కూర్పుతో మునిరాజే సమర్పణ. □


"మొనగాడు"లో రజని, అర్జున్



అభిమాన తారలపై అభిప్రాయం

అన్ని పాత్రలు అతి సునాయాసంగా పోషించ గలిగే అందాలతార సుహాసిని నా అభిమాననటి. అందరిలా కాక పాత్రలో లీనమై నటించి నిజ జీవితాలకు అద్దం పట్టినట్లు నటించడం సుహాసిని ప్రత్యేకం.

అమాయకతకు అపురూపం మా సుహాసినిగారు. సినీ జీవితంలో ఒక్కొక్క మెట్టులా శిఖరాగ్రాలకు త్వరలో చేరి మాకు అభిమాన జల్లులను





వెదజల్లాలని మా కోరిక.

సూపర్ స్టార్ సరసన నటిస్తే చూడాలని ఉంది.

—యం. గీతా, అరగొండ, (చిత్తూరు)

* * *

నా అభిమాన తార శ్రీమతి జయసుధ. ఆమె ఏ పాత్రలో నైనను అవలీలగా నటించగలరు. 'ప్రేమాభిషేకం' సినిమాలో ఆమె చాలా బాగా నటించారు. మొదట చిలిపిగా నటించి ప్రేక్షకులను ఆనందింప జేస్తే చివరలో తన నటనతో ప్రేక్షకుల చేత కంట తడి పెట్టించారు. 'భార్యామణి' సినిమాలో కూడా ఆమె నటన చాలా బాగున్నది. ఆవిడ ఏ వేషధారణలో నైనా చక్కగా వుంటారు. ఆవిడ నటించిన సినిమాలు రిలీజైన రోజునే సాధారణంగా చూస్తుంటాను. హాస్య భరిత చిత్రాలలో కూడ చాలా చిలిపిగా నటించి అందరినీ అలరిస్తారు. ఇటీవల విడుదలైన 'మగధీరుడు' చిత్రంలో కూడ ఆమె నటన చాలా బాగున్నది. ఆమె నిర్మిస్తున్న తొలిచిత్రం "ఆది దంపతులు" లో కూడ





ఆమె నటన చాలా బాగుంటుందని ఆశిస్తూ ఆ చిత్రం ఎంత త్వరగా రిలీజౌతుందా, ఎప్పుడు చూద్దామా అని ఆత్రుతతో ఎదురు చూస్తున్నాను. ఆమె ఇక ముందు కూడా మంచి చిత్రాలలో మంచిపాత్రలనెన్నో కొని నటించి ప్రేక్షకులను అనందింప చేయాలని నా అభిలాష.

—కె. వసుంధర, నిజామాబాద్

సినీ కళాకాశంలో మెరిసిన యువ సామ్రాట్ అక్కినేని నాగార్జున. విక్రమ్ చిత్రం ద్వారా సినీ పరిశ్రమలో అడుగుబెట్టిన యాక్షన్, రొమాంటిక్ హీరో నాగార్జున. అతని అపూర్వ నటనకు విక్రమ్





చిత్రం ఒక నిదర్శనం. నాగార్జున చిత్రసీమలో యింకా ఎత్తుకు ఎదగాలంటే ఒకే తరహా పాత్రలు నటించకుండా పాత్ర పాత్రకు వెరయిటీ వుండేటట్లుగా నటించి ఏ తరహా పాత్రకు అయినా నాగార్జున సరిపోగలడని అనిపించేలా అన్ని రకాల పాత్రల్లో నటించాలని, త్వరలో ప్రముఖనటుల స్థాయికి చేరగలడని, నాగార్జున తదుపరి చిత్రాలు అరణ్యకాండ, కెప్టెన్ నాగార్జున, సంకీర్తన విజయవంతం కావాలని ఆశిస్తున్నాను.

విప్పర్ల సుశీల— త్రోవగుంట,
ప్రకాశంజిల్లా

* * *

నా అభిమాన నటుడు సూపర్‌స్టార్ 'కృష్ణ' ఈ మహోన్నత సినీ పరిశ్రమలో విరిసిన మల్లెపూవే సూపర్‌స్టార్ కృష్ణ. ధైర్య సాహసములకు అతను మారుపేరు. కృష్ణగారు ఇంతవరకు నటించిన చిత్రాలన్నీ వైవిధ్యముతో కూడుకున్నవని నిస్సంకోచముగా చెప్పగలను. దర్శకుడిగా తెలుగు చిత్ర పరిశ్రమను క్రొత్తదనము వైపు తీసుకు వెళ్ళాలి. ఇంతవరకు చలన చిత్ర పరిశ్రమలో ఎవ్వరు చేయనటువంటి సాహసం చేసి 'సింహాసనం' చిత్రాన్ని నిర్మించిన 'మహామనిషి', తుఫాన్ బాధితుల జీవితాలను నిలబెట్టిన 'ప్రతిభావంతుడు'. అతను నటించిన నాటి 'తేనె మనసులు' నుండి నేడు 'ఖైదీరుద్రయ్య' వరకు వైవిధ్యంతో కూడుకున్న పాత్రలు. ఇకనుంచి మంచి







కథాబలంతో కూడిన చక్కని చిత్రాలకు దర్శకత్వం వహించి మాలాంటి అభిమానుల హృదయాలని రంజింప చేయగలరని ఆశిస్తున్నాను.

ఎం.వి. సుబ్బారావు, పామూరు

సంచలనాల సృష్టికర్త, విజయ పరంపరల విజేత అయిన చిరంజీవి నా అభిమాన నటుడు. కృషి, పట్టుదల, దీక్ష అతనిసొత్తు. కష్టపడి స్వయం కృషితో పైకి వచ్చి అతితక్కువ కాలంలో ప్రేక్షకుల హృదయాలలో ఖైదీ అయినాడు. అసలు అతని రాకతోనే సినీ పరిశ్రమ వేగాన్ని పుంజుకుంది. ఎటువంటి పాత్రనయినా అవలీలగా పోషించగల





నటుడు చిరంజీవి. అందుకు నిదర్శనాలు ఇంట్లోరామయ్య- వీధిలో కృష్ణయ్య, శుభలేఖ, మగమహరాజు, అభిలాష, విజేత, వేటఒకటేమిటి చిరంజీవి ప్రతి చిత్రములోను అయన నటన అద్భుతము అనే చెప్పాలి. ముందు ముందు మంచి కధాబలం వున్న చిత్రాలలో నటించి మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించి ప్రేక్షకుల అభిమానాన్ని పొందుతారని ఆశిస్తున్నాను.

బొబ్బిలి శ్రీనివాసరావు, ద్రాక్షారామ

* * *

నా అభిమాన నటి విజయశాంతి. ఆమె నటించే ప్రతి చిత్రం చూస్తూ ఉంటాను. ఆనాడు కిలాడి క్రిష్ణద్వారా వెండితెరకు పరిచయమై ఈనాటి ప్రతిఘటన వరకూ మంచి, మంచి పాత్రలు ధరించి అగ్రనటిగా పేరుపొంది 'సిల్వర్ స్క్రీన్ బ్యూటీ'గా గుర్తింపు పొందారు.


"ప్రతిఘటన" చిత్రంలోని ఆమె నటనకు అఖిలాంధ్ర ప్రేక్షకులు ఎంతగానో అభినందించారు. రాబోయే చిత్రాలలో కూడా ఇలాంటి పాత్రలు ధరించి ప్రతి సంవత్సరం 'ఉత్తమ నటి'గా





పేరుపొంది మావంటి అభిమానులందరిని ఆదరించాలని నా సలహా. విజయశాంతిగారు తెలుగు చిత్రాలలోనే తప్ప హిందీ, మళయాలం, కన్నడ చిత్రాలలో నటించకూడదని ఆమె అభిమానిగా నా కోరిక.

వై. వి. జగదీశ్వరరావు (బాబు),
ఆమదాలవలస □


పని చేస్తుంది, పుష్టి నిస్తుంది
జీవన్‌టోన్
బలహీనమైన, అనారోగ్యమైన జీవకణాలపై శీఘ్రంగా పని చేస్తుంది.
రక్త ప్రసరణను అధికంచేసి, ఆరోగ్యాన్ని, బలాన్ని, కండ పుష్టిని యిస్తుంది.
జీవన్‌టోన్ లేబుల్‌ను కంపెనీకి పంపి గొప్ప బహుమతి టికెట్టు పొందండి
ఒక సీసా వాడిన తర్వాత మీ అవసరానికి మరెన్ని సీసాలు కావాలో మీరే నిర్ణయించుకోవచ్చును.
మీకు మంచి ఆరోగ్యం లేకపోతే అనేక రోగాలు మిమ్ము చుట్టుముట్టుతాయి.
తగినంత ధారుఢ్యం, బరువు, కండబలం, పుష్టి సమకూరిన వెంటనే మందు వాడకం ఆపు చేయండి. పిమ్మట శరీరం చిక్కిపోవడం వుండదు.
Sole Distributors for (A. P.)
Sanjeevini Pharmaceuticals
No. 39/188, Vadigeri
KURNOOL-518 001
ఇప్పుడు బొంబాయి యింకా భారతదేశమంతటా ప్రముఖమందుల షాపులు, జనరల్ స్టోర్సులో లభిస్తాయి
For V. P. P.
JEEVANTONE PRODUCTS
P.B. No. 880
17/2, Cambridge Road,
Bangalore-560008
450 Gms
Rs. 33.00
SINDU

సీరియల్



సంకెళ్ళెవరికి?

డాక్టర్ కొత్త రవీంద్రబాబు

(గత సంచిక తరువాయి)

సెటిల్‌మెంట్ గ్రామం నుండి తీసుకు వచ్చినామె వయసు నలభై సంవత్సరాల పైనే వుంటుంది. ఆమె జుట్టుకు తాడు కట్టి తాడు దూలానికి వేలాడదీసారు.

కోటింగ్ ఇవ్వడంలో పేరు పొందిన యస్. ఐ. వీరమణి లాఠీతో ఆమెను బాదటం మొదలెట్టాడు. ముందు పాదాలు, అరికాళ్ళు, తొడలూ తర్వాత తాడు కొంచెం దింపి పొట్టమీద, వీపు మీద వరసగా లాఠీతో గొడ్డును బాదినట్లు బాదసాగాడు.

అతని చెయ్యి ఎర్రగా కందిపోయింది. అరచేతిలో కూడా చెమట దిగకారటంతో లాఠీ చేతిలో నుండి జారిపోసాగింది. అలుపుతో రొప్పసాగాడు.

ఆమె మాత్రం నోరు విప్పలేదు!

అప్పుడే లోపలకు వచ్చిన రూపకు ఆమె స్పృహ కోల్పోయిందేమో అనిపించి తాడు విప్పించింది.

నేలమీద పడుకోబెట్టారామెను! నాడి చూచింది రూప. ఎక్కడో వుండి లేనట్లు తగులుతున్నది. ఆమె వళ్ళంతా నుజ్జయిపోయి వున్నది!

ఆమెను వెంటనే ఆస్పత్రికి జేర్పించమని యస్. ఐ. తో చెప్పి వెళ్ళింది రూప.

* * * * *

ఆమెను జనరల్ ఆస్పత్రిలో వార్డులో జేర్చారు. ఆ సాయంత్రం వెళ్ళి విజిటింగ్ అవర్సులో చూచింది రూప. చలనం లేకుండా పడి వున్నది. చేతికి సెలైన్ పెట్టారు. బాధ తెలియకుండా వుండటానికి సెడేటివ్ ఇచ్చినట్టున్నారు. అరగంటసేపు దగ్గర కూర్చున్నా ఆమెలో చలనంలేదు! సెంట్రీలు వరండాలో సిగరెట్ తాగుతూ కబుర్లు చెప్పుకుంటున్నారు. సివిలియన్ దుస్తుల్లో నల్లద్దాలతో వచ్చిన రూపను గుర్తు పట్టనే లేదు వాళ్ళు!

ఎవరైనా వచ్చి ఆమెను ఎత్తుకు పోయినా ఇంతేగదా! వాళ్ళు చూడకుండా లోపలకు రాగలిగినందుకు తనలో తాను నవ్వుకుంది రూప!

ఇదీ ఒకందుకు మంచిదే! సెంట్రీల శక్తిసామర్ధ్యాలు తెలిసికోవటానికి అవకాశం కలిగింది. మంచం మీద వున్నామెకే గనక తెలివి వచ్చి పారిపోవటానికి శక్తివుంటే అలా చేయటం ఎంతో సులువు!

జరిగిన కథ:–5. డాలీ పెరిగి పెద్దదయింది. ఎన్. సి. సి. కాంప్‌కి వెళ్ళిన డాలీ వాళ్ళు కాంప్ అయిపోవడంతో పక్షి తీర్ధం చూడను వెళ్లారు. అక్కడ బసవరాజేశ్వరి బంగారు గొలుసు దొంగలించిన దొంగ ముఖం అచ్చు అంకుల్ చిన్నప్పటి ఫోటోలోలా ఉండటం చూచింది రూప. చిన్నప్పుడు తప్పిపోయిన స్వరూప్ అతనే అని ఆమె కనిపించింది. స్వరూప్ ఎక్కడ ఉన్నా తీసుకొని వచ్చి అంకుల్, ఆంటీలకి అప్ప చెప్పాలనుకుంటుంది. ఐ. పి. ఎస్. సెలక్షన్ పరీక్షల్లో ఫస్టురాంకు తెచ్చుకున్న రూప చెంగల్పట్టు ఎస్. పి. దగ్గర ట్రైనీ ఎ. ఎస్. పి. గా చేరింది రూప. ఎస్. పి. తంగవేలుతో కూడా చింటూగాడిని పోలీసు బలగం ఎలా వలవేసి పట్టుకుంటారో చూడను వెళ్ళింది రూప.

రూప యధాలాపంగా వార్డంతా తిరిగింది. సిస్టర్ గదిలో కూర్చుని ఛార్టులు తయారు చేస్తున్నది. దగ్గరకు వెళ్ళి "గుడ్ యీవెనింగ్ సిస్టర్ ఫ్లారెన్సు" అందిరూప. నర్సు డ్రెస్ పైన ప్లాస్టిక్ నేమ్ బోర్డు మీద సిస్టర్ ఫ్లారెన్సు నైటింగేల్ అని వున్నది. చూడడానికి ఆమె ఆంగ్లో యిండియన్‌లా వున్నది.

"గుడ్ యీవెనింగ్" అంటూ మళ్ళీ ఛార్టులు తయారు చేయడంలో మునిగిపోయింది.

"అన్ని వార్డులు దాటి వచ్చాను. మీలా సిన్సియర్‌గా పని చేసుకుంటున్న నర్సు ఒక్కరూ కనపడలా!"

సిస్టర్ ముఖంలో కొంత ప్రసన్న భావం కనపడింది.

"నా డ్యూటీ ఏమిటో తప్ప వేరు విషయాలు పట్టించుకోను" అందామె సమాధానంగా.

"ఎవరో స్టూడెంట్ కాబోలు! చూడండి. ఆ ఎదురుగా వున్న వార్డు సిస్టర్‌కు స్వీట్సు యిస్తూ ఎలా వికారపు చేష్టలు చేస్తున్నాడో".

తల ఎత్తి చూచి మరలా తల దించుకొంటూ "నేస్టీ క్రీచర్స్! వుంటారు అలాంటివాళ్ళూ!" అంది సిస్టర్. సిస్టర్ ముఖంలో క్షణంసేపు గర్వం తాలూకు చిన్నెలు కనపడ్డాయి. తాను డ్యూటీ బౌండ్ అని పవిత్రురాలననీ అనుకుంటున్నందు వల్ల కలిగిన గర్వం అది!

"సిస్టర్! సుందరి అని ఒక పేషెంటు యీ వార్డులో వుండాలి ఏమయింది?" అని అడిగింది.

"సుందరా! ఎవరూ లేరే! మెడికోలీగల్ కేసు ఆమె పేరు ఏమిటో తెలియదు. మిగిలినవాళ్ళలో ఆ పేరుగల వారెవరూ లేరు" అంది సిస్టర్.

"అలాగా! మా ఆంటీ ఫోను చేసి ఫిమేల్ వార్డులో నా స్నేహితురాలు సుందరి అనే ఆమెను జేర్చారని తెలిసింది. వెళ్ళి చూసి ఆమెకు ఏం కావాలో కనుక్కో అని చెప్పింది! అందుకని ఇలా వచ్చా! పైగా ఆమెకు నా అన్న వాళ్ళెవరూ లేరు అని కూడా చెప్పింది ఆంటీ".

"అలాగా! ఈ వార్డులో ఆ మెడికోలీగల్ కేసు తప్ప మిగిలిన వారిలో మాత్రం సుందరి అనే ఆమె లేదని రూఢిగా చెప్పగలను! మెడికోలీగల్ కేసు కేస్‌షీట్సు మాత్రం వార్డు డాక్టర్‌గారి దగ్గరవుంటుంది. అందుకని ఆమె పేరు తెలియదు. కాని ఆమె వచ్చినప్పుడు పరిస్థితి చూస్తే ఆ రోజే స్వర్గానికి వెళుతుందా అనిపించింది. మూడు రోజుల నుండి స్పృహరాలేదు. మెదడులో రక్తస్రావం జరిగి స్పృహ కోల్పోయి వుంటుందనుకున్నారు డాక్టరు.

ఈ మూడు రోజులుగా ఆమెను చూడటానికి ఒక్కరూ రాలేదు. పాపం పక్కనున్న పేషెంట్లు తాలూకు అటెండర్లే ఆమె గొంతులో నీళ్ళు పోస్తున్నారు. ఎవరో కాని ఆమెను గొడ్డును బాదినట్లు బాదారు.

రోడ్డు రోలరు కింద పెట్టి నలగగొట్టినట్టు వళ్ళంతా నుజ్జు నుజ్జుగా అయిపోయింది. ఆమె ఎలా బతికి వుందో తలుచుకుంటే ఆశ్చర్యమే!"

ట్యూన్ చేసిన ట్రాన్‌సిస్టర్‌లా మాట్లాడుతున్న సిస్టర్ టక్కున నిశ్శబ్దంగా అయిపోయింది. వార్డులోంచి సన్నని మూలుగు వినపడుతున్నది!

లేచి గబ గబా ఆ మూలుగు వినవస్తున్న దిక్కుగా వెళ్ళిందామె. స్పృహలేని రోగి నెమ్మదిగా మూలుగుతున్నది. పక్క పేషెంట్ల తాలూకు బంధువుల ఆమె ఎవరో ముసలమ్మ వచ్చి రోగి గొంతులో నీళ్ళు పోయసాగింది.

రెండుమార్లు గుటకేసి మూడోమారు కొలమారింది కాబోలు విపరీతంగా దగ్గసాగింది రోగి.

ఫ్లారెన్సు పోయి కేకలు వేయసాగింది. "ఎవరమ్మా నువ్వు? అపస్మారకంలో వున్న రోగికి అలా నీళ్ళు పోస్తే కొలమారి ఏస్పిరేషన్ న్యుమోనియా రాదా? పైగా ఆమె మెడికోలీగల్ కేసు.! ఎన్నిమార్లు చెప్పినా పరిగెత్తుకు రావడం మానవు".

"తెలీదమ్మా! ఎవరూ లేరు పక్కన! అలా మూలుగుతుంటే గుక్కెడు నీళ్ళు పోసా! పొరపాటయిపోయింది" అంటూ అవతలకు వెళ్ళి దూరంగా వున్న ఒక మంచం దగ్గర నిలబడిందా ముసలమ్మ. ఆమె ఎడమ బొటన వేలిపై పుట్టుమచ్చ వుంది.

ఉలిక్కిపడింది రూప! సందేహంలేదు. యెన్. సి. సి. క్యాంపునకు వచ్చినప్పుడు బస్సులో తారసపడ్డ ముసలమ్మలానే వుందిమె! అంటే ఇతనే చింటూ అన్నమాట! ఇంత సాహసంచేసి పోలీసుల కళ్ళు కప్పి ఇలా యీ రోగికి సపర్యలు చేయడం చూస్తే రోగి మీద చింటూకు ఏదో ప్రత్యేకమైన అభిమానం వుండి వుంటుంది.

సిస్టర్ వెంట రూమ్‌లోకి వెళ్ళింది రూప. సెంట్రీలిద్దరూ లోపలకు వచ్చి రోగి మంచం దగ్గర కాసేపు కూర్చున్నారు. అందులో వొకడు అదే పనిగా సిస్టర్ వంక చూడసాగాడు.

"బ్లడీ బాస్టర్డ్! చూపులతో తినేట్టున్నాడు" తిట్టుకుంటూ ఛార్టుల పనిలో మునిగిపోయింది సిస్టర్.

అయిదు నిముషాలవగానే ఏదో హడావిడి పని వున్నట్టు బయటకు వెళ్లారు సెంట్రీలు.

"ఇల్ మానర్డ్ బ్రూట్స్! నర్సులు డ్యూటీ ఛేంజి కోసం క్వార్టర్స్‌నుండి వస్తున్నారు. వాళ్ళను వళ్ళంతా కళ్ళు చేసుకు చూడడానికని బయటకు వెళ్లారు! వీళ్ళు రోగికి కాపలా కాయడం మాట ఏమోగాని కంటికి నదరైన ఆడది కనపడితే చాలు వళ్ళు మరచిపోతున్నారు".

డ్యూటీ టయిమ్ అయిపోవడంతో సిస్టర్ ఫ్లారెన్సు సిస్టర్ కనకానికి డ్యూటీ



సంకెళ్ళెవరికి?

అప్పుజెప్పి వెళ్ళిపోయింది.

రూప కూడా పమిటకొంగు తలనిండా ముసుగులా వుంచుకుని కూలింగ్ గ్లాసెస్ పెట్టుకుని వీలున్నంత వరకూ సెంట్రీలకు కనపడకుండా బయటకు నడచింది.

ముసలమ్మ వేషంలో వున్న చింటూ రోగి మంచం వంకే చూస్తుండటం గమనించిందామె.

"ఈ సెంట్రీల వల్ల వుపకారం కన్న అపకారమే ఎక్కువగా జరుగుతున్నది. వీళ్ళమీద నమ్మకం వుంచి వదిలేయటానికి వీలులేదు. నిలువునా ముంచేస్తారు" అనుకుంటూ క్వార్టర్సుకు వెళ్ళింది రూప.

"యస్. పి. దొరగారు రమ్మంటున్నారు" జవాను వచ్చి చెప్పేసరికి వెళ్ళింది రూప.

* * * * *

యస్. పి. గారి రూమ్‌లో ఆయన బల్లకెదురుగా చేతులు కట్టుకు నుల్చున్నాడు పాతిక సంవత్సరాల యువకుడు. చేతికి స్మగుల్డు వాచి, అంబాసిడర్ బూట్లు, మడత నలగని టెర్లిన్ పాంటూ షర్టు - కాలేజి స్టూడెంట్‌లా వున్నాడు చూడటానికి.

"సార్! చింటూగాడిని పట్టి యిప్పిస్తా! నాకు అయిదువేల బహుమానం అక్కర్లేదు. నేను కబురు చేయగానే రమ్మన్న చోటుకు రండి! చింటూగాడు కాదు! వాడి తలలో జేజె కూడా చిక్కుతాడు"

"ఒరేయ్ నిన్ను నమ్మేదెలా? నువ్వు మాత్రం తక్కువ తిన్నావా?"

"మీరన్నది నిజమే సార్! వాడు నేను ఆర్నెల్ల క్రితం వరకు ముఖ్య స్నేహితులమే! కాని వాడు నాకే ద్రోహం తలపెట్టాడు."

రూప వంక వకసారి చూచి మళ్ళీ తల దించుకుంటూ "బిజిలీని మరిగాడు. రెండేళ్ల నుండి నాతో వుంటున్న దాన్ని ఎలా వశం చేసుకున్నాడో అది యిప్పుడు వాడంటె పడి ఛస్తున్నది. వాడిని నేను ఎంత యిదిగా చూసాను! వాడు చేయాల్సిన పనేనా యిది?" కోపంతో వూగిపోసాగాడు. కాసేపాగి -

"ఈ వడివేలు దొంగతనాలు చేసిన మాట నిజమేగాని అబద్ధం చెప్పడు సార్." అన్నాడు.

"ఇంతకు నువ్వు చెప్పవచ్చిందేమిటి?"

"అదేసార్! చింటూగాడు రోజూ బిజిలీ కోసమయి తిరుమంగళంపల్లి వస్తాడు! మీరు వచ్చి వాడిని పట్టుకొంటే చాలు! నాకు అయిదువేల బహుమానం కూడా అవసరంలేదు! వాడ్ని మీకు అప్పజెప్పే పూచి నాది!"

"వాడ్ని మేం అరెస్టు చేసి రిమాండ్‌లో వుంచితే నీకు అడ్డం తొలిగిపోతుందని నీ దుర్గ"

యస్. పి. కి సమాధానం చెప్పకుండా తలదించుకున్నాడు వడివేలు.

"సరే రేపు వచ్చి కనపడు"

వంగి సలాం చేస్తూ వెళ్ళాడు వడివేలు.

* * * * *

రూమ్‌లోకి వెళ్ళినా రూపకు నిద్రపట్టక అటూ యిటూ పచార్లు చేయసాగింది!

తాను వూహించిందొకటి. జరుగుతున్నది మరొకటి! ఎలాగయినా స్వరూప్ ఆచూకి తెలుసుకుని అతన్ని సరయిన దారిలో పెట్టి వివాహమాడి అంకుల్ ఆంటీల దగ్గరకు తిరిగి వెళ్లాలని వచ్చింది తాను.

అంకుల్ పోలికలున్న చింటూనే స్వరూప్ అని నమ్మికతో ఇలా వచ్చింది. చింటూ స్వరూప్ అవునని తెలిసినా చింటూ సకల గుణాభిరాముడని తెలుసుకొన్న దగ్గర్నుండి ఆమె మనసు అద్దం మీద పాదరసంలా పరిగెత్తసాగింది.

ఇంతకాలంగా నిబ్బరంగా వున్న ఆమె మనసు ఇప్పుడు కల్లోల కడలిగా మారిపోయింది.

ఇంతవరకూ జీవితంలో ఏ విషయమైనా ముందడుగేగాని వెనుకంజ వేయడం జరుగలేదు. అనుకున్నది సాధించాలని చేసే ప్రయత్నాన్ని భయపడి విరమించేకంటె ప్రయత్నించి సాధించ లేకపోయాను అనుకోవటం మంచిదనుకొని మనసుకు వూరట కలిగించుకొన్నది.

* * * * *

చింటూని బంధించటానికి తంగవేలు చేస్తున్న ఆర్భాటం చూసాక రూప లోలోపల నవ్వుకోసాగింది. ఇంత మందితో హంగుగా వెళుతుంటే పోలీసులకంటె ముందుగా వార్త వెళుతుంది! ఎక్కడ దొంగలక్కడ గప్‌చిప్‌గా తప్పుకుంటారు.

ఎందుకో ఆమె మనసులో చింటూ దొరకకుండా వుంటె బాగుండును అనిపించసాగింది!

ఛ! ఏమిటిది? ఒక బాధ్యతగల పోలీస్ ఆఫీసర్‌గా నేరస్తుడిని పట్టుకోటానికి తన సర్వ శక్తియుక్తులు ధారపోయాల్సింది పోయి యిలా ఆలోచిస్తుందేమిటి?

తంగవేలు, రూప వున్న జీపు వెనకే రెండు వేనుల నిండా పోలీసులు రాసాగారు.


తిరుమంగళంపల్లె చిన్నకొండ పక్కన వున్నది. జీపు కొండ పక్కన వున్న సన్నని మట్టి దారిన వెళుతుంటే కొండ మీద నుండి పెద్ద గొంతుతో ఎవరో "లా ఇలాహు ఇల్లల్లా. మహమ్మద్ రసూల్ అల్లాహి" అని ప్రార్థన చేయడం వినపడింది.


"ఎవరో ముస్లిమ్ అతను కొండమీద ప్రార్థన చేస్తున్నాడు" అన్నాడు తంగవేలు.

కొండమీద మసీదుగాని ప్రార్థన చేస్తున్న మనిషిగాని కనపడలేదు రూపకు. "ఇదేదో సంకేతంలా వాడుకుంటున్నట్లున్నారు! నలుగురు జవాన్లను పరిగెత్తించి కొండమీద అరుస్తున్న వాడిని పట్టుకొంటే గుట్టు రట్టవుతుంది" అనుకుంది!

ఆ మాటే పైకంటే-

"లేదు రూపా! మనం మైనారిటీల జోలికి పోకూడదు. అలా ప్రార్థన





చేస్తున్నది నిజంగా ముస్లిమ్ సాధువు అయితే ఇప్పుడు పెద్ద అలజడి బయల్దేరుతుంది.ఇంకా రామనాధపురం మతాంతరీకరణ గొడవలు పూర్తిగా చల్లారలేదు. ఇప్పుడు మనమేమైనా కదిలిస్తే గొడవ అవుతుంది" అన్నాడు తంగవేలు.

జీపు వెళ్ళి పాక ముందాగింది. వాన్‌లో నుండి దిగిన జవాన్లు చుట్టు వలయాకారంగా నిలబడ్డారు. యస్.ఐ. లోపలకు వెళ్ళి ఇరవై ఏళ్ల అమ్మాయిని బయటకు తీసుకుని వస్తూ "లేదు సార్! ఇప్పుడే పారిపోయినట్టున్నాడు. విస్కీ గ్లాసు అలానే వుంది" అన్నాడు.

పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ లోపలకు వెళ్లాడు తంగవేలు. విస్కీ సీసా మూత తీసి వున్నది. గ్లాసులో పోసుకున్న విస్కీ కూడా అలానే వున్నది.

ఇంటికి వెనక వైపున మనిషి దూరిపోయేంత కిటికీ వున్నది.

సంసారుల ఇండ్లలో దొంగలు లోనికి రాకుండా కిటికీలు బందోబస్తు చేస్తారు! దొంగల ఇండ్లలో బయటకు పారిపోవడానికి అనువుగా కిటికీలు అమర్చుకొంటారు అనుకుంటే నవ్వు వచ్చింది రూపకు.

"రూపా! యువర్ రైట్!" అన్నాడాయన.

"ఇక చేసేదేముంది! కొంతమందిని నాలుగు వైపులకు పంపండి. దీన్ని పట్టి లాకప్‌లో పడేయండి"

"సార్! ఈజిట్ నాట్ బెటర్ టు లీవ్ హర్ ఎలోన్ అండ్ కీప్ హర్ అండర్ సర్వేలెన్సు?"

సి.ఐ., యస్. ఐ. తంగవేలు వంక చూసారు. "సరే! వదిలేయండి" అన్నాడు

పోలీసులు గంటసేపు వూరంతా గాలించి తిరిగివచ్చారు. ముఖం వేలాడేసుకొని చేతులు కట్టుకుని నిలబడ్డాడు వడివేలు. తిట్టిన తిట్టు తిట్టకుండా పక్కా అరగంటసేపు తిట్టాడతన్ని తంగవేలు!

జీపు వేన్లు తిరుగుముఖం పట్టాయి. హెడ్ క్వార్టర్స్‌కు తిరిగి వచ్చి ఆఫీసురూంలో అడుగు పెడుతూండగానే క్లర్కు వచ్చి "సార్! చింటూగాడొచ్చి ఆస్పత్రిలో వున్నామెను విడిపించుకు వెళ్లాడు."

"ఆ! ఎలా విడిపించుకు వెళ్లాడు? మన సెంట్రీలేమయ్యారు?" అడిగాడు తంగవేలు.

"వార్డులో పక్కనున్న పేషెంటు చచ్చిపోతే చుట్టూ స్క్రీన్ పెట్టారట. సిస్టర్ డెత్ సర్టిఫికెట్స్ ప్రిపేరు చేయటంలో హడావిడిగా వుండిపోయింది. సెంట్రీలలో ఒకడు కాఫీ కోసం వెళ్లాడు. ఇంతలో రెండోవాడు అర్జంటుగా వెళ్లాల్సి బాత్ రూమ్‌కు వెళ్లాడు. తిరిగివచ్చి చూస్తే మంచం కాళీగా వుంది. పక్క బెడ్స్ మీది పేషెంట్స్‌ని అడిగితే ఎవరో ఒక ముసలమ్మ వచ్చి ఆమెను నడిపించుకు వెళ్ళిందని చెప్పారు. మెడికల్ ఆఫీసరుగారి ఎంబాసిడర్ కారు కూడా కనపడలేదని రిపోర్టిచ్చారు." చెప్పాడు క్లర్కు.


"ఎంత అవమానం! డిపార్టుమెంట్ ప్రెస్టేజ్ గంగలో కలిపారు! మనందరనూ తప్పు దోవ పట్టించి చింటూగాడు ఎంత పని చేశాడు. ఇందులో వడివేలుకూ భాగం వుండ వుంటుంది." అన్నాడు తంగవేలు.

"సర్! వడివేలు నిజంగానే చింటూమీద కార్పణ్యం ఏర్పడి వుంటుంది. చింటూ మనం తిరుమంగళంపల్లె వెళ్లినప్పుడు అక్కడే వున్నాడు. ఎవరో ముందు హెచ్చరిస్తే పారిపోయాడు.

హాస్పటల్‌లో వున్నామెను విడిపించుకొని వెళ్లటం కూడా అప్పటికప్పుడు పుట్టిన ఆలోచన అయివుండాలి. ఆమె నడిచి వెళ్ళిందని చెబుతున్నారు. పూర్తి ఆరోగ్యం చిక్కాక కూడా స్పృహలేనట్టు నటిస్తూ వుండిపోయిందన్న మాట. సమయం చూసి మనం అందరం తిరుమంగళంపల్లిలో వున్నప్పుడు అతని వెంట వెళ్ళిపోయింది." అంది రూప.

"వాట్ ఎ బ్లడీ మెస్" తంగవేలు ఆఫీస్ రూమ్‌లో అటూ యిటూ పచార్లు చేయసాగాడు. అతని ముఖం కందగడ్డలా మారిపోయింది. తన ప్లాన్ తప్పు అని ఒప్పుకోటానికి అతని మనసంగీకరించటంలేదు! కాని ఫలితం ఎదురుగా కనపడుతూండె! అందుకనే అతడు లోన మధనపడుతున్నాడు. అతన్ని ఇక కదిలించగూడదు. తన ఆలోచనలతనితో చెప్ప ప్రయోజనంలేదు అనుకుంది రూప.

(ఇంకా ఉంది)



ప్రొఫెసర్ జితేంద్ర కలం ఆపకుండా త్వరత్వరగా వ్రాస్తున్నాడు. మనసులో మెదిలే అక్షయ జీవ రహస్యాలకి అక్షర రూప మిస్తున్నాడు. అతని తల చుట్టు వెలుగు చక్రం లేదు, మేధావి అని తెలియ జేయటానికి. కాని భావ తీవ్రతలో అతని ముఖం ఎర్రబడి వుంది. మామూలు మనిషికి తీవ్ర ఆలోచన భావ తీవ్రత అతి బాధాకరమైన శిక్ష. కాని జితేంద్ర కది, ఆనందం. క్షణం ఆలోచించక పోతే ఎదో వెలితి, చికాకు– నీటిలో స్వేచ్ఛగా ఈదే చేప గట్టున పడినపుడు పడే బాధ!

విశ్వ విద్యాలయంలో జీవశాస్త్ర విభాగానికి ఒక ప్రత్యేకత వుంది. డిపార్టుమెంటులో చాల మంది ప్రొఫెసర్లున్నా ప్రొఫసర్ అంటే అది జితేంద్రకే పరిమితం. జీవ శాస్త్ర ప్రత్యేకతకు మూల కారణం జితేంద్ర. అతను చేసిన కృషి.

వయస్సు నాలుగు పదులు దాటక పోయినా మూడు పదులకు పైగా "పి.హెచ్.డి."లను తయారు చేసిన ఘనత, కీర్తి జితేంద్రకే దక్కింది. అది అతని అదృష్టం. అతని విద్యార్థుల అదృష్టం. చెట్టు పేరు చెప్పుకొని కాయలమ్ముకొనే అతని విద్యార్థు లెందరో!

ప్రొఫెసర్ జితేంద్ర సార్థక నామధేయుడు. అపార జీవ శాస్త్ర రహస్యాలను ఆపోశన పట్టిన అగస్త్యుడు. జీవశాస్త్ర రూపు రేఖలు సరిదిద్ది అపూర్వ సృష్టి చేస్తున్న అపర విశ్వామిత్రుడు. ప్రొఫెసర్ జితేంద్ర మాట్లాడే జీవశాస్త్ర విజ్ఞాన సర్వస్వం. ఇవి జితేంద్ర అభిమాన విద్యార్థుల అభిప్రాయాలు. కష్టపడి పని చేసే వారికి జితేంద్ర పెన్నిధి. పనంటే భయపడే వారికి అతనంటే పెద్ద భయం. విలాస విద్యార్థుల దృష్టిలో అతనొక ఘోటక బ్రహ్మచారి; కర్కోటకుడు, నల్లబండ! లోకోభిన్నరుచి!

జితేంద్రకు సాయంకాలం వచ్చిన ఉత్తరాలు చదివి అందులో ముఖ్యమైన విషయాలను గుర్తు పెట్టింది యామిని. ఆ రోజు వచ్చిన ఉత్తరాలలో ఒక విశేషం జితేంద్రకు అంతర్జాతీయ జీవశాస్త్ర విషయాల మీద జరిగే సదస్సుకు అధ్యక్షత వహించ వలసిందిగా వచ్చిన ఆహ్వానం. అలాంటి ఆహ్వానాలు రావటంక్రొత్త కాదు. యామిని జితేంద్ర దగ్గర డాక్టరేట్ పట్టం పొంది డిపార్టుమెంటులో "పోస్టు డాక్టరేట్" ఫెలో గా పని చేస్తూ వుంది. యామిని ప్రొఫెసర్ ఉత్తరాలు చూడటానికి సహాయపడుతుంది. అవసరమైన విషయాల గురించి క్లుప్తంగా విరామం వీలు దొరికి నప్పుడు జితేంద్రకు చెప్తుంది. అతి ముఖ్యమైన విషయాలు, వివరాలు అతని డైరీలో తేదివారిగా వ్రాస్తుంది. జితేంద్ర వుత్తరాలలో డైరీలో వ్యక్తిగత రహస్యాలేవి వుండవు. వ్యక్తిగత రహస్యాలకు అతీతంగా వున్నంతగా పరిణితి చెందిన నిజమైన విజ్ఞాని జితేంద్ర.

* * * *

జితేంద్ర బుద్ధి తెలిసే వయస్సుకే కాన్వెంటులో వున్నాడు. కాన్వెంటు తరువాత కాలేజి చదువు. కాన్వెంటుకు కాలేజికి సెలవు వచ్చినా అక్కడే. హాస్టలే అతనికి ఇల్లు. అప్యాయంగా పిలిచి ఆదరించే వారు లేరు. చిన్నతనంలో పెనుభూతంలా భయ పెట్టిన ఒంటరితనం నుండి రక్షణ కల్పించిన ఆయుధం పుస్తకం! అతనికి తల్లి దండ్రి ఎవరో తెలియదు. బంధువు లెవరో తెలియదు. ఒంటరితనం అతన్ని అందరి నుండి వేరు చేసింది. మిత్రులు కూడ లేక పోయారు. అతన్ని లాలించి వూరడించిన చల్లని తల్లి చదువు. ఒక విధంగా సమాజం నుండి సామాన్య విషయాల నుండి ఒంటరి వాడయ్యాడు. నెల తప్పకుండా కావలసిన డబ్బు ఒక లాయరు పంపుతూ వచ్చాడు. తల్లి తండ్రుల గురించి తెలుసుకోవాలని ఎంతో ఆతురతతో ఉత్కంఠతో అడిగినప్పుడు లాయరు చెప్పిన సమాధానం జితేంద్రకు మంచు కొండ నెత్తిన పడ్డటయింది. అతని తల్లి తండ్రులు ఒక యాక్సిడెంటులో మరణించారు. జితేంద్ర మేజరయ్యాక తల్లితండ్రులు వదలి వెళ్ళిన మూడు లక్షల ఆస్తికి వారసు డయ్యాడు. జితేంద్ర జీవశాస్త్రం చదవ టానికి కారణం ఒక విధంగా అతనిలో గూడు కట్టుకొన్న తల్లి తండ్రులు లేని వెలితి, ఆవేదన. వారెక్కడి కెళ్ళారు. జీవి పుట్టుక ఎలా జరుగుతుంది? పుట్టిన ప్రతి జీవి ఏమవుతుంది? – ఈ జిజ్ఞాస. అతి చిన్న వయస్సులో ఆకర్షించింది జీవశాస్త్రం. అదే అభిమాన విషయంగా మారింది.

జితేంద్ర చిన్నతనం నుండి పొల్లు పోని చక్కటి క్రమశిక్షణ చట్రంలో పెరిగాడు. ఆట లేదు. పాట లేదు. విశ్రాంతి లేదు. చదువు, ఆలోచన, పరిశోధన అతని జీవితం. విశ్వ విద్యాలయంలో ఉద్యోగం వచ్చాక పరిశోధనాలయమే ఇల్లు! వేళకు జవాను తెచ్చి పెట్టే భోజనం. రుచి పాటింపు లేని యాంత్రిక భోజన పద్ధతి.

* * *

"ప్రొఫెసర్"! యామిని నెమ్మదిగా పిలిచింది. జితేంద్ర కళ్ళు తెరిచాడు. జీవ రహస్యాల తెరలు మాయమయ్యాయి– నీ రెండకు మంచు తెర్లలా. ఎదుట సజీవ శిల్పంలా కన్పడింది. పాలి కళ్ళు నిండిన యామిని పాల రాతి బొమ్మలా. ఆమని సంధ్యలో విచ్చు కొన్న మల్లె మొగ్గలా చిరునవ్వుతో పలకరించింది. అల్లిక బుట్ట నుండి ప్రసాదం తీసింది.

"దేవుని ప్రసాదం" అంది.

"దేవుని ప్రసాదం!" ఆశ్చర్యంగా చూసాడు.

"ఏ దేవుని ప్రసాదం? ..... ఆఁ ఆ దేవునికి. పెళ్ళయిందా? అయితే ఎంత మంది పిల్లలు?" యామిని చిరునవ్వుతో ప్రసాదం జితేంద్ర చేతిలో పెట్టింది. ప్రసాదం బాగా పరికించి చూస్తూ తిన్నాడు. యామిని ఎదుట కుర్చీలో కూర్చుంది. జితేంద్ర కను బొమ్మలు పైకెగరేసి "ప్రసాదం చాల బాగుంది" అన్నాడు. అది, పటిక బెల్లం తీయగా వుందన్న పసి పిల్ల వాని ధోరణి. యామినికి తెలుసు అతని మాటలు. యాంత్రికంగా వచ్చినా అతి సహజాలు. తీవ్ర ఆలోచనా సరళి నుండి బయట పడినప్పుడు వెలువడే మామూలు మాటలు, పసి పిల్లల ప్రశ్నలు!

ప్రొఫెసర్ జితేంద్ర ఆజాను బాహువు. సౌష్టవ విగ్రహం. స్ఫురద్రూపి. అతని ఆకారంలో, ఆలోచనలో, ప్రవర్తనలో ఒక ప్రత్యేకత వుంది. క్రొత్తగా పరిచయమైన వారికి అతని నడవడి వింతగా విచిత్రంగా వుంటుంది.

మందహాసంతో మెల్లగా అన్నాడు, "యామినీ! ఏమిటి విశేషాలు? ప్రపంచం ఎలా నడుస్తూ వుంది?"

యామిని చిరునవ్వు నవ్వింది. ఆ రోజు పోస్టు విశేషాలు చెప్పింది. డైరీ చూపింది. డైరీ పేజీలు క్షణాలలో త్రిప్పాడు. కళ్ళు మూసు కొన్నాడు. ఆలోచన సముద్రంలో పడ్డాడు. అందమైన విచిత్ర పురుగు అసలు రహస్యాల స్వరూపం అదుపు లోకి తేవాలని ఆలోచనలో మునిగి పోయాడు. అంతు చిక్కని రహస్యాల వలయం! విచిత్ర పురుగు జీవిత విశేషాలు సృష్టికి మూలాధారాల్లాతోచాయి కళ్ళు తెరిచాడు.

"యామినీ! మొన్నటి ప్రయోగం ఈ రాత్రికి పూర్తి కావాలి. పంద్రెండు గంటలకు పూర్తి చేయగలవా?"

"అలాగే ప్రొఫెసర్" అన్నది యామిని – అది ఆజ్ఞలా, వరప్రసాదంలా. నిజంగా ప్రయోగం చేసేటప్పుడు రాత్రే పగలు, పగలే రాత్రి. వెళ్ళి ప్రయోగం ముందు కూర్చున్నది. రీడింగు తీయటానికి చాల టైమ్ వుంది. తన రూము కెళ్ళింది. స్నేహితురాలు పద్మిని వచ్చి పలకరించి వెళ్ళింది. ఒక మారు కొంత భావ గర్భితంగా హాస్యంగా పద్మిని అన్న మాటలు గుర్తుకు వచ్చాయి.

"జీనియస్ జితేంద్రకు మీకు జంట కుదిరితే ఇక జీవ శాస్త్రం మూడు పువ్వులు ఆరు కాయలు!"

జితేంద్రతో జంట కుదరాలని అందాల అమ్మాయిలు, బంగారు బొమ్మలు చాల మంది పంతం పట్టి – కక్ష కట్టి వేధించి అతన్ని సాధించ లేక పోయారు. కొందరతని వాత్సల్య చూపులతో పునీతులైనారు. అతని సంయమనం వజ్రకఠోరం. అన్ని వేళలా అతని నిగ్రహం నిరుప మానం. లౌకిక విషయాల ఆటు పోట్ల తీవ్రత ఎరుగని, గుర్తించని శాంతి సాగరం జితేంద్ర. యామిని జితేంద్రకు ప్రియమైన విద్యార్థి మాత్రమే. ఆమెకు తెలుసు అంతకు మించి ఆలోచించటం గగన కుసుమాన్ని కాంక్షించటమని.

కాంక్షకు-మొదటి ప్రతి బింబాలు కళ్ళు. అతని కళ్ళలోకి టార్చి వేసి వెతికినా కోరిక చాయలు కన్పడవు. నిప్పు వుంటే గదా పొగ! ప్రేమ, స్వేచ్ఛ. పేర్లతో విశృంఖలతను పెంచుతున్న సమకాలీన సమాజంలో ప్రలోభాల కతీతంగా, ఏకాకిగా– జీవ శాస్త్ర పరిశోధనే ఏకైక జీవిత లక్ష్యంగా– ఒక వినూత్న పరవడికి వారసుడు జితేంద్ర. సులక్షణ సంపన్నుడు. అనుక్షణం మెదడుకు పదును పెట్టే మనిషికి రాగ భావం ఎలా విన్పడు తుంది? రక్తి భావన ఎలా కలుగు తుంది? అతని ఆస్తి, సంపాదన. జీవితం పరిశోధనకే అంకితం. అనుక్షణం అపార జీవరహస్యాల తెరలు ఛేదించే వ్యక్తికి జీవిత రహస్యాల ఆకర్షణ ఏముంది? యామిని హృదయం జితేంద్రకు అంజలి ఘటించింది.

* . * *

జితేంద్ర లయ తప్పకుండా ఇసుక పొరల మీద యాంత్రికంగా నడుస్తున్నాడు. నిరంతరం జిజ్ఞాసువులా చింతనా మగ్నుడై ఆలోచనా తరంగాలలో తేలిపోతున్నాడు. అప్పటికే జాలరి పిల్లలు ఇసుక తిప్పల మీద నిలవని గుజ్జన గూళ్ళు కట్టి కట్టి అలసిపోయి ఎక్కడి వాళ్ళక్కడ నిద్ర పోయారు.

జితేంద్ర సముద్ర తీరం చేరాడు. విచిత్ర పురుగును పట్టటానికి తెచ్చిన వెదురు చువ్వ, చువ్వ చివర సంచి, సంచి మూతి బిగించటానికి దారం సరిచేశాడు. చువ్వను అలలమీదికి విసిరి కూచున్నాడు. అలలు పలుమారు అతని పాదాలను అభిషేకిస్తున్నాయి.

పున్నమి వెన్నెల సాగర కెరటాల మీద తేలి ఆడుతూ వింత సోయగాన్ని విరజిమ్ముతూ వుంది. జితేంద్ర ముగ్ధుడై వింత సోయగాన్ని తనివి తీర వీక్షిస్తున్నాడు. పున్నమి కెరటాల మధ్య తేలివచ్చే విచిత్ర పురుగు కోసం ఎదురు చూస్తూ కూచున్నాడు. అవి మనిషి నీడ చూస్తే క్షణంలో మాయమవుతాయి. వళ్ళంతా కళ్ళున్న విచిత్ర పురుగులు.

జితేంద్ర అలవాటు ప్రకారం క్షణం కళ్ళు మూసుకొన్నాడు. బాహ్య ప్రపంచ దృశ్యం మసక చీకటిలా మాయమయ్యింది. విజ్ఞాన నేత్రం విచ్చు కొన్నది. జీవరహస్యాల పొరలు కాంతి వంత మవుతున్నాయి. కాంతి తెరల కావల జీవకణాల సంయోగం! వియోగం? ఆ విన్యాసం అనూహ్యంగా వుంది.

శూన్యం, నీరు, వెలుతురు– గాలి, మట్టి – మనిషి?

అంతా తెలిసిన వాడు లేడు.

ఏమి తెలియని వాడు లేడు.

జీవశాస్త్రం పంచేంద్రియాలకు అవగతమయ్యే విజ్ఞాన శాస్త్ర పద్ధతి మీద ఆధార పడివుంది. విజ్ఞాన శాస్త్ర పద్ధతి ఎంత వరకు వాస్తవం? ఆ పద్ధతి కూడా మారటం లేదా? జీవ సిద్ధాంతం విజ్ఞాన శాస్త్ర పద్ధతికి ఎంత వరకు అందుబాటులో వుంది? పంచేంద్రి యాలకు అవగతమయ్యే ప్రకృతి స్వరూపం ఎంత? శాస్త్రీయ పద్ధతి చట్రంలో ఇమడని– పంచేంద్రియాలకు అవగతం కాని ప్రకృతి స్వరూపం ఎంత? జితేంద్ర జీవ శాస్త్ర పరిధులు దాటాడు.

ఎక్కడో వింత శబ్దం ! కడలి కెరటాల హోరులో ఆర్తనాదంలా విన్పడింది. చివాలున లేచాడు జితేంద్ర. చుట్టూ కలియ జూశాడు. వెన్నెల ప్రకృతి నావరించి ఉవ్వెత్తున ఎగసే కెరటాలతో చిక్కుపడి భువిని దివిని కలుపుతూ వుంది. కాంతి మయం చేస్తూ వుంది. వింత సంయోగం? విచిత్ర స్వరలహరి. మరలా వింత శబ్దం! అలాంటి శబ్దం అది వరకెన్నడు వినలేదు–జితేంద్ర. ఇసుక తిప్పల మీద దూరంగా పడవ. జితేంద్ర చువ్వను ఇసుకలో లోతుగా గుచ్చి అటు వైపునడిచాడు.

పడవ ప్రక్కన వెన్నెల సెల ఏటిలో సాగర సంగీతం వింటూ జాలరి పడుచు జంట నగ్నంగా సరసం? రెప్ప పాటులో జితేంద్ర వెనుదిరిగాడు. అడుగులో పిడుగు పాటు తప్పినట్లయింది. జాలరి జంట కంట పడలేదు జితేంద్ర. ఆకలి రుచి ఎరుగదు వలపు సిగ్గెరుగదు!

జితేంద్ర విచిత్ర పురుగు కోసం చువ్వ విసిరాడు అలల మధ్యకు. కెరటాలు లేస్తున్నాయి నాగు పాము పడగల్లా. వెన్నెల్లో కలుస్తున్నాయి. వెన్నెల కెరటాలుగా మారుతూ వుంది. వెన్నెల కెరటాల మధ్య అపూర్వ సౌందర్యం ఉదయిస్తూ వుంది. సౌందర్య రూపు రేఖలు దిద్దుకొంటూ వుంది. జీవ కళను నింపుకొంటూ వుంది. ఎవరిది? ఏమిటీ విచిత్రం? జితేంద్రకు అంతు పట్టలేదు. కళ్ళు పులుము కొని విప్పార జూశాడు. అంతా వెన్నెల మయం. కళ్ళు మూసు కొన్నాడు.



అవే సౌందర్యం? అదే జీవకళా స్వరూపం. ఆప్యాయంగా ఆహ్వానిస్తూ వుంది. అనురాగలహరిలో తెలియాడుతూ దగ్గరకు వస్తూ వుంది. ముగ్ధ మోహనంగా పలకరిస్తూ వుంది. అంత వరకు 'కణ' పరీక్ష, 'అణు' పరీక్షనే పరిమితమైన అతని జీవితం ఆ స్నిగ్ధ సౌందర్య విన్యాసానికి తట్టుకో లేక పోతూ వుంది. అతనిలో ప్రకృతిలో పులకరింపు కలిగింది.

ఆడబోయిన తీర్థం ఎదురైనట్లు – వెదకుతున్న వింత పురుగు కళ్లకు కట్టినట్లని పించింది. చివాలున లేచాడు. పురుగు మాయ మయింది. వేడికి వెన్న కరిగి నట్లు ఏదో మార్పు విచిత్రంగా వుంది. అలాగే కూర్చున్నాడు. ఎంత సేపు కూచున్నాడో తెలియదు. కొండంత మబ్బు ఆకాశాన్ని ఆవరించింది. వెలుగు వెన్నెల మాయ మయింది. కెరటాలు గాలికి విసురుగా కొట్టు కొంటున్నాయి. కెరటాల మీద నురుగు విసురు గాలికి కదిలే మల్లె పొద మీద విచ్చుకొంటున్న పూగుత్తిలా వుంది. కొండల్లా మబ్బులు పేరు కొంటున్నాయి. తీవ్ర సంఘర్షణ జరుగుతూవుంది. ఉరుములు మెరుపులు ఆకాశంలో! ఉత్తుంగ తరంగాలు సాగరంలో! ధ్వని ప్రతిధ్వనిలా వినూత్న శబ్ద తరంగాలు. ఆకాశాన్ని, సాగరాన్ని కలుపుతూ విద్యుల్లతలా సౌందర్య రేఖ! ఆ వెలుగులో పాల రాతి బొమ్మ! ముగ్ధ మోహన మందహాసం! జితేంద్ర హృదయంలో మొదటిసారిగా మార్మిక స్పర్శ!

వారుణి

వారుణీ దిశాంచలాలలో
నిరీక్షిస్తున్నాను
నీ దర్శనం కోసం
తనువంతా కనులు చేసుకుని.

నీ ఆగమన ముహూర్తమేదో
నిర్గమన సమయమెపుడో
తెలియకుండా
ఈ దోబూచు లేమిటి ప్రభూ!

— గోవిందరాజు రామకృష్ణారావు

అల

అనురాగ స్పందన!

జితేంద్ర చేయిజారి అలల మధ్యకెళ్లి సాగరంలో కలిసింది చువ్వ. అతను ప్రయోగశాల వైపు నడక సాగించాడు. ఉరుములతో ఆకాశం బ్రద్దలవుతూ వుంది. అలలలో ఇసుక తిప్పలు కరిగిపోతున్నాయి. అడుగులు ఇసుకలలో కూరుకపోతున్నాయి. నడక సాగించటం కష్టంగా వుంది. హోరు గాలిలో కొట్టుకపోతున్నాడు జితేంద్ర. మెరుపు దీపం కాదు. మబ్బు గొడుగుకాదు. ముద్దగా తడిసిపోయాడు జితేంద్ర. ప్రయోగశాల చేరాడు. యాంత్రికంగా పరుపు మిద వాలిపోయాడు తడి బట్టలతో! ఫాన్ తిరుగుతూ వుంది. చల్లగాలి తగులుతూ వుంది. కాని మనస్సు వేడెక్కుతూ వుంది. పైన ఫాన్‌లా జితేంద్ర మనస్సు గిర్రున తిరుగుతూ వుంది.

* * * * *

యామిని ప్రయోగం పూర్తి చేసేసరికి రాత్రి రెండు గంటలయింది. ఫలితాలను భద్రపరచి ప్రొఫెసర్ రూములో లైటు చూసి అటు వచ్చింది. బాధతో కూడిన మూలుగు విని జితేంద్రను సమీపించింది. అతనిలో సత్యాన్వేషణ చేసే స్థితప్రజ్ఞ లేదు. అతని చూపులో వాత్సల్య ఛాయలు లేవు. అర్థంకాని బాధతో మూలుగు?

"ఏమయింది ప్రొఫెసర్" యామిని ఆదుర్దాగా అడిగింది.


"ఏమిటో తెలియటంలేదు యామినీ! ...

నాలో ఏదో విద్యుత్తు ప్రవహిస్తున్నట్లుంది. బడబాగ్ని రగిలి నన్ను దహించి వేస్తున్నట్లుంది."

"డాక్టర్లను పిలవనా సార్?"

"వద్దు యామినీ, వద్దు. నాలో ఏదో మార్పు వస్తూ వుంది. నీవిక్కడ నుండి వెళ్లిపో". అర్థంకాని అనుబంధం ఆమెను చుట్టివేసింది. కరుణ, జాలి, వాత్సల్యంతో జితేంద్ర దగ్గర చేరింది.

స్పర్థయా వర్థతే విద్యా



ధర్మపథం

విద్య వృద్ధి పొందడానికి అభ్యాసం ఒక్కటే కారణం కాదు. అభ్యాసంతో పాటు ఆ విద్యను గురించిన దృఢనిర్ణయం ఉండాలి. ఆసక్తి చూపినప్పుడే అది సాధ్యమవుతుంది. బాగా చదివి తరగతిలో మంచి మార్కులు తెచ్చుకొన్న వారిని చూచి "నేనూ కొంత శ్రద్ధతో చదివితే అంతకంటె ఎక్కువ మార్కులే తెచ్చుకోగలను. వాని గొప్ప ఏముంది?" అని అలస స్వభావం కలవారు అంటూ వుండడం పరిపాటి. వారిని ఎవరు చదవవద్దన్నారు? ఇతరులను చూచి అసూయపడక, వారూ శ్రమపడి చదివి పేరు తెచ్చుకుంటే అందరూ సంతోషిస్తారు. ఇలా పోటీపడి చదివితే విద్య వృద్ధి పొందుతుంది. అందువల్లనే "స్పర్ధయా వర్ధతే విద్యా" అని అన్నారు. విద్యాభివృద్ధిక ఇది మిక్కిలి ముఖ్యమైనది. విద్యార్థుల శ్రద్ధను వృద్ధి పొందించడానికి – వారిక ప్రోత్సాహం కలిగించడానికి విద్యాశాలల్లో బహుమతులు నెలకొల్పడం, ఉపకార వేతనాలు ఇవ్వడం జరుగుతూ ఉన్నది.

విద్యాభివృద్ధి క్రమశిక్షణ గల పాఠశాలల మూలంగానూ, కళాశాలల మూలంగాను సక్రమంగా జరుగుతుంది. అంతే కాని సక్రమమైన విద్యాశాలల్లో చేరకుండా తమ్ము క్రమశిక్షణతో పర్యవేక్షించి, పరీక్ష ప్యాసు కావడమే ప్రధాన లక్ష్యంగా కాక, విద్యాభివృద్ధిని, శ్రేయస్సునూ కోరే సంస్థలలో చేరి విద్య నభ్యసించడం మేలు. విద్యాభివృద్ధికి పరీక్షల్లో ఉత్తీర్ణులు కావడం కొలతబద్ద కాదు. ఒకసారి కారణాంతరాల వల్ల పరీక్షలో తప్పిపోవడం వల్ల నిరుత్సాహమూ పొందనక్కర్లేదు. పోటీలు పడినప్పుడు ఒకప్పుడు తెలివైన వారు కూడా నెగ్గకపోవచ్చు. మరొక్కప్పుడు ఆ ఓడిపోయిన వారే ఘనవిజయం సాధించవచ్చు.

విద్యలో వలెనే క్రీడల్లో కూడా పోటీలు ఏర్పాటు చేయబడుతున్నాయి. ఆటల పోటీలే విశ్వవ్యాప్తంగా ఉంటున్న సంగతి అందరికి తెలుసు. ఆటల్లో చూపినంత ఉత్సాహం విద్యలో కానరాలేదని కూడా అనుకోవచ్చు. విద్య విషయంలో కూడా ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి.

ఏ పోటీ అయినా అసూయకూ, విరోధానికీ చాలా దూరంగా ఉండాలి. అప్పుడే అవి తగిన స్పర్ధలని అనిపించుకుంటాయి. విద్యాభివృద్ధికి, శరీర సౌష్ఠవానికి ఉద్దేశించిన పోటీలను యువకులు ఉపేక్షించకూడదు. వాటి వల్ల అన్నివిధాలా మేలు కలుగుతుంది.

—బులుసు వేంకట రమణయ్య

"క్షమించండి, ప్రొఫెసర్? మిమ్మల్ని ఈ స్థితిలో వదలి వెళ్లలేను. వెళ్లను." అంటూ జితేంద్ర నుదుట మీద చేయి పెట్టింది. తల పెట్టి పోతున్నట్లు నరాలు ఆడుతున్నాయి.

"యామినీ! నాలో ఏదో విపరీతశక్తి ప్రకోపించింది. ఉధృత ప్రవాహంలో కొట్టుకు పోతున్నాను. సృష్టి రహస్యాల సుడి గుండంలో గిర్రున తిరుగుతున్నాను అదుపు తప్పిన అల నన్ను ముంచేస్తూ వుంది"

* * * * *

"మేడమ్! గుడ్‌మార్నింగ్" పద్మిని ఎదురుగా కుర్చీలో కూర్చుంటూ నవ్వింది. యామిని వ్రాస్తున్న కలం ఆపి పద్మినిని చూసింది.

"ఏమిటంత ఆనందం?" అడిగింది.

పద్మిని యామిని కళ్లలోకి నిశితంగా చూసి తల వంచుకొన్నది.

"చెప్పనా మేడమ్!


"ఊ"

"మేడమ్, చాల ఆనందంగా వుంది. మరో జీవి యస్ పుట్టబోతున్నందుకు ఎంత సంతోషంగా వుందో చెప్పలేను." యామిని సిగ్గుపడింది. నెమ్మదిగా నవ్వింది.

"పద్మినీ! ప్రొఫెసర్‌తో జీవితం సాగించటం అసిధారావ్రతం లాంటిది. జీవశాస్త్ర సమగ్ర స్వరూప నిరూపణే అతని జీవితం. అందులో భాగంగా ఆయనకు దొరికిన ఒక స్పెసిమెన్ నేను!" యామిని బరువుగా నిట్టూర్చింది.

"పద్మినీ! జగద్గురు శంకరాచార్య పరకాయ ప్రవేశంతో జీవితానుభవాలను తెలిసికొన్నట్లు కథ వుంది. ప్రొఫెసర్ జితేంద్ర అనుభవం కూడా అలాంటిదే. విజ్ఞాన శాస్త్ర పద్ధతిని అధిగమించె భావన ఏదో జితేంద్రను తలమునకలు చేస్తూ వుంది. చెలియలి కట్టను దాటే అల". □

గెలవండి! రూ. 20,000/-ల విలువైన బహుమతులు!



కలువబాల చందాదారులకు లక్కీడిప్: ఆగష్టు 1 నుండి నవంబరు 1 వరకు.

మొదటి బహుమతి
★ ఒక కలర్ టి.వి.

రెండవ బహుమతులు
★★ రెండు బ్లాక్ అండ్ వైట్ టి.వి.లు

మూడవ బహుమతులు
★★★ మూడు ''కిచెన్ మెషిన్''లు (మిక్సర్‌లు)

నాలుగవ బహుమతులు
★★★★ నాలుగు ''లేడీస్ రిస్ట్ వాచీ''లు

రు. 60లు చందా కట్టగానే అందమైన 'కలువబాల' పత్రిక నెలకి రెండుసార్లు మీ యింటికి అందుతుంది. అదిగాక మీరీ క్రింది బహుమతులు గెలుచుకోవచ్చు. "చిరుకానుక" తప్పకుండా అందరికీ వుంటుంది.

మీరేం చెయ్యాలి? చేయవలసిందల్లా "కలువబాల"కు ఏడాది "చందాదారులుగా" చేరడమే! కాకపోతే మీ 'చందా' సైకంతో పాటు యిక్కడ యిచ్చిన కూపన్ పూర్తి చేసి పంపాలి!

అంతేకాదు ఈ బహుమతి పథకంలో పాల్గొన్న చందాదారులందరికి కలువబాల నుంచి ఒక "చిరుకానుక" కాలక్రమంలో అందుతుంది.

కలువబాల
నవ వనితా పక్షపత్రిక

కలువబాల లక్కీడిప్ చందాదారులకు నిబంధనలు సూచనలు.

1. చందా పైకము రు. 60లు మనియార్డరు ద్వారా గాని, డిమాండు డ్రాఫ్టు ద్వారా గాని పంపవచ్చును.
2. ఎమ్.ఒ.లు పంపేవారు వారి కూపన్‌తో పాటు, ఎమ్.ఒ. పంపిన తేదీ తెలుపుతూ, దాని రశీదు జతచేసి మరీ కూపన్ పంపాలి. లేదా డి.డి.ని కూపన్‌తో జతచేయాలి.
3. చందా భారత దేశంలో వున్న వారెవరైనా కట్టవచ్చును.
4. చందా పైకము నేరుగా విజయవాడ, ఆంధ్రపత్రిక కార్యాలయంలో కూడా కట్టవచ్చును.
5. ఎమ్.ఒ.లు, డి.డి.లు వ్యక్తుల పేర పంపించకూడదు.
6. కూపన్‌లు రిజిష్టర్డు పోస్టులో పంపరాదు. లక్కీడిప్ గడువు పూర్తి అయిన తర్వాత యిందులో పాల్గొన్న చందాదారులకు చీట్లుతీసి, పైన తెలిపిన బహుమతులను ప్రకటించుతాము. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు.
7. కూపన్‌మీద, మనియార్డరు కూపన్ మీదా కూడా పంపేవారి పేరు, చిరునామా స్పష్టంగా, పూర్తిగా వ్రాయాలి. వారు ఇదివరకే చందాదారులైతే కూడా, వారి స్నేహితులెవరికైనా, "కలువబాల" చందాను బహుమతిగా కట్టవచ్చును. డి.డి.లు "ఆంధ్రపత్రిక- విజయవాడ-3" పేర తీసుకొని పంపించాలి.

--------- కత్తిరించాలి ---------



నిజమయితే ✓
కాక పోతే X
అని గుర్తు పెట్టాలి

ఆంధ్రపత్రిక బొంబాయి నుంచి వెలువడుతూ వుండేది. ( )

దినపత్రిక కన్నా వారపత్రిక ముందే పుట్టింది. ( )

"భారతి" సాహితీప్రియుల పక్ష పత్రిక ( )

బాలరంజని పిల్లల పత్రిక ఆంధ్రపత్రిక ప్రచురణ ( )

కలువబాల చందాదారుల 'లక్కీడిప్' చందా కట్టిన వారి పూర్తి పేరు :..............................

....

చిరునామా :..............................

....

....

ఎమ్.ఓ. పంపిన తేదీ: ....


లేదా

డి. డి. జత చేయడమైనది.

8. "లక్కీడిప్" 1-11-1986 లేదా ఆ లోపల కట్టే చందాలకి మాత్రమే వర్తిస్తుంది.
కూపన్‌లు, చందాలు పంపవలసిన చిరునామా :
కలువబాల, కేరాఫ్; ఆంధ్రపత్రిక, గాంధీనగరం, విజయవాడ-3కి పంపాలి.

9. ఈ పథకంలో పాల్గొనే వారికి స్థానిక ఏజెంట్ ద్వారా పత్రిక సప్లయి చేస్తాము.
గమనిక : ఏజెంట్ లేనిచోట పోస్టులో పంపిస్తాము.

10. ఆంధ్రపత్రిక సంస్థలోని ఉద్యోగులు, వారి బంధువులు ఈ లక్కీ డిప్‌లో పాల్గొనరాదు.



సీరియల్

జీవితం చేజారిందా?

కాకాని కమల

(గత సంచిక తరువాయి)

ఆ మర్నాడు.....

సాయంత్రం ఆరు గంటలు కావస్తోంది.

దీపాలు వెలిగించేవేళ....

ప్రభాకర్ పిల్లలతో ట్రైన్ దిగి ప్లాట్‌ఫారం మీద అడుగు పెట్టగానే డా. ఆనంద్ ఎదురుగా వచ్చాడు.

"నాని" మరణ వార్త ఆనంద్ నోటివెంట వినగానే తలమీద పిడుగు-పడినట్లు అదిరి పడ్డాడు ప్రభాకర్.

ఒక్క క్షణం వూపిరి ఆగి తిరిగి రెట్టింపు వేగంతో కొట్టుకోసాగింది.

తనుగాని పొరపాట్న వినలేదుకదా?

"........" ఆనంద్ విచారంగా తల ప్రక్కకి తిప్పుకున్నాడు.

ప్రభాకర్ మెదడు స్తంభించిపోయింది.

"ఏమిటి? నాని..... చనిపోయ్యాడా? అసలు...... ఇదెలా సంభవం?"

ప్రభాకర్ గుండె చల్లగా అయ్యింది.

అతని కళ్లల్లో గిర్రున నీళ్ళు తిరిగాయ్.

మనసు ఉద్వేగంతో కొట్టుకొంది.

*　　　*　　　*　　　*　　　*

కారు నెమ్మదిగా సిటీ వైపు పోతూంది.

ప్రభాకర్ కళ్ళు మూసుకుని అలసటగా సీటు వెనక్కి తలవాల్చుకుని కూర్చున్నాడు.

ఎదురు ప్రశ్నలు వేసే శక్తి కూడాలేనివాడిలా నిశ్శబ్దంగా ఆనంద్ చెప్తున్నది వింటున్నాడు.

....

నానికి అస్వస్థతగా వుండటం తనకి తెలుసు. సుబ్బులు వైద్యం, గ్రైప్‌వాటర్ పట్టటం అన్ని చూశాడు.

ఏదో మామ్మూలు జలుబే కదా అనుకున్నాడు. అంతేగాని..... ఇంత జరుగుతుందని అనుకోలేదు.

భార్యాభర్తల మధ్య ఎన్నో గొడవలువస్తూ వుంటాయి. సమసి పోతూ వుంటాయి.

అలాగే సీత, ప్రెగ్నెంట్, అని తెలియగానే తను కూడా ఏదో అయిష్టం ప్రదర్శించి నోరుజారి మాట తూలాడేమో?

కాని ఆ తరువాత ఆ విషయంలో తనేమి ఆమె మనసు నొప్పించలేదే?

నర్సింగ్‌హోమ్‌లో చేర్పించి మంచి ట్రీట్‌మెంట్ ఇప్పించాడు. డెలివరికి బాగా సౌకర్యం చేశాడు.

అయినా సీత తనతో మనసు విప్పి మాట్లాడలేదు.

ఒక్కసారి కూడా "నాని"ని ఎత్తుకొని తనకి చూపించలేదు.

"పేరేం పెడదాం? బాబెలా వున్నాడు?" అని అడగలేదు.

అందుకే ఆమె మొండితనం చూసి తనకి కోపం వచ్చింది. తనవల్ల తప్పు జరిగింది. నిజమే. కాని ఆమెకి క్షమాపణ చెప్పుకొని తనకిగా తను నానిని ఎత్తుకొందుకు "అహం" అడ్డువచ్చింది. అంతే-

.... ఇద్దరూ ఈ ఐదునెల్లుగా ఒక విధమైన పంతంతో గడిపారు. చిత్రంగా ఇద్దరి మధ్య "కమ్యూనికేషన్‌గేప్" ఏర్పడింది.

..... కాని నిజానికి తనకి ఆ పసివాడంటే వీసం ఎత్తు కూడా ద్వేషంలేదు. సరికదా తన రక్తాన్ని పంచుకొని ముమ్మూర్తులా తన పోలికలతో వున్న ఆ చిన్నారి అంటే ఎంతో మమకారం.

ఎన్నిసార్లు సీత లేకుండా చూసి తను వాడ్ని ముద్దాడలేదు?

అంతే కాదు.

"విల్లు" మార్పించాలని కూడా అనుకున్నాడు.

కాని.....

ఇవన్ని సీతకి తెలియవు.

ఇప్పుడు చెప్పినా నమ్మదు.

నానిపై ప్రేమని ఆమె వ్యక్తం చేసుకొంది. తను అంతరాంతరాలలో అణగ ద్రొక్కుకున్నాడు. అంతే! తేడా...

కాని ఇవన్ని చెప్పి సీతని ఎలా నమ్మించ గలడు?

అందుకే నానికి అంత సీరియస్ అయితే తనకి తెలియ చెయ్యటానికి ఇష్టపడలేదు ఆమె.

తను ఎప్పుడో..... ఆవేశంలో.... అహంకారంతో నోరుజారిన దానికి ఇంత పెద్దశిక్ష...... జీవితాంతం.... పశ్చాత్తాపంతో కుమిలి పోయేటంతటి శిక్ష

జరిగిన కథ:–22. పచ్చగా, బొద్దుగా ఉండే నానంటే ప్రభాకర్‌కి అప్పుడప్పుడూ అనురాగంతో హృదయం పులకరించేది. సీతంటే కూడా అతనికి అనురాగమే కానీ అదంత అతని మనసుకే పరిమితం. తమ కుమారుని పెళ్ళికి పిలవడానికి ప్రభాకర్ మొదటి భార్యతల్లి, తండ్రి తమ రెండవ కూతురితో కూడా ప్రభాకర్ ఇంటికి వచ్చి వెళ్లారు. ప్రభాకర్‌కి మామగారు, అత్తగారు వచ్చి వెళ్ళినప్పటినుంచి మరి మరి సంధ్య జ్ఞాపకం వస్తోంది. ప్రభాకర్ పిల్లల్ని తీసుకుని బావమరిది పెళ్ళికి వెళ్లాడు. నానికి జ్వరం వస్తే డాక్టర్ ఆనంద్ చూసి మందిచ్చి వెళ్లాడు. నానికి జ్వరం తగ్గినట్లే తగ్గి మర్నాడు తెల్లవారేసరికి హైటెంపరేచర్ వచ్చేసింది. నాని మరణంతో సీత మనసు బండబారి పోయింది. ప్రభాకర్, పిల్లలు ఇంకా ఊర్నించి రాలేదు.

విధిస్తుందని అనుకోలేదు.

కాని–

ఇప్పుడు ఎంత వగచి ఏమి లాభం?

తమ ఇద్దరి మూర్ఖత్వానికి నాని "బలి" అయిపొయ్యాడు!

ఇప్పుడు తను సీత మొఖం ఎలా చూడగలడు?

"కీచ్......" మన్న శబ్దంతో కారు ఆగింది.

ఇల్లు వచ్చేసింది.

మంజు, హరిబాబు బ్యాక్‌సీట్లో ప్రయాణపు బడలికతో నిద్రపోతూన్నారు.

"ప్రభూ! నువ్వు లోపలికి వెళ్ళు.... నేను మెల్లిగా వీళ్ళని తీసుకు వస్తాలే....." అన్నాడు ఆనంద్.

ప్రభాకర్ ఒక్కడే కారు దిగాడు.

మంజుకి నాని అంటే తగని ప్రేమ. హరిబాబుకి కూడా నాని మంచి స్నేహితుడు అయిపొయ్యాడు.

ప్రయాణంలో అంత వాళ్ళిద్దరూ నాని గురించే తెగ ముచ్చటు్ల చెప్పారు.

ఈ పరిస్థితిలో ఇంటికి రాగానే వాడు కనిపించక పోతే తల్లడిల్లుతారు. కాగా నాని చనిపొయ్యాడని సీత ఏడవటం ఆ చిన్న లేత గుండెల్ని మానసికంగా క్రుంగదియ్యవచ్చు.

అందుకే పిల్లల్ని ఆనంద్‌కి వదిలి తను ఒక్కడూ కారు దిగాడు.

ఇంట్లోకి అడుగు పెడుతుంటే ప్రభాకర్ గుండె కొద్దిగా వెరపుతో వెనక్కి లాగింది.

అతి కష్టంతో అడుగు ముందుకి వేశాడు.

వర్షించని మేఘంలా అతని హృదయం క్షణక్షణానికి భారం అవుతూంది.

పశ్చాత్తాపంతో మనసు దగ్ధం అవుతూంది.....

సీతకి తన మొఖం ఎలా చూపటం? నాని అంటే తనకి ఏ విధమైన ద్వేషం లేదని, వున్నదంతా ప్రేమేనని తను ఇప్పుడు నిజం చెప్పినా ఆమె నమ్మదు. మంజు హరిలతో పాటు నానిక్కూడా తన ఆస్థిలో సమాన వాటా ఇవ్వాలని తను వాడు పుట్టిన మరుక్షణమే నిర్ణయించుకున్న సంగతి కూడా ఆమెకి తెలియదు. ముందు ముందు చెప్పినా అర్థం చేసుకోదు.

సీత.... తనకిగా తను "నాని"ని ఎత్తుకోమని అందించిననాడు ఆ విషయం చెప్పాలని నిర్ణయించుకున్నాడు.

ఆమెని ఆనందంతో వుక్కిరి బిక్కిరి చెయ్యాలి అనుకున్నాడు.

కాని.... ఇంతలో ఇలా ఘోరం జరుగుతుంది అనుకున్నాడా?

తన సంధ్య చచ్చిపోతుందని కూడా తను ఎన్నడూ అనుకోలేదు.

అలాగే నాని గురించి అనుకోలేదు.

కాని–

ఇప్పుడు జరిగింది ఏమిటి?

సీతకి తన మొఖం ఎలా చూపటం?

ఆమెతో తను ఏమి మాట్లాడ గలడు?

బాణం దెబ్బ తిన్న పావురంలా హృదయం గుబులుగా మూల్గుతుంటే దిగులుగా లోపలికి వచ్చాడు. గత ఐదు నెల్లుగా గడపలో కాలు పెట్టగానే నాని లేత గొంతు వినిపించడం అలవాటు అయిపోయింది.

పిల్లల అల్లరితో ఇల్లు నిత్యకల్యాణంగా తో చేది....

కాని ఇప్పుడు ఆ ఇల్లే బిక్కు బిక్కు మంటూంది.

దీపాల వేళ అయినా ఇంకా ఎవ్వరూ దీపం వెలిగించ లేదు.

ఇల్లంతా మసక వెలుతురు.

సంజె చీకట్లు ముసురు కుంటున్నాయి.

సరిగ్గా నిన్న సాయంత్రం ఈ సమయంలోనే నాని చిన్నారి దేహం ఊరు చివరికి తరలి పోయింది.

ఇల్లంతా నిశ్శబ్దంగా ఒక విధమైన శ్మశాన వైరాగ్యంతో నిండి వుంది.

ప్రభాకర్ నెమ్మదిగా అడుగులో అడుగు వేస్తూ ముందు గది, హాలు దాటి వంట గది వైపుగా లోపలికి వచ్చాడు.

నానిని రోజూ అలవాటుగా చాప వేసి పడుకో బెట్టే చోట....

వంటగది ముందు.... వసారాలో ....

సీత గోడకి ఆనుకుని.... మోకాళ్ళ మీద తల దించుకుని నిశ్శబ్దంగా కూర్చుని వుంది.

ఆమె ప్రక్కనే చిన్న మట్టి ప్రమిదలో "దీపం" వెలుగుతూంది.

చుట్టూరా కాస్త మేర అలికి ముగ్గు పెట్టారు.

సీతకి కాస్త దూరంలో సుబ్బులు, సుభద్రమ్మ దిగులుగా కూర్చుని వున్నారు.

సుబ్బులు చేతులు తిప్పుతూ ఏదో చెపుతూంది.

సుభద్రమ్మ వింటూంది. ఆవిడ అప్పుడే బస్సు దిగింది.

నెమ్మదిగా లోపలికి వచ్చిన ప్రభాకర్‌ని చూస్తూనే ఆ ఇద్దరూ చప్పున లేచి నిల్చున్నారు.

తరువాత గబగబా పెరట్లోకి వెళ్ళి పొయ్యారు.

ప్రభాకర్ చిన్నగా నిట్టూర్చాడు.

శక్తినంత కూడ గట్టుకున్నట్లు నెమ్మదిగా సీత వైపు అడుగులు వేసి చప్పున ఆమె ముందు కూలబడి గభాల్న రెండు చేతుల్తో ఆమెని పొదివి పట్టుకున్నాడు!

శోకతప్త అయిన సీత హఠాత్తుగా తనని చుట్టుకున్న భర్త చేతుల్ని చూసి కించిత్ ఆశ్చర్యపడినా మరు నిముషం తిరిగి యథాస్థితికి వచ్చింది.

కళ్ళ నుంచి ధారగా నీరు జారుతుంటే భర్త చేతుల మధ్య అలాగే వుండి పోయింది.

....

"సీతా!....

నాకెందుకింత శిక్ష విధించావ్?

ఆ పసివాడంటే నాకేం ద్వేషం వుందని?

వాడు మాత్రం నా బిడ్డ కాడా?

వాడు పుట్టక ముందు ద్వేషించిన మాట వాస్తవమే!

కాని వాడు పుట్టాక వాడి పసిడి ప్రాయాన్ని వాడి ముద్దుల రూపాన్ని ఎంత ప్రేమించానో నీకెలా చెప్పను?

అహంకారంతో ప్రవర్తించాను. నిజమే. కాని అంతమాత్రం చేత మరి



ప్రేమికుల "సెక్స్" గుట్టు విప్పే మొక్కలు!

మనకు మల్లే మొక్కలకి కూడా ప్రాణముంటుందని తెలిసినా వాటికి కూడా మనలాగే ఆలోచనలూ, అనుభూతులూ ఉంటాయని మాత్రం ఊహించలేము. ఇది మన ఊహకి అందని మాట వాస్తవమే కాని మొక్కలు కూడా మనుషుల్లాగా ఎన్నో విషయాల్లో ప్రవర్తిస్తాయని శాస్త్రవేత్తలు సాక్ష్యాధారాలతో సహా వెల్లడిస్తూనే ఉన్నారు. మొక్కలకు జ్ఞాపక శక్తి ఉంటుందనీ, గత స్మృతులను అవి నెమరువేసుకొంటాయనీ ఎన్నో పరిశీలనలు స్పష్టం చేస్తున్నాయి. కాగా ఇప్పుడు లయల్ వాట్సన్ అనే అమెరికన్ శాస్త్రవేత్త "ది రూట్స్ ఆఫ్ అవేర్‌నెస్" అనే వ్యాసంలో కొన్ని రకాల మొక్కలకు మనుషుల సెక్స్ జీవితాన్ని గురించి కూడా తెలుసుకునే సామర్థ్యం ఉంటుందని ప్రకటించారు. ఇది ఎంతైనా ఆశ్చర్యాన్ని కలిగించే అంశం!

ఫెర్న్ మొక్కలకు కొన్ని అతీత శక్తులు ఉన్నట్లు పోలెండ్‌లోని గ్రామీణ ప్రజలు అనుకొనే మాట పూర్తిగా అబద్ధం కాదేమోనని కూడా వాట్సన్ అనడం మరింత విస్మయాన్ని కలిగిస్తుంది. ఒక అమెరికన్ వృక్ష పరిశోధకుడు కొన్ని మొక్కలతో సంభాషణలు జరిపేవాడని ఇతడు చెబుతూ టెలిఫోన్ ద్వారా కూడా





(బొమ్మలు. న్యూసైంటిస్ట్ సౌజన్యంతో)

మొక్కలు బదులు చెప్పేవని ఆ పరిశోధకుడు స్పష్టంగా చెప్పినట్లు పేర్కొంటున్నాడు.

వాట్సన్ చెప్పిన అంశాలలో అతి ముఖ్యమైనది సెక్స్ జీవితాన్ని గురించి మొక్కలు నిర్దుష్టంగా తెలియ జెప్పగలవనే విషయం! వాట్సన్ చెబుతున్న అమెరికన్ పరిశోధకుడు ఆ మొక్కలకి పాలిగ్రాఫ్ మీటర్‌ని, రికార్డర్‌ని అమర్చి, "గర్ల్ ఫ్రెండ్"తో కూడి 100 కి. మీ. దూరంలో ఉన్న ఒక వసతి గృహంలో బస చేసాడట! ఒక వారం రోజులు ఆ అమ్మాయితో గడిపాక తిరిగి వచ్చిన ఆ పరిశోధకుడు రికార్డర్‌లో అచ్చుగుద్దినట్లు మొక్కలు చెప్పిన మాటలు విని గుక్క తిప్పుకోలేనంత ఆశ్చర్యంలో మునిగిపోయాడు!

ఆ పరిశోధకుడు గర్ల్‌ఫ్రెండ్‌తో ఎన్నిసార్లు జతకట్టింది, అతడు రతిక్రియలో ఎన్నిమార్లు తాదాత్మ్యస్థాయికి చేరుకొంది, చుంబనాది ప్రక్రియలు ఎన్ని పర్యాయాలు జరిపింది– ఆ మొక్కలు ప్రత్యక్షంగా చూచినట్లు చెప్పేసాయి. సెక్స్‌క్రియలో వచ్చే శబ్దాలను ఆధారంగా చేసుకొని మొక్కలు ఈ సంగతులను గ్రహించి ఉంటాయనే విషయం స్పష్టంగా తేలుతున్నా, అవి అంత చురుగ్గా, సునిశితంగా ఎలా ప్రవర్తించ గలుగుతాయో అనే అంశం మాత్రం ఇంకా సందేహంలో నే ఉంది.

గమ్మత్తుగా అనిపించే ఈ విషయాలు భవిష్యత్తులో ఎన్నో శాస్త్రీయ రహస్యాలను ఛేదించవచ్చు. పరిశోధనలకు ఆరంభమే కాని అంతం ఎక్కడ ఉంది?

– డా. గుమ్మనూరు రమేష్‌బాబు

జీవితం చేజారిందా

ఇంత శిక్ష విధించావా నాకు?

నేను నీ దృష్టిలో మరి ఇంత కసాయి వాడ్నా సీతా?

వాడు.... నాని.... చచ్చి.... పోతే.... కనీసం.... నాకు తెలియ పర్చటానికి కూడా నువ్వు ఇష్ట పడలేదంటే....

నీ దృష్టిలో నేను ఎంత హీనమో.... ఎంత దుర్మార్గుడినో.... ...."

ఇలాగే.... ఎంతో మనసు విప్పి.... తన హృదయావేదన్ని సీతకి చెప్పాలి అనుకున్నాడు ప్రభాకర్.

కాని –

దుఃఖంతో అతని గొంతు భారం అయ్యింది. గుండె గొంతుక లోకి వచ్చినట్లు అడ్డం పడింది. ఒక్క మాట కూడా మాట్లాడలేక పొయ్యాడు.

కాని....

"సీతా.... నన్ను.... నన్ను.... క్షమించగలవా?" అని మాత్రం అన్నాడు తనలో తను చిన్నగా గొణిగినట్లు.

సీత ఊఁ.... అనలేదు. ఆఁ.... అనలేదు.

నిశ్శబ్దంగా విని వూరుకుంది.

ఆమె కళ్ళనుంచి అశ్రువాహిని మాత్రం అలా జారుతూనే వుంది!

* * * *

మూడు రోజులు నిశ్శబ్దంగా గడచిపొయ్యాయి.

నాని పోయి మూడు రోజులు.

వాడి సందడి లేక ఇల్లంతా చిన్నబోయింది.

నాల్గవ రోజు ఉదయానే సీత పుట్టింటికి ప్రయాణం అయ్యింది.

సుభద్రమ్మ సామాను సర్ది పక్కన పెట్టింది.

మంజు, హరిబాబు బిక్కు బిక్కుమంటూ ఇంట్లో తిరుగుతున్నారు.

'నాని' కనిపించటం లేదనే తెల్సు. కాని వాడు చచ్చిపొయ్యాడని తెలియదు వాళ్ళకి.

అంత దుఃఖంలోనూ సీత వూరి నుంచి వచ్చిన పిల్లల్ని ప్రేమగా చేరదీసింది.

కాని కన్నీటి కడలిలా వున్న ఆమెని చూస్తూ మునుపటిలా పిల్లలే హుషారుగా వుండలేకపోతున్నారు.

ఏడ్చి ఏడ్చి ఎరుపెక్కిన కళ్ళతో శోకతప్తలా వున్న పిన్నిని చూస్తుంటే వాళ్ళలో ఒక విధమైన వెరపు ...

అందుకే సాధ్యమైనంత వరకు తండ్రి దగ్గరే తచ్చాడుతున్నారు.

ప్రభాకర్ కంపెనీకి వెళ్ళటంలేదు.

ఆనంద్ రెండు పూట్లా వచ్చి వెడుతున్నాడు.

ప్రభాకర్ దురుసు ప్రవర్తన్ని మెత్తగా మందలించి దివాట్లు వేద్దామని ఎంతగానో అనుకున్నాడు.

కాని "నాని" మరణానికి సిన్సియర్‌గ అతని ముఖంలో కనిపిస్తున్న బాధని చూసి పెదవి కదపలేకపొయ్యాడు.

మూడు రోజులు ఇట్టే గడిచిపొయ్యాయి.

సుభద్రమ్మ సర్దుడు, హడావుడ చూసి ముందు ఆవిడ ఒక్కర్తి వూరికి వెళ్ళిపోతుందేమో అనుకొన్నాడు.

కాని సీత కూడా వెళ్ళిపోతూందని తెల్సి హతాశుడయ్యాడు ప్రభాకర్.

సుభద్రమ్మకి 'నానికి సీరియస్' అని టెలిగ్రాం పంపాడు ఆనంద్. కాని ఆవిడకి గుమ్మంలోకి వచ్చాకనే మనమడు చనిపోయినట్లు తెలిసింది.

ఇంకొక గంటకి వెళ్ళిపోతారనగా సీత శోక దేవతలా తలదించుకొని ప్రభాకర్ గది ముందుకు వచ్చి నిలుచుని నెమ్మదిగా అంది.

"నేను మా వూరు వెళ్ళిపోతున్నాను" దిగ్భ్రాంతుడయ్యాడు ప్రభాకర్.

బాణం దెబ్బ తగిలిన పిట్టలా ఆక్రోశంగా అన్నాడు.

"సీతా!?"

ఆ పైన ఏం మాట్లాడాలో అతనికి తోచలేదు.

ఆమెని వెళ్ళవద్దనే సాహసం అతనిలో లేదు. (ఇంకా ఉంది)

తులసిమొక్క

తెన్నేటి నారాయణరావు

"గోవిందరావ్!"

"ఎస్. పి. గారు హూంకరించారు.

'సార్' అన్నాడు ఎస్. ఐ. గోవిందరావు.

"నీకు బుద్ధి లేదయ్యా", అన్నారు ఎస్. పి.గారు.

"యస్సర్" అన్నాడు.

"నిన్ను నమ్మిన నాకు అంతకంటే బుద్ధిలేదు"

దానికి యస్సర్ అన్నాడు గోవిందరావు.

"షెట్" ప్రతిదానికి తల ఊపడం కాదయ్యా కాస్త బుద్ధి ఉపయోగించి ఆలోచించవయ్యా? నీకు చెప్పింది యెంత చిన్నపని. అప్పాల్ ఒక జందెపుపోగువాణ్ని తీసుకు రాలేకపోతే ఎలాగయ్యా!

"ప్రయత్నించాం సార్ కాని ఎవడూ దొరకందే!

నే నేమన్నా బ్రహ్మడాన్ని తీసుకురమ్మన్నానా? అప్పాల్ బ్రాహ్మడు."..... అన్నారు.

"ఇంక యెదురుగుండా ఉంటే ఇలాగే కాల్చుకు తింటాడని "నే వెళ్ళి ట్రై చేస్తానుసార్" అన్నాడు.

సరే నన్నట్టుగా తలకాయ ఊపాడు ఎస్. పి.

అక్కణ్ణించి సరాసరి స్టేషనుకొచ్చాడు ఎస్. ఐ. గోవిందరావు. హేటుతీసి. టేబిల్‌మీద పడేసి 203, అన్నాడు. హెడ్ కానిస్టేబులు మురారి సెల్యూట్ చేసి ఎదురుకుండా నిలబడ్డాడు.

"చూడవయ్యా మన ఎస్. పి. మొగుడు ప్రాణం తీసేస్తున్నాడు. బ్రాహ్మడో అని దుంప తెంపుతున్నాడు. పోనీ ఎవణ్ణో ఒకణ్ణి తీసుకెళ్ళి చూపెడితే వాడికి బ్రహ్మ తేజస్సు లేదంటాడు. రేపు వాళ్ళనాన్నగారి తద్దినం మనకింకా కేవలం 24 గం. వ్యవధి ఉంది. ఈలోపల ఎవణ్ణో ఒకణ్ణి పట్టుకురావాలి లేకపోతే మనకి కష్టాలు తప్పవు. అసలు గోహత్య, బ్రహ్మహత్య చేస్తేకాని పోలీసుద్యోగులం కామయ్యా."

"అవునండి" అన్నాడు మురారి.

గయ్యిమన్నాడు ఎస్. ఐ. ఇదొకటి మాత్రం అంటం తెలుసు. నాకు పిచ్చెక్కిస్తున్నారయ్యా. ఇవాళ్టి షెడ్యూలు ఏంటి అని ఎదురుకుండా డ్యూటీ షీట్ తీసేడు. నిన్న బ్రోతల్ హవుస్‌లో అరెస్టు అయిన వాళ్ళందరి మీద చార్జిషీట్లు తయారుచేసి వాళ్ళని కోర్టుకి పంపడం ఒక గంట కూచుని వాళ్ళందరిమీదా చార్జిషీట్లు తయారు చేసాడు.

ఇంతలో మీర్‌కాసం ఒచ్చాడు. అతను కొత్తగా హైద్రాబాద్ నుంచి ట్రాన్స్‌ఫర్ అయివచ్చాడు ఎస్. ఐ.కి సెల్యూట్ చేసి ఎదురుకుండా నిలబడ్డాడు.

ఎస్. ఐ. తలెత్తి కాసింని చూసి "అలా తాటి చెట్టులా నిలబడక పోతే మనందరి మొహానా కాస్త కాఫీ తగ లెయ్యమని అహోటలు వాడికి కబురు చెయ్యకూడదూ!" అన్నాడు.

కాసింకి కాఫీ అనే మాట బుర్రకెక్కి హోటలుకి పరిగెత్తేడు.

203 అన్నాడు ఎస్. ఐ.

'సర్' అంటూ వచ్చాడు.

ఇదిగోనయ్యా అందరి మీదా చార్జిషీట్లు రాసేసేను. కాఫీ లొచ్చేయి. కాఫీ తాగి కొంచెం చల్లబడ్డాడు ఎస్. ఐ.

ఇంతలోపల పోలీసులు. రాత్రి అరెస్టయిన దగాపడ్డ చెల్లెళ్ళని వేను ఎక్కిస్తున్నారు. ఇంకో ఇద్దరు పి. సిలు వచ్చి ఎస్. ఐ. గార్కి సాల్యూట్ చేసి వెళ్ళిపోయారు. ఇంకేమి పనిలేదు కనుక ఎస్. ఐ. గారు వెళ్ళి పోయారు. మురారి కాసిమ్ మిగిలారు స్టేషన్లో. వేను బయల్దేరే ముందు కాసిమ్ కూడా వస్తానని చెప్పి డ్రయివరు పక్కన కూచున్నాడు. మురారి బల్ల మీద కూలబడ్డాడు. నిస్తాణగా. ఇందాకా ఎస్. ఐ. గారు అన్నమాట చెవుల్లో గింగురు మంటోంది. గోహత్య, బ్రహ్మహత్య చేస్తే కాని పోలీసు అవడని. ముమ్మాటికి నిజం అనుకున్నాడు. వేను పోలీసుల తరతరాల పాపాల్ని పరిహసిస్తున్నట్టు చప్పుడు చేసుకుంటూ తిరుగుతోంది. ఒళ్ళు మండి మురారి తన అక్కసునంతా దాని మీద తీర్చుకున్నాడు. బ్రాహ్మణ్ణి తీసుకురావడం తన నెత్తి మీద పెట్టాడు. ఎలాగా అనేది బొత్తిగా అర్థం కావడం లేదు గుళ్ళ దగ్గిర బ్రాహ్మల్ని తీసుకురావద్దని ఎస్. పి. గారు స్పష్టంగా చెప్పారు. దానిక్కారణం రాత్రి జరిగిన తిరణాల.

వ్యభిచారాన్ని చట్టబద్ధం చెయ్యమని ఎంతమంది మొత్తుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోదు. ఆంక్షలు పెట్టినంత మాత్రాన జరిగేది ఆగదు. ఇది పోలీసులకి ఒక విధంగా ప్రాణసంకటంగా పరిణమించింది. రాత్రిళ్ళు కొంపల మీద పడి వాళ్ళందర్ని పట్టుకు రావడం . వాళ్ళంతా ఫైను కట్టి మళ్ళీ మామూలుగా బజార్న పడ్డం దీనివల్ల రాత్రిళ్ళు నిద్దర్లు లేక ప్రాణం విసిగి పోతోంది. అందరికి ఒక విధంగా దీన్నాపాలని చూడ్డం చిల్లు కుండలో నీళ్ళు పొయ్యడం లాంటిదని గోవిందరావు దగ్గర నుంచి ప్రధాని దాకా అందరికి తెల్సు అయినా ఏం పట్టించుకోరు అదంతే.

ఇక విషయానికొస్తే రాత్రి రైడింగ్‌లో పినాక పాణి శాస్త్రి గారు (పి. పా. శా.) గారు తమ కామ పిపాస తీర్చుకోటానికి కంపెనీ కొచ్చి, అందరు దొరికినట్టే దొరికి పోయారు. వారు ఆహితాగ్నులని, నిత్య పూజా దురంధరులనీ, సద్బ్రాహ్మలని డి. ఎస్. పి. గార్కి అపరిమితమైన నమ్మకం, మొక్క వోని విశ్వాసం వూను. పి. పా. శా. గారి దగ్గిర ఇటువంటి అడుగు మాడిన బుద్ధి ఉంటుందని ఎవరూ ఊహించలేరు. శాస్త్రిగారు సరాసరి ఎస్. పి. గారి ముందుకి తీసుకు రాబడ్డారు. గోవిందరావు విషయం చాలా ఉత్సాహంగా విశదీకరించాడు.

ఎస్. పి. గారి కులాభిమానం మీద దెబ్బకొట్టానని బొల్డు గర్వపడి పోయాడు. అద్దదే ఇప్పుడు కొంప ముంచింది ఆవూళ్ళో ఉన్న బ్రాహ్మల్లో మంత్రం బాగా చెప్పగల వారు పి పా. శా. గారు ఒక్కరే మరి. అటువంటి ఆయన ఇలా వ్యభిచరిస్తూ పట్టు బడ్డారు. అటువంటి వాడి చేత తద్దినం పెట్టిస్తే పితృ దేవతలు ప్రేతాత్మలై ఇంట్లో కథాకళి చేస్తారేమోనని ఎస్. పి. గార్కి మథన పట్టుకుంది. ఆయనప్పుడే నిర్ణయించుకున్నారు ఇక ఈ ఊళ్ళో ఎవడ్ని అందులో బ్రాహ్మల్ని నమ్మకూడదని.

మురారికి వలవలా ఏడవాలనిపిస్తోంది. జరిగింది తన ప్రాణం మీదకి ఇలావచ్చి పడ్డందుకు. ఈ డిపార్టుమెంటులో చేరడం కన్నా తట్టలు మోసే పని బెస్ట్. వచ్చిన బాధేమిటంటే పని ఒకడి నెత్తిమీద నుండి మరొడి నెత్తి మీదకి బదలాయించ పడుతుంది. అది ఐ. జి. దగ్గర నుంచి బయలుదేరి దిగి దిగి కానిస్టేబుల్ నెత్తి మీదకి వస్తుంది. డిపార్టుమెంట్ పనులే కాక ఆఫీసర్ల పర్సనల్ పన్లు మొత్తం వీధి చెత్తంతా మున్సిపాలిటీ బండెక్కినట్టు తన లాంటి వాళ్ళ నెత్తిమీద పడుతూ ఉంటయ్. ఇప్పుడు మంత్రం తెలిసిన వాళ్ళని, మంచి బ్రాహ్మల్ని వెతికి పట్టుకోవాలి. వాళ్ళు ఈ ఊరువాళ్ళు కాకూడదు. మీర్‌కాసం సిగరెట్ కాల్చుకుంటూ వచ్చిన వాడల్లా మురార్ని చూసి సిగరెట్ పారేసి సెల్యూట్ కొట్టాడు. దాన్ని స్వీకరించి మురారి కాసింని ఎర్రగా చూసాడు

అది చూసి కాసం "ఇంటికిపోయి భోంచేసి వస్తున్నా సాబ్" అన్నాడు సంజాయిషీగా. ఇంకా కోపంగా చూసాడు మురారి.

కాసిం కాస్త ఖంగారు పడ్డాడు. ఈ దేశంలో భోంచెయ్యడం కూడా తప్పే! ఏమో ఈ సబార్డినేషన్ వలయంలో ప్రతిదీ తప్పేనేమో సరే చూద్దాం" మహ అయితే నాలుగు తిడతాడు ఇంకా కోపం ఉంటే సిన్మాహాలు దగ్గిర మేట్నీ డ్యూటీ వేయిస్తాడు అతనావిధంగా ఆలోచిస్తుండగానే లోపల లోపల.

స్టేషన్లోకి ఇద్దరు వ్యక్తులు ప్రవేశించారు. ఇద్దరు కాబోయే రాజకీయ నాయకుల్లా ఉన్నారు. వాళ్ళిద్దర్నీ చూసి మురారి.

"ఏరా పిక్‌పాకెట్ నా కొడకల్లారా! సరాసరి స్టేషన్లోకి జొరబడుతున్నారు ఎవుకలు ఇరుస్తాను' అన్నాడు. దొరలు దొంగల్ని తిడతారు. దొంగలు దొరల్ని కొంటారు అందులో పోలీసు దొరల్ని మరి తెలిగ్గా కొనొచ్చు ఈ దేశంలో మురారి చాలా చల్లా

బడ్డాడు. కాసేపటికి దొంగలు దొరలుగా మార్చబడ్డారు.

"ఆ(..... ఉలే ఆశీర్వాదం. ఇయ్యాళేంట్రా పెద్ద గిరాకీయా జేబులు మరి బరువుగా ఉన్నాయి. నా(ఘాళ్ళారా మీ పని సుకంరా మీకే బాదర బంది లేదు. హాయిగా కన్నం వేస్తారు. కాపాడ్డానికి మేమున్నాం." అన్నాడు మురారి: కాసిం నిరాకార, నిర్వికార, పరబ్రహ్మ లాగా చూస్తూండి పోయాడు. అతనికి పోలీసు సాంప్రదాయాలు ఇప్పుడిప్పుడే వంట బడుతున్నాయ్. ఆశీర్వాదం అనే దొంగ"తప్పు తప్పు" దొర, మురార్కి ఈ రకంగా విన్న వించాడు. "హెడ్ గారు. ఇయ్యాళ సొమ్ము కోసం శానా కష్టపడ్డావండి. సివరికి ఎట్టా అయితే ఈ సొమ్ము దొరకపుచ్చుకున్నావండి అళ్ళిద్దరున్నారండి!ఇద్దరూ బాగా బారుండారు! నాయాల్ది దొరికుంటి మమ్మల్ని పుడ్బాలు అడునండి! మాయెనకమాల పరిగెత్తు కొచ్చారండి! మమ్మల్నట్టుకోడం మీవల్లేకాదు!ఇంక అళ్ళొల్లు ఏవౌొద్దండి.?

అదేదో పెద్ద విట్టయినట్టు మురారి పగలబడి నవ్వాడు. కాసిం నోరు తెరచుకుని చూస్తూండిపోయాడు. మురారి విలాసంగా లేచి టోపీ పెట్టుకుని "కాసిం నువ్వుండవయ్యా భోచేంసావ్గా! దొరగారొచ్చాక నీకు డ్యూటీ వేస్తారు. మనమెల్లి భోంచేస్తాం" అని బయటికి నడిచాడు. అతని పోలీసు బూట్లు "అవ్వా" "అవ్వా" అంటున్నాయ్. నడిచే స్పీడ్బట్టి 'సిగ్గు', 'సిగ్గు' అనికూడా అంటయ్ దొంగగార్లు దొరగార్ని అనుసరించారు. పోలీసు గడియారం ఠంగ్– ఠంగ్న పన్నెండు కొట్టింది. అదొక్కటే ఆ డిపార్ట్మెంట్లో తన విధి తను సక్రమంగా నిర్వర్తిస్తోంది. కాసిం నెమ్మదిగా కూచుని అలాగే నిద్రకు జోగాడు. అతనికి నిద్దర్లో నాల్గు నిక్కాలు చేసుకున్నట్టు కలొచ్చింది. తన భార్యలు నలుగురూ ఐకమత్యంతో ఉన్నట్టు తనని యమ సుఖపెడుతున్నట్టు కలగంటున్నాడు.

'సార్.... సార్.... సార్.....' అని ఎవరో నిద్రలేపారు. కాసింకి విపరీతమైన కోపమొచ్చింది. తన బంగారవంటి కలను పాడు చేసినందుకు లేచి వాళ్ళని నానా బూతులు ఉర్దూలోను తెలుగులోను కలిపి తిట్టడం మొదలెట్టాడు. తనున్నది పోలీస్టేషనని ముఖ్యంగా చేస్తున్నది పోలీసుద్యోగం అన్న స్పృహ పోయింది. వచ్చిన వాళ్ళకి పాపం వాళ్ళు చేసిన తప్పేమిటో ఎంతమాత్రం అర్థం కావటంలేదు. కాసిం కేకలకి బయటున్న సెంట్రీ లిద్దరు పరిగెట్టుకొచ్చారు.

సెంట్రీల్ని చూడగానే మరి రౌద్రంగా "ఈ సువ్వర్ నా కొడుకుల్ని ముంగల బొక్కలొ తొయ్యంద్రి అన్నాడు. సెంట్రీలు వాళ్ళు చెపుతున్నది యేమాత్రం పట్టించుకోకుండా సెల్లోకితోసి చేతులు దులుపుకున్నారు. "నిరంజనం పోలీసుస్టేషన్ లోపలికి వెళ్ళడం పులిగుహలోకి వెళ్ళడం లాంటిదయ్యా అంటే విన్నావుగాదయ్యా." అన్నాడు శాస్త్రి పాపం నిరంజనానికి కళ్ళవెంబడి నీళ్ళొకటే తక్కువ.

సాయింకాలం నాలుగయ్యింది. నిరంజనం, శాస్త్రి, మధ్యాహ్నం భోంచెయ్యలేదు. అక్కడకి భోం చేద్దాం అని మరి మరీ చెప్పాడు శాస్త్రి. అయినా నిరంజనం వినలేదు. ముందు కంప్లెయింటు ఇద్దామన్నాడు. పోలీస్టేషన్లోకి వచ్చారు. అప్పట్నించి వాళ్ళకి అర్ధాష్టమ శని ప్రారంభం అయ్యింది. ఎస్. ఐ. స్టేషన్లోకి తమ మోటారుసైకిల్మీద ధీమాగా, దర్జాగా, దర్పంగా ప్రవేశించారు. బండిమీంచి దిగి దగ్గరున్న కాసింని పిలిచి బండికి స్టాండు వెయ్యమన్నాడు. కాసిం తన బానిస బాధ్యతని తు.చా. తప్పకుండా పూర్తి చేసాడు.



ఎస్. ఐ. గారు లోపలికి వెళ్ళేంత వరకూ చూసి జేబులోంచి సిగరెట్ పెట్టి తీసాడు. అగ్గిపెట్టి అయిపోయింది. తిట్టుకుంటూ సెల్దగ్గర కొచ్చి "రే(బద్మాష్, లోగ్జర అగ్గిపెట్టి ఇవ్వండి బే!" అన్నాడు. లోపలున్న ఒక చిరుగులగుడ్డల పిల్ల అగ్గిపెట్టి ఇచ్చింది. ఆ పిల్ల ఒంటిమీద నుంచి వచ్చే దుర్గంధం. శాస్త్రిగారి ముక్కు పుటాల్ని అదరకొట్టింది. ఉండబట్టలేక "శివ... శివా...." అనుకున్నాడు.

కాసిం అప్పుడు వాళ్ళిద్దర్ని చూసాడు. అతనికి లీలగా అంతా గుర్తుకొచ్చింది. తనే వాళ్ళిద్దరి ఈ స్థితికి కారణం అని అర్థం అయింది. కొంచెంసేపు అతన్ని మామూలు మనిషి పాపం అనుకున్నాడు. అంతలోనే పోలీసు నిద్దర్లేచి "ఏంబే మస్తు బుద్ధొచ్చినాది" అన్నాడు. వాళ్ళిద్దరూ అతనివంక అసహ్యంగా చూసారు. పోలీసుల్ని ఎవరైనా అసహ్యించుకుంటే అస్సలు భరించరు "ఏంద్రా మిర్రి చూస్తుండర్ సంపుతరా ఏం" అని గదిమాడు.

మురారి శుభ్రంగాతిని నిద్రపోయి వచ్చాడు. కాసింని సెల్ దగ్గర చూసి తనూ దగ్గరకొచ్చాడు సైకిల్స్టాండ్వేసి,

"ఏం కాసిమ్ దొమ్మరిదానో మొహబ్బతా...."

అంటూ నోరు తెరిచాడు. సెల్లో వున్న శాస్త్రిని, నిరంజనాన్ని చూసి అవాక్కయిపోయాడు. అతనికి గట్టిగా ఈల వెయ్యాలన్నంత ఆనందంగా ఉంది. వాళ్ళిద్దరు బ్రాహ్మలు, పిలకలున్నాయి. మెళ్ళో ఝంధ్యాలున్నయ్, నోట్లో మంత్రాలు తప్పకుండా ఉంటాయి. "మురారి మొత్తానికి నక్కని తొక్కావురా! నా కొడకా" అనుకున్నాడు మనసులో.

కాసిం తప్పుకోమన్నాడు. కాసిం వినమ్రంగా తప్పుకున్నాడు ఎవరయ్యా మీథు చూస్తే బ్రాహ్మల్లా ఉన్నారు ఈ దొమ్మరిదానో దొరికారా ఛీ.... ఛీ.... నాశన మయిపోయిందయ్యా దర్మం" వాళ్ళిద్దరూ నోరుతెరుచుకున్నారు. పోలీసుల ఆరోపణ చాతుర్యాన్ని చూసి. వాళ్ళ మనసులు

తులసి మొక్క

ఒక్కసారి భగ్గుమన్నయ్ క్రోధంతో.

ఈ లోపల మురారి లోపలకెళ్ళి గోవిందరావుకి సాల్యూట్ కొట్టి "సార్ పట్టేశాను పట్టేసాన్ ఎస్. ఐ. ఆపకపోతే మర్నాడు తెల్లవారిందాకా అలా పలవరిస్తూండేవాడే! ఎస్. ఐ. విషయం విన్నాడు. వాళ్ళిద్దర్నీ బయటికి తియ్యమన్నారు మురారి వాళ్ళిద్దర్నీ ఎస్ ఐ గారి ముందు నిలబెట్టాడు.

శాస్త్రి నిరంజనం ఇద్దరూ నిర్లిప్తంగా సూన్యంలోకి చూస్తూ నిలబడ్డారు. ఎస్. ఐ. గారు చిద్విలాసంగా సిగరెట్ వెలిగించి ఒకదమ్ము లాగి పొగవూతూ "ఏమయ్యా చేసేవి శివపూజలు దూరేది ఏవో... గుడిసెలూ అనట్టు ఇదేం బుద్ధయ్యా మీకు అం.... అని గదిమారు. శాస్త్రి మౌనంగా గాయత్రి జపం చేస్తున్నాడు.

నిరంజనం ఉండబట్టలేక నోరు విప్పాడు. "చూడండి ఎస్. ఐ.గారూ మాదివూరుకాదు; రైల్లో బాపట్ల పోతూంటే ఇద్దరు దొంగలు మా శాస్త్రిగారి చేతిసంచి కొట్టేసారు అందులోనే శాస్త్రిగారి ఇల్లమ్మిన బాపతు ఆరువేలున్నయి ఈ ఊళ్ళో దిగిపోయాము శాస్త్రిగారు వద్దంటున్నా వినకుండా పోలీసులకి రిపోర్టు ఇద్దామని వచ్చి ఇలా ఇరుక్కున్నాం ఏదో సొమ్ముపోయి శనీ బట్టి అంటే ఇదే కాబోలు."

అతని వాగ్ధాటికి ఎస్. ఐ. గారు విస్తుపోయారు. వాళ్ళు చెప్పిందాంట్లో ఆవగింజంతయినా అబద్ధంలేదని ఆయన పోలీసు మనసు చెపుతోంది అయినా నిజం, న్యాయం, ఇవన్నీ ఆయన ఎస్. ఐ. అయినప్పుడే సమాధి చెయ్యబడ్డాయ్.

'ఇదిగో చూడుబాబు నువ్వు రాజకీయాల్లో చేరితే బాగా పైకొస్తావు. హరికథ ఆపి నే చెప్పేది విను. ఇప్పుడు నేను మీ మీద కేసు పెట్టబోడంలేదు. ఇంతకు ముందు ఆ బుద్ధి తక్కువ పని చేసి రెండ్రోజులు మనశ్శాంతి లేకుండా చేసుకున్నాను. కనుక, మీరు చెప్పినట్టు వింటే మిమ్మల్ని ఒదిలేస్తాను" విస్మయంగా చూసాడు నిరంజనం. "అలా ఆశ్చర్యంగా చూడబోకు రేపు ఎస్. పి. గారింట్లో వాళ్ల నాన్నగారి తద్దినం ఆ తద్దినం నిర్విఘ్నంగా జరిగితే సింహాద్రి అప్పన్నకి తలనీలాలు ఇస్తానని మొక్కుకున్నాను. ఆ దేవుడివల్ల మీరొచ్చారు. శాస్త్రి మనసులోనే గాయత్రిదేవికి సాష్టాంగదండ ప్రమాణం చేసాడు.

"మురారి వాళ్ళకి తిండి తిప్పలూ చూడవయ్యా పాపం" అన్నారు

మురారి వాళ్ళిద్దర్నీ పక్కన హోటలుకి తీసుకుపోయి భోజనం పెట్టించి తీసుకొచ్చాడు. అప్పటికి సమయం ఏడుగంటలయ్యింది. వాళ్ళిద్దరూ మురార్ని బతిమాలారు తమని లాకప్‌లో పెట్టొద్దని "లాకప్ కాక పైస్టార్, ఒటలు రూము గావాసు" నడు నడు" అని గదమాయించాడు" మురారి.

తెల్లవారింది. రాత్రంతా శాస్త్రికి నిరంజనానికి నిద్రపట్టలేదు. దోమలు, లాకప్‌లో దొమ్మరిదాని పక్కన పడుకోవలసి వచ్చింది. అది మధ్యరాత్రి లేచి సెల్‌లోనే ఉచ్చపోసింది. ఛండాలమైన కంపు రోడ్ను మీద కార్లు, లారీల, చప్పుడు, హాయిగా ఇంట్లో ఫేన్లకింద భార్యల వెచ్చటి కౌగిళ్లలో నిద్రించవలసిన వాళ్ళు పాపం వాళ్ళ ఖర్మ ఇట్లా కాలింది. ఇద్దరికీ కళ్ళు నిప్పుల్లా తయారయాయ్. మురారి వాళ్ళని మొరటుగా నిద్రలేపాడు.

శాస్త్రిగారు "నాయనా నీ పేరేమిటి" అనడిగారు.

"మురారి "ఏం"

"ఊరికినే అడిగాను. కాని మనసులో అనుకున్నాను. "పరమ పవిత్రుడైన హరి పేరెట్టుకుని ఎన్ని ఘాతుకాలు చేస్తున్నార్రా మిమ్మల్ని తగలెయ్య" ఒక దిక్కుమాలిన పళ్లపొడి వాళ్ల మొహాన తగలేసాడు కాసిం.

మొహాలు కడుక్కున్నారు. ఈ లోపల మురారి కాఫీ టిఫెను పట్టు కొచ్చాడు. శాస్త్రి గారు వద్దన్నారు. మురారికి కోపం వచ్చింది.

"ఏం అలకా.....? లేక పోతే! పొగరా? అన్నాడు.

నిరంజనం విసుగ్గా ఇలా చెప్పాడు "అబ్దికం పెట్టించే వాళ్ళు ఏమి తినకూడదు. అందుకని శాస్త్రిగారు వద్దన్నారు కోప్పడకండి".

"అది ముందు చెప్పొచ్చు కదా!" అన్నాడు మురారి. ఎస్. ఐ. గారు వాళ్ళ టిఫెను కిచ్చిన డబ్బులు మిగిలేదే అని అతని బాధ. "సోదేదో అవనివ్వండి లోపల పెట్టి ఇరగ పొడుస్తా మిమ్మల్ని" అని వెళ్ళి పోయాడు. కాని అతనికి తెలియదు. అతని పాపాలు ఈ రోజుతో పండినయ్యని. పోలీస్ వేనొచ్చి ఆగింది. ఇద్దర్నీ అందులో ఎక్కమన్నాడు మురారి. శాస్త్రి గార్కి కళ్ళంబడి నీళ్ళొచ్చినయ్. ఆవేదన పట్ట లేక" బాబూ నీకెందుకయ్యా మామీద ఇంత ద్వేషం. వేనులో వద్దు. ఎరుగున్న వాళ్ళు చూస్తే బాగుండదు." అన్నారు.

లేకపోతే ఎస్. పి. కారు గావాలా? నిద్రమొహం నా కొడకల్లారా.... " తిట్టాడు ఇద్దరకి వేను యెక్కక తప్పలేదు అది సరాసరి పోయి ఎస్. పి. బంగళా ముందు ఆగింది. ఇద్దరూ దిగారు ఎస్. పి. గారు ఇద్దర్నీ గౌరవంగా ఇంట్లోకి తోడ్కొని పోయారు. గోవిందరావు విషయం రాత్రి ఫోన్ చేసి చెప్పాడు ఆయనకి, ఇద్దర్నీ చూస్తే ఆయనకి సంతోషం వేసింది.

"బాబుగారూ! మీదే ఊరు? ఇప్పుడే వస్తున్నారా?" అన్నారు. శాస్త్రిగార్కి కళ్ళంబడి కన్నీళ్ళు జలజలా కారేయ్.

ఎస్. పి. గారి మొహంలో కత్తివాటుకి నెత్తురు చుక్క లేదు. ఆయన కసలు విషయం అర్థం కాలేదు. ఇవ్వాళ వాళ్ళు ఏడవకూడదు. ఎందుకంటే పితృదేవతలు. ఒక్క నిముషం చనిపోయిన వాళ్ళ నాన్న గారు కనపడ్డారు. శాస్త్రి గారి మొహంలో "ఏం జరిగింది ఎందుకు బాధపడుతున్నారు" అని మళ్ళీ రెట్టించారు. నిరంజనం జరిగింది గడగడా

ఇంతకన్నా, నమ్మదగినది మరిక లేదు!

అరుణా ఏజన్సీస్ వారి

కస్టమర్స్ బెనిఫిట్ పథకంలో చేరండి!

చిన్న చిన్న మొత్తాలతో పొదుపు – **20%** తగ్గింపు!


10-9-86 లోగా చేరిన వారికి ఉచితంగా **టవల్స్**, అదనంగా **గిఫ్టు కూపన్!**

10-9-86 బంపర్ డ్రా లో రూ. **25,000/-** లలో

Erotex FABRICS నలుగురికి **బంగారు ఆభరణాలు!** Erotex FABRICS

1. రూ.100/- చెల్లించండి- రూ. 500/- పొందండి. మీ సొమ్ముకు బ్యాంక్ క్యాష్ సర్టిఫికెట్.
2. చేనేత వస్త్రముల తయారీలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచి- గోల్డ్, డైమండ్ మెడల్స్, రాష్ట్రపతి అవార్డ్ అందుకున్న చేనేత సొసైటి "ఈరోటెక్స్"
3. కర్చీఫ్ నుండి బెడ్‌షీట్ వరకు అన్ని ఉత్పత్తి ధరలకే అందిస్తూ... కలర్, క్వాలిటీ, గ్యారంటి ఇచ్చే ఏకైక సంస్థ "ఈరోటెక్స్"
4. మా విజయవాడ బ్రాంచి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని, మూడవ సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా మీకు కొన్ని కొత్త "కస్టమర్ బెనిఫిట్ పథకాలు" రూ.100/- రూ.50/- రూ.25/- లలో తక్కువ కాలపరిమితితో ప్రారంభిస్తోంది.
5. మీరు చెల్లించేది ఒకే ఒకసారి. కానీ కొన్ని సంవత్సరాలపాటు మీ ప్రతి కొనుగోలులోనూ అదనపు తగ్గింపు, గిఫ్టు కూపన్ పొందే అవకాశం.
6. ప్రతినెలా మొదటి తేదీన జరుగు డ్రాలో దుప్పట్లు. ప్రతి దసరాకు జరుగు డ్రాలో కంచిపట్టు చీరలు.





వివరాలకు:

ఈరోటెక్స్

కాళేశ్వరరావు రోడ్, గవర్నర్ పేట
విజయవాడ-2 ఫోన్: 61102.

ARUN

తులసి మొక్క

చెప్పేసాడు. ముందు వాళ్ళని కూచోమన్నారు ఎస్. పి.

ఎస్. పి. గారి కళ్ళు నిప్పులు కురిసెయ్. తన కింద పని చేసే పోలీసులు, పోలీసులు కారు సాక్షాత్ యమకింకరులు అన్నది అర్థం అయింది. ఫోనెత్తి సర్కిల్‌కి, రింగ్ చేసారు.


ఇదిగో చూడు నేను చెప్పింది జాగ్రత్తగావిను. ముందు మురారిగాడ్ని, కాసింని గోవిందరావుని సస్పెండ్ చెయ్యి కారణం చెప్పాల్సిన పని లేదు" అన్నారు. సి. ఐ. డి. డిపార్ట్ మెంటుకి ఫోను చేసి "జరిగింది చెప్పి" ఆ స్కౌండ్రల్స్ ఇద్దర్ని, ఇరవయి నాలుగ్గంటల్లో నాముందుంచాలి,! అండర్ స్టాండ్!" అని పెట్టేసి. "బాబుగారూ! నా శాయశక్తులా ప్రయత్నించి మీడబ్బు మీకప్పు చెపుతాను. మీకు జరిగిన అవమానాన్ని నేను తీసెయ్య లేక పోయినా! నావల్లయింది చేస్తాను" అన్నారు. అంతవరకూ వరండాలో కూచున్నారు శాస్త్రిగారు, నిరంజనం. తలెత్తి చూస్తే విష్ణువర్ధనరావు ఐ. పి. ఎస్. అన్న బోర్డు కనిపించింది.

"సర్వేశ్వరా..... ఇప్పటికి మామీద దయ కలిగిందా స్వామి" అనుకున్నారు శాస్త్రిగారు. ఆ బోర్డు చూసి.

బాబుగారు మీరు మడి బట్టలు ఆరేసుకోండి. బాధపడకండి ఏదో పురాకృత పాపకర్మఫలం" అన్నారు. నిజమే ననిపించింది ఇద్దరకి.

క్రతువు నిర్విఘ్నంగా ముగిసింది శాస్త్రి గారి పాండిత్యం ఎస్. పి. గార్కి నచ్చింది. మంత్రోచ్చారణా, స్పష్టతా, బాగా నచ్చేయ్. ముఖ్యంగా ఎస్. పి. గారి తల్లికి మరీ బాగా నచ్చినయ్. ఇద్దరకి దక్షిణ బాగా ఘనంగా ముట్ట చెప్పారు ఎస్. పి. గారు. ఇద్దరూ భోంచేసి ఏనుగులు పెట్టి తొక్కించినా లేవనంత నిద్రలోకి జారిపోయారు. నాలుగు గంటల ప్రాంతంలో ఎస్. పి. గారి భార్య ఇద్దర్ని లేపి కాఫీ ఇచ్చింది. ఇద్దరూ ఇవతల కొచ్చి కూచున్నారు. ఎస్. పి. గారు పలకరించారు వాళ్ళని "ఎక్కువ పడుకుంటే మళ్ళీ రాత్రికి నిద్దర రాదు బాబుగారూ! అందుకనే లేపమన్నాను" అన్నారు. పొద్దున మురారి నిద్రలేపిన విధానానికి దీనికి స్పష్టంగా తేడా కనిపించింది ఆయనకి. "తల విలువ నోరు చెపుతుంది కామోసు" అనుకున్నారు శాస్త్రిగారు.

ఫోను మోగింది ఎస్. పి. గార్కికాదు ఆయన భార్యకి. ఆవిడ మాట్లాడి పెట్టేసిం తరవాత. మళ్ళీ మోగింది. ఈ తడవ ఎస్. పి. గార్కి అందుకుని "ఏంటయ్యా కబుర్లు అన్నారు" నేను సార్ కపర్దిని. ఇద్దరూ దొరికారు గాని, మేము కాదంటున్నారు. వాళ్ళని, అదే మీ బంధువుల్ని పంపిస్తే విషయం తేలిపోతుంది. ఎస్. పి. గారు విద్యుల్లాసంగా నవ్వారు. ఆనవ్వు భగవంతుడి నవ్వులాగా కనపడింది శాస్త్రిగార్కి. "బాబు గారు పదండి ఆ వెధవల్ని గుర్తు పడుదురుగాని" అన్నారు. ఎస్. పి. గారి కారు కదిలింది.



ఎస్. పి. కారు కావాలా అన్న మురారి, కాసిం, గోవిందరావులు వళ్ళు నిజంగానే ఎస్. పి. కార్లో రావడం చూసి అనుకున్నారు. ఇహనుంచి బుద్ధిగా బతకాలని దొంగలిద్దరూ శాస్త్రిగారి ముఖం చూడగానే తెల్లబోయారు వాళ్ళని చూసి శాస్త్రిగారూ తెల్లపోయారు ఇంత తొందరగా పట్టుకోడం ఆయన కాశ్చర్యం వేసింది. "వాళ్ళేనా" అన్నారు సర్కిల్.

"అవును వాళ్ళేనండి". మా కొంపలు ముంచారు "అన్నాడు నిరంజనం". ఇహ "మీరు వెళ్ళండి స్వామి! వళ్ళపని నేను చెపుతాను" అన్నారు సర్కిల్. ఇద్దరూ వచ్చి కారెక్కారు. ఎస్. పి. గారు అడిగారు వాళ్ళేనా అని అవునన్నట్టుగా తల ఊపారు శాస్త్రిగారు. ఈ ఆనందంతో వాళ్ళు టిఫెను కూడా చెయ్యలేదు ఎస్. పి. గారు మరిమరి చెపితే చివరకి తిన్నారు.

పొద్దున తొమ్మిదింటికి వచ్చారు కపర్దిగారు. మొత్తం ఆరువేలు తీసుకొచ్చారు. ఎస్. పి. గారు మురార్కి డిస్‌మిస్ ఆర్డర్ రాసారు. కాసింని మంచినీళ్ళు దొరకని చోటుకి బదిలీ చేసారు. గోవిందరావుని రెండు నెల్లు సస్పెండ్ చేసారు. గోవిందరావుని కూడా మట్టి కరిపించును. కాని, అతను, వాళ్ళకి రాత్రి భోజనం పెట్టించాడనే దయతో తేలికలో వదిలిపెట్టారు.

శాస్త్రి గారు శలవు తీసుకుంటా నన్నారు. ఎస్. పి. గారు సగౌరవంగా వాళ్ళిద్దర్ని పోలీస్ బందోబస్తుతో ట్రెయినెక్కిచ్చారు. కారెక్కే ముందు ఇంకెప్పుడూ డబ్బుతో ప్రయాణం చెయ్యొద్దని హెచ్చరించారు. ఎస్. పి. గారూ ఎస్. పి. గారి భార్య శాస్త్రిగార్కి పాదాలకి నమస్కారం చేసారు. ఆయన సంతోషం పట్టలేక, 'నిత్య సామ్రాజ్య లక్ష్మి కటాక్ష సిద్ధిరస్తు' అని దీవించారు. ఎస్. పి. గారి మనసు తృప్తితో నిండింది. □

సెక్స్ ఎడ్యుకేషన్ అవసరమా? – చర్చ

అనవసరమే కాదు ప్రమాదకరం!



మన దేశంలో ఇప్పుడు ఇంతకంటే ఎంతో ముఖ్యమైన సమస్యలు అనేకం ఉన్నాయి. దేశ జనాభాలో సగం మందికి పైగా అసలు ఎడ్యుకేషనే లేని వాళ్లున్నారు. ఇంత మంది నిరక్షరాస్యులున్న దేశంలో సెక్స్ ఎడ్యుకేషన్ గురించి చర్చించడం హాస్యాస్పదం. శాస్త్రీయ దృక్పథంతో ఆలోచిస్తే ఈ ఆలోచన మంచిదే. కాని మన దేశం ఇంకా అంత ఎత్తుకు ఎదగలేదని నా ఉద్దేశం. అసలు ముందు విద్యార్థుల్ని ఎడ్యుకేషన్ అంటే ఏమిటో తెలుసుకోనివ్వండి. తర్వాత సెక్స్ ఎడ్యుకేషన్ గురించి తెలుసుకోవచ్చు. ఎంతో అభివృద్ధి చెంది విద్యార్థులకు సెక్స్ కూడా పాఠ్యాంశంగా ఉన్న యూరప్ దేశాల్లో 13, 14 సం.ల ఆడపిల్లలు గర్భవతు లవుతున్నారు. దానికి కారణమేమిటి? ఒక విషయం, ఆలోచనలో ఎంతో గొప్పదైనప్పటికి ఆచరణలో విఫలమయితే తర్వాత దాని దుష్పరిణామాల వల్ల ఎన్నో దారుణాలు సంభవిస్తాయి. కాబట్టి తొందరపాటు మంచిది కాదు. మన దేశం సామాజికంగా ఎంతో మార్పు చెందవలసి ఉంది. ఇంకా మనుషులలో మానసిక పరివర్తన రావలసి ఉంది. కనుక సెక్స్ ఎడ్యుకేషన్ అనే మాట ఇప్పట్లో అనవసరమే కాదు, ప్రమాదకరం కూడా!

-కూచిపూడి దానమ్మ, బాపట్ల

* * *

సెక్స్ స్కూల్స్ పెట్టాలి




యువతీ యువకులు సృష్టిరహస్యాన్ని అవగాహన చేసుకోలేక పోవటంతో కొన్ని అనర్థాలు జరుగుతున్నాయి. అందుకని విజ్ఞులు ఆలోచించి మన దేశంలో కూడా సెక్స్ ఎడ్యుకేషన్ ప్రవేశ పెట్టాలని నిర్ణయించారు కాని ఏ స్థాయి నుండి పెట్టాలన్న విషయంలో ఓ నిర్ణయానికి రాలేకపోయారు. నా ఉద్దేశం ప్రకారం విద్యాలయాలలో సెక్స్ ఎడ్యుకేషన్ ప్రవేశ పెట్టటం సమంజసం కాదు.

చైనాలో కొత్తగా పెళ్ళయినవారికి సెక్స్ స్కూల్స్ పెట్టారట. మన దేశంలో కూడా కొత్తగా పెళ్ళయిన అన్ని వర్గాల వారికి సెక్స్ స్కూల్స్ పెట్టాలి. వైద్య నిపుణులను ఈ స్కూల్స్‌కి పార్ట్ టైం పర్యవేక్షకులుగా నియమించి, అనుభవజ్ఞులైన శాస్త్రవేత్తలచే ఉపన్యాసాలిప్పించిన యెడల ప్రజలు చైతన్యవంతులవుతారు. కుటుంబ నియంత్రణ పద్ధతులను అందరూ తెల్సుకోవటం వలన ఆ పథకం ఫలవంతమయ్యే అవకాశం మెండుగా వుంటుంది.

-కోగంటి ప్రియబాంధవి, నాజరుపేట, తెనాలి

* * *

అపోహలు తొలగుతాయి



సెక్స్ అనేది మానవ జీవితంలో ఒక భాగం. యుక్త వయస్సు వచ్చిన యువతీ యువకులు సెక్స్ గురించి తెలుసుకోవాలనుకోవడం సహజం. దీనికోసం వారు సెక్స్ పుస్తకాలు చదవడం, సెక్స్ సినిమాలు చూడటం చేస్తుంటారు. అందు వలన విద్యార్థులు తమ చదువులను అశ్రద్ధ చేసే ప్రమాదం ఎంతైనా ఉంది. అదే సెక్స్ ఎడ్యుకేషన్ ఉంటే విద్యార్థులు తమ పాఠ్యాంశాలతో పాటు సెక్స్ ఎడ్యుకేషన్‌ను కూడా ఒక సబ్జక్ట్‌గా అధ్యయనం చేసి లైంగిక విజ్ఞానం సంపాదించగలరు. సాధారణంగా విద్యార్థులు 15 ఏళ్ళకే ఇంటర్‌మీడియెట్‌లో ప్రవేశిస్తారు కాబట్టి డిగ్రీస్థాయి నుండి ప్రవేశ పెడితే మంచిది.

-కె. శ్రీనివాసమూర్తి, ఇంద్రపాలెం, కాకినాడ

* * *

మేలు జరుగుతుంది



సెక్స్ ఎడ్యుకేషన్ గురించి యువతీ యువకుల అభిప్రాయాలు పరిశీలిస్తే చాలా మంది దీనిని తప్పుగా అర్థం చేసుకుంటున్నారని పిస్తుంది. సెక్స్ అనేది దురదృష్ట వశాత్తు 'రతి'కి మాత్రమే పరిమితం కావడం, ఎడ్యుకేషన్ అనేది పాఠశాలల్లో చెప్పే 'చదువు'లాంటిది అనుకోడం పొరపాటు. యువతలోని 'అపరిపక్వ' అవగాహనలను రూపుమాపడానికి చాలా చాలా అవసరమిది!

ఎంత మంది తల్లిదండ్రుల నుండి, డాక్టర్ల నుండి లింగ సంబంధిత పరిజ్ఞానాన్ని తెలుసుకోగల్గుతారు? ఇక ప్రకృతి విషయం సరేసరి!

స్త్రీ ఐనా పురుషుడైనా 'మనిషి'లాగే ఆలోచించగల్గితే తప్ప ఇలాంటి సిగ్గుపడడం, అవమానం ఫీలవడం నుంచి తప్పించుకోగల్గుతాం! స్త్రీ స్వాతంత్ర్యం, స్త్రీ పురుష సమానత్వం గురించి ఆలోచించే ముందు, మనం మనలోని లింగ భేదాలను గురించిన అపోహలను అజ్ఞానాలను దూరం చేసుకుంటే- వాటి ద్వారా మనలోని ఆవేశం, అజ్ఞానాల ఫలితంగా ఉద్భవించే సెక్స్ సమస్యలను, విషాదాంతాలని అధిగమించినట్లే! అందుకు తప్పకుండా సెక్స్ ఎడ్యుకేషన్‌తో పాటు, దానిపట్ల మనకు సదభిప్రాయం ఏర్పడితే ఎంతో మందికి మేలు జరుగుతుంది.

-ఎ. శ్రావణ్‌కుమార్, కె.యం.సి., వరంగల్

* * *

రెంటికీ చెడతారు!



ఒక ప్రాణి తన జీవిత కాలంలో తన శరీర నిర్మాణాన్నునుసరించి సెక్స్ అందుబాటులో వచ్చినప్పుడు సంసార జీవితం గడుపుతున్నది.ఎలాగూ ఇది తప్పదు. అది నేర్పించకనే వచ్చే విద్య. ఎక్కడా నేర్ప వలసిన పని లేదు. సెక్స్ కాలేజీ నుండి బోధించాలనుకుంటే చదవని, చదువు ఆపిన వారి విషయం ఏమిటి? నేర్పించాలనుకొంటే అది డిగ్రీ వరకు వచ్చిన వారికి నేర్పాల్సిన పని లేదు. భారత దేశ ప్రమాణాల మేరకు డిగ్రీ సంతృప్తికరమైన విద్య. వారు ఎలానూ కొంత వివేకంగా నడుచుకొనగలరు. సంపద ఉన్నప్పుడు ఏ ఆటలాడినా చెల్లుతుంది. సంపదలు సమృద్ధిగా లేని దేశం మనది. చదువు తర్వాత సంపాదన అత్యవసరం. చదువు, సంపాదన మధ్య సెక్స్ నేర్పించి వదిలితే ఆ తర్వాత చూడాలి వారి గోడు. ఇటు చదువు అటు సంపాదన రెండూ చెడితే ఏమౌతుంది? కనుక దేశం సంపదలతో తులతూగిన తర్వాత తీరికగా ఆలోచించవలసిన విషయం సెక్స్.

-మేల్పాడి చక్రపాణి, గూలింగ్స్‌పేట, చిత్తూరు □

గమనిక

ఈ చర్చను ఇంతటితో ఆపివేస్తున్నాము.

–సం

వెన్నెల కురిసిన రాత్రి

అడుసుమల్లి మల్లికార్జున

అంత వరకు దిగులుగా వున్న ఇందిర వదనం, నాగలక్ష్మి రాకతో వికసించింది.

"ఏమిటేఁ కబురెట్టావ్?" అంటూ వొచ్చింది నాగలక్ష్మి.

ఇందిర, నాగలక్ష్మి ఇద్దరూ చిన్నతనం నుంచి మంచి స్నేహంతో పెరిగారు. నలభై వత్సరాలు దాటినా వారి మధ్య సాన్నిహిత్యం, ప్రేమ నిత్య నూతనంగానే వుంది. ఎప్పుడైన అవసరమైన సలహా కావలసి వొస్తే– నాగలక్ష్మిని ఆశ్రయిస్తుంది – ఇందిర. ఇప్పుడు కూడా అదే పరిస్థితి ఏర్పడింది.

ఇందిర ఒక్కగా నొక్క కూతురు వసంత. చక్కని అందంతో, పచ్చగా కళకళ లాడుతూ, అప్పుడే యవ్వనంలోకి అడుగు పెట్టింది. వసంతను చూసి– బ్యాంక్‌లో ఉద్యోగిస్తున్న రవి కట్నం లేకుండా పెళ్లి చేసుకుంటా నన్నాడు. వాళ్ళ పెద్దల ద్వారా అడిగించాడు.

కుర్రాడు అందంగా వున్నాడు. మంచి ఉద్యోగం. సాంప్రదాయమైన కుటుంబం. ఇన్ని మంచి లక్షణాలున్న కుర్రాడు పైసా కూడా కట్నం వొద్దంటున్నాడు. అంతకంటె ఏం కావాలి? ఇందిర ఆనందంతో పొంగి పోయింది.

కాని వసంత వొప్పుకోలేదు.

తన కిప్పుడే పెళ్ళి చేసుకోవటం ఇష్టం లేదని గట్టిగా చెప్పింది.

ఎంత బ్రతిమాలినా ససేమిరా అంటుంది.

అనుకున్నప్పుడల్లా అట్లాంటి సంబంధం వొస్తుందా? వేలకు వేలు పోసి కొంటున్నా రవి లాంటి ఉత్తమకుర్రాడు దొరకటం లేదు. అట్లాంటిది కోరి వచ్చిన సంబంధాన్ని వొదులుకోవటం ఇందిరకు ఇష్టం లేదు. అన్నిమార్లు అవకాశం వొస్తుందా? వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవటం మంచిదన్న భావంతోనే నాగలక్ష్మికి కబురు పెట్టింది.

జరిగిన సంగతి అంతా చెప్పి కన్నీళ్ళు పెట్టుకుంది ఇందిర.

"చిన్న పిల్ల. దానికేం తెలుసు. వింటుందిలే" ఓదార్పుగా అంది నాగలక్ష్మి.

"అది మూర్ఖంగా వుంది. ఎన్ని విధాల చెప్పినా లాభం లేక పోయింది. నువ్వే ఏదో ఒక మార్గం చెయ్యాలి" అంది ఇందిర.

వసంతకు నాగలక్ష్మి దగ్గర మంచి చనువు నాగలక్ష్మి చెప్తే ఏమైనా మార్పు వొస్తుందేమో నని ఇందిర ఆశ.

"కుర్రాడు నచ్చలేదేమో" సాలోచనగా అంది నాగలక్ష్మి.

"ఆ విషయం కూడా అడిగి చూశాం. అదేం కాదట. అసలు ఇప్పుడు చేసుకోదట. వయసు దాటాక దిని ముఖం ఎవరు చూస్తారు".అని తటాలున నాగలక్ష్మి ముఖంలోకి చూసింది– పొరపాటు మాట్లాడినట్టు.

నాగలక్ష్మి అదేమి పట్టించుకోలేదు.

"నువ్వేమి ఆలోచన పెట్టుకుని మనసు పాడు చేసుకోకు– నేను మాట్లాడుతాను" అంది.

* * *

"అత్తయ్యా" అంటూ లేడిపిల్లలా ఛెంగున గెంతుతూ హుషారుగా వచ్చిన వసంత వొంక ఆప్యాయంగా చూసింది నాగలక్ష్మి.

"ఏమిటేవ్! అంత సంబరం".

"ఈరోజు మన పడక ఇక్కడే. అమ్మ చెప్పింది. నీకు తోడు" అంది పక్కనే కూచుంటూ.

నాగలక్ష్మి అర్థం చేసుకుంది.

"అబ్బా! పెద్ద తోడు" అంది నవ్వుతో.

వసంత కూడ నవ్వుతో పుస్తకాలు చూడ్డం మొదలెట్టింది. పుస్తకాల్లో పడితే ఆ పిల్లను ఎవ్వరూ 'డైవర్ట్' చెయ్యలేరు. అందానికి ప్రతీకలా వున్న వసంతను చూస్తూ మౌనంగా వుండి పోయింది– నాగలక్ష్మి.

ఆ రాత్రి – వెన్నెల్లో పడక వేశారు.

లేత వెన్నెల అప్పుడే లోకమంతా పరుచుకుంటోంది. అక్కడక్కడ మిణుకు మిణుకు మనే తారకల మధ్య చిన్ని చంద్రుడు వెన్నెల దీపంలా వున్నాడు. ఆకాశం కింద పడుకున్న అనుభూతి చిత్రంగా వుంది. హృద్యమైన వెన్నెల సోయగం చూస్తూ రవంత సేపు ఎక్కడో ఆలోచిస్తూ వుండి పోయింది నాగలక్ష్మి.

ప్రక్కనే పడుకున్న వసంత ఏదో పుస్తకం చూస్తూ వుంది.

గడిచి పోయిన తన జీవితం – ఆ పిల్లలో మార్పు తెచ్చినా, తేకున్నా– ఆకథంతా చెప్పుకోవటం వలన తనకు ఆత్మసంతృప్తి కలుగుతుందని పించింది.

నెమ్మదిగా అంది నాగలక్ష్మి.

"ఎందుకనో ఈ రోజు నాకథ అంతా నీకు చెప్పాలనిపిస్తోంది."

వసంత 'వూఁ' అంది కాని పుస్తకంలోనే లీనమై వుంది.

"నువ్వెప్పుడూ అడిగేదానివి–" అత్తయ్యా! నువ్వు పెళ్ళి ఎందుకు చేసుకోలేదు" అని– చెప్పనా?" అంది.

ఆ మాటతో తటాలున తల తిప్పి, పుస్తకం ప్రక్కన పడేసి–

"చెప్పు అత్తయ్యా" అంది ఆత్రుతగా.



వసంత ఆ విషయం ఎప్పుడు అడిగినా నవ్వుతో సంభాషణ మార్చే నాగలక్ష్మి ఈ రోజు తనకై తను చెప్పటం ఎంతో ఆనందమైంది - వసంతకి.

నాగలక్ష్మి అత్తయ్య ఎందుకు పెళ్ళి చేసుకోలేదో - అంతుపట్టని సమస్య వసంతకి. నాగలక్ష్మి అత్తయ్యకు ఇంత వయసు వొచ్చినా - కళ తగ్గలేదు. వయసులో ఎంత అందంగా వుండి వుంటుందో - ఎవరి వూహకైనా ఇట్టే తోస్తుంది. అట్లాంటి ఆవిడ పెళ్ళి ఎందుకు చేసుకోలేదో అర్థంకాలేదు.

అందుకే - లేచి కూచొని ఆసక్తిగా చూసింది.

ఆకాశంలో చందమామ కూడ మరింత కాంతితో మెరిశాడు.

నాగలక్ష్మి గతంలోకి వెళ్ళింది.

అప్రయత్నంగా ఆమె పెదవులు కదిలాయి - చిన్నగా.

ఆ రోజుల్లో -

మీ అమ్మ, నేను కలిసి కాలేజికి వెళుతుండేవాళ్ళం. కాలేజిలో అందరి చూపులూ నా వైపే. ఎవరైనా నా వొంక చూడలేదంటే - ఆ మాట విచిత్రంగా చెప్పుకునేవాళ్ళు. అన్నీ గమనిస్తున్నా, తెలీనట్లే ప్రవర్తించేదాన్ని.

అందం తెచ్చిన గర్వం నాలో నిండుగా వుండేది. అందుకే ఎవర్నీ లెక్క చేసేదాన్ని కాదు. కాలేజి ఆఖరు సంవత్సరం చదువుతున్నాను. కాలేజిలో కొత్తగా చేరిన కుర్ర లెక్చరర్ నేనంటే ఇష్టపడి నన్ను అడిగాడు.

మీకు అభ్యంతరం లేకుంటే పెళ్ళి చేసుకుంటాను" అన్నాడు.

"నేను నవ్వుకున్నాను. నా అందం అంటే మాటలా!!

"సారీ" చెప్పి వొచ్చేశాను.

అప్పుడు బరువు, బాధ్యతలు లేవు. జీవితం అంటే ఏమిటో తెలీదు. నవ్వుతో, ఆనందంగా వుండటమే. లోకమంతా పచ్చగా, హాయిగా కనిపించేది. భవిష్యత్ గురించి ఆలోచనలే వుండేవికాదు.

కాలేజి వొదిలి బైటపడ్డాక కూడ నాలో మార్పు రాలేదు. పక్కింటివాళ్ళు, స్నేహితులు ఎప్పుడూ నా అందం గురించి ఏదో ఒక మాట అనటం. నేను మరింత గర్వంగా వుండిపోవటం జరుగుతూ వుండేది.

ఒకసారి మా బంధువుల పెళ్ళి జరుగుతుంటే నెల్లూరు వెళ్ళాను. అక్కడ పెళ్ళిలో ఓ కుర్రాడు ఇష్టపడి - వాళ్ళ అమ్మగారి ద్వారా అడిగించాడు. కుర్రాడు చాలా అందంగా వున్నాడు. మంచి ఉద్యోగం కూడ చేస్తున్నాడు.

అయినా నేను ఒప్పుకోలేదు.

కారణం ఏమిటో నాకే తెలీదు.

ఇంట్లో కోప్పడ్డారు. మీ అమ్మ కూడ వొచ్చి బ్రతిమాలింది. నా ధోరణి నాదే. ఎందుకు కాదన్నానో ఈనాటికి నాకు అర్థంకాని ప్రశ్న అది.

తర్వాత కూడ చాలా సంబంధాలు వొచ్చాయి. కట్నం తక్కువైనా ఫర్లేదన్నారు. కానీ గర్వంతో, అందంతో - నాకే తెలీని ఒక విధమైన మూర్ఖత్వంతో కళ్ళ ముందే అన్నిటిని వొదులుకున్నాను.

నాలుగైదు వసంతాలు గిర్రున తిరిగాయి.

మీ అమ్మకు పెళ్ళి కుదిరింది.

"నాగూ! నువ్వు తొందర్లో పెళ్ళి చేసుకోవాలి" అంటూ నా తలలో తెల్లబడ్డ వెంట్రుకల్ని కనపడకుండా సరి చేసింది - మీ అమ్మ.

ఎన్నడూ లేనిది ఒక్కసారిగా భయంతో నిండి పోయింది - నా మనసు. అక్కడక్కడ వెంట్రుకలు తెల్లబడుతున్నాయి. తలస్నానం చేస్తే అగుపిస్తున్నాయి. అంతేకాదు. పూర్వంలా నా ముఖంలో లేతదనం, మృదుత్వం సన్నగిల్లు తున్నట్టు అనుమానం కలిగింది.

కాలప్రభావం ఎలాంటిదో అర్థమైంది. మీ అమ్మ సుఖంగా అత్తవారింట్లో కాపురం చేసుకుంటూ, ఎప్పుడైనా వొచ్చి పలకరించేది. నేను మూర్ఖత్వంతో వొదులుకున్న సంబంధాలను గుర్తుతెచ్చి బాధపడేది.

నాకూ అప్పుడు ఆలోచన కలిగేది. అంత మంచి సంబంధాలు ఎందుకు వొదులుకున్నానా? అనిపించేది. ఏ ఇంజనీరో, డాక్టరో రావాలని కూడా కోరుకున్నది లేదు. మరి ఎందుకట్లా చేశానో!! ఒక్కటే కారణం ఐ వుండాలి. "నేను అందగత్తెను ఎప్పటికైనా నన్ను ఇష్టపడే వాళ్ళు రాకపోలేరు. పెళ్ళికాదేమోనన్న భయం అనవసరం" అనే ధీమా నాలో నిండుగా వుండ వుండాలి. ఆ ధైర్యంతోనే అనాలోచితంగా ప్రవర్తించాను.

అందం శాశ్వతం కాదని - కొద్ది కాలానికే అర్థమైంది. కాలంతో పాటు, వయసుతో పాటు శరీరంలో మార్పు వస్తుందని గ్రహించలేక పోయాను.

నా వయసు వాళ్ళంతా పెళ్ళిళ్ళు చేసుకొని ఆనందంగా వుంటున్నారు. కొంతమంది తల్లులై సంసారంలో మునిగిపోతున్నారు.

నేను మాత్రం అట్లాగే వుండిపోయాను.


ఆ తర్వాత ఒకటి రెండు సంబంధాలు వొచ్చాయి.

నన్ను చూచి, అప్పుడే యవ్వనంలో అడుగు పెట్టిన మా చెల్లెల్ని అయితే చేసుకుంటామని చెప్పి వెళ్ళారు.

ఇంట్లో ప్రతి రోజూ నా పెళ్ళి గురించే చర్చలు.

నా పెళ్ళి జరక్కుండా, చిన్నదైన చెల్లెలు పెళ్ళి చేస్తే ఏం బావుంటుంది? కాని వొచ్చిన సంబంధాలన్ని ఇట్లాగే వొదులుకోవటం ఇంట్లో ఇష్టంలేదు.

రోజులో ఒక్కసారైనా ఏదో ఒక సాకు పెట్టి అమ్మ రుస రుసలాడటం మొదలుపెట్టింది.



ఏం చేస్తాను? ఏం చేయగలను? చేతులారా నేనే ఈ క్లిష్ట పరిస్థితి ఏర్పరిస్తిని. పూర్వంలా కోపం, గర్వం తగ్గిపోయాయి. వింటూ మౌనంగా వుండిపోవడం అలవాటు చేసుకున్నాను.

మనలాంటి మధ్యతరగతి సంసారాల్లో సవ్యమైన సంబంధం రావాలంటే - ఎంత కష్టమో! నిజంగా అప్పుడే తెలిసింది. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ప్రయోజనం ఏముంటుంది.

సరే! నా రాత అట్లా తగలిడిందని వుంతటానికి కూడా ఆస్కారం లేకపోయింది. నా మూర్ఖత్వానికి, తెలినితనానికి నా చెల్లెలు జీవితం కూడ బలియై పోతుందేమోనన్న దిగులు నన్ను అమితంగా క్రుంగదీసింది.

ఆ ఆలోచనలో, దిగులుతో రోగిష్టి దానిలా తయారయ్యాను. అట్లాగే కొంతకాలం ఉంటే ఏమైపోయేదాన్నో!

భగవంతుడు కరుణామయుడు. నాకు ఉద్యోగం వొచ్చింది. 'ఆర్డర్స్' చూస్తుంటే కన్నీళ్ళు జలజలా రాలాయి.

ఉద్యోగంలో చేరాను. కొంత వ్యాపకం మారింది. అయినా గుండె లోతుల్లో ఏదో బాధ దాక్కొని వుండేది.

పెళ్ళి చూపులకు కూచోటం మానుకున్నాను నగ్గెసి. నాతో సంబంధం లేకుండా వయసు వొచ్చి మిద పడుతూనే ఉంది.

అమ్మ వాళ్ళు ఎంత చెప్తున్నా వినకుండా - మా చెల్లెలి పెళ్ళి జరిపించాను. నేను చేసిన పనికి అందరూ శిక్ష అనుభవించటం ఏం న్యాయం? అదృష్టవశాత్తు మంచి కుర్రాడు దొరికాడు. చూడ చక్కగా వాళ్ళిద్దరూ వెళ్తుంటే చూసి తృప్తిపడ్డాను.

అప్పటికి - నా వ్యధ తీరిపోయింది.

మనసులోని బాధ పూర్తిగా మాసిపోయింది.

ఇహ నా పెళ్ళి ఆలోచనలు మానుకున్నాను. ఆశ కూడా లేదు. ఎప్పుడైనా ఒక్క రాత్రి ఆలోచన వచ్చేది.

వెన్నెల కురిసిన రాత్రి

పల్లాడలా నా మనసు రవంత ఆశతో నాలుగు వైపులా చూసేది. రివ్వున పరుగులు తీసేది. అంతలోనే తిరిగి యధాస్థానంలోకి వొచ్చేసేది. ఎప్పుడో నీళ్ళు నిండిన కళ్ళతో, వొదిగి అట్లాగే పడుకొనేదాన్ని.

తెల్లారితే - మామూలే. ఆఫీసు, పని - ఇల్లు. కాని నా మానాన నన్ను వొదలటంలేదు ఈ సమాజం. ముఖ్యంగా ఆడాళ్ళు. సాటి స్త్రీననే జాలి కూడ లేకుండా భయంకరంగా మాట్లాడుకునే వాళ్ళు. ఎన్ని పుకార్లు! ఎన్ని మాటలు -

ఈ వయసులో పెళ్ళి లేకుండా ఎట్లా వుంటోంది? ఎవరితోనైనా అక్రమ సంబంధం వుండి వుంటుంది - అని వాళ్ళకి వాళ్ళే సమాధానపరచుకునేవాళ్ళు. ఎ. ఐ. ఆ. ల్లా ఆరా తీశారు. చేయవలసిన పనులన్ని చేశారు.

మొదట్లో కోపం వచ్చేది - ఏడుపు వచ్చేది. క్రమంగా నవ్వుతో వాళ్ళ మాటలు పట్టించుకోవటం మానుకున్నాను.

చిన్ని ఎల్లప్పు. నకు తెలుసు ఆ బాధ. కాని ఏమి చెయ్యగలను? వాళ్ళలో మార్పు రాదు. ఈనాటికి నాకు నమ్మకంలేదు. ఇప్పుడు పైకి అందరూ బాపుంటున్నారు. లోపల ఇంకంత మసుషులు వున్నారని వాళ్ళ చూపులే సాక్ష్యం.

జీవితం చాలా నేర్పింది. మనుష్యుల్తో ఎట్లా మసలుకోవాలో అర్థం చేసుకొన్నాను. అందుకే అవసరానికి తప్ప మాట్లాడటం మానుకున్నాను ఒక్క మి అమ్మతో మాత్రం మనసు విప్పి మాట్లాడేదాన్ని.

ఇంత పెద్ద లోకంలో నాకు తోడు, నీడ - మి అమ్మ.

'ఇప్పటికి మించిపోయింది లేదు' - అని మి అమ్మ అంటున్నా, నవ్వుతో వెళ్ళిపోయేదాన్ని. అట్లాగే వుండిపోయాను. జీవితంలో మూడు వంతులు అయిపోయింది. ఇంకెంత కాలం"

ఆ మాటతో ఆగిపోయింది - నాగలక్ష్మి. ఆమె కంఠంలో మార్పు వొచ్చింది. వెన్నెల్లో ఆమె కంట తడి తళుక్కుమంది.

అంతా వింటున్న వసంత చలించి పోయింది. చాలాసేపు తర్వాత - "అత్తయ్యా" అంది వసంత.

కనపడకుండా కంటితడి తుడుచుకుని - వసంత వైపు చూసింది.

"సారీ అత్తయ్యా

నాగలక్ష్మి నవ్వుతూ -

"పిచ్చి పిల్లా, ఇది నా బాధకాదు. తృప్తి." అంది.

వసంత వంక ప్రేమగా చూస్తూ

"వసంతా! నువ్వు అర్థం చేసుకోలేని పసిపిల్లవు కాదు. నా గతం ఎందుకు చెప్పానో నీ వూహకు అంది వుంటుంది. నా ఆలోచన ఒకటేనమ్మా" తెలిసి తెలియని నిర్ణయాలతో ఏ ఆడపిల్లా నాలాంటి స్థితిని కల్పించుకోకూడదు. అదే నా తపన." అంది నాగలక్ష్మి.

వసంతకి తటాలున అర్థంకాలేదు కాని ఆమె మాటలు చిన్నగా మనసును చేరుకున్నాయి. వసంత వంక చూడకుండానే మాట్లాడుతోంది నాగలక్ష్మి.

"అమ్మ అంతా చెప్పింది. పెద్దల నిర్ణయాలన్ని నిజమైనవి, పిల్లల ఆలోచనలు అర్థంలేనివి - అని పూర్తిగా అనటంలేదు. కాని ప్రతి నిర్ణయానికి అర్థవంతమైన కారణం వుండి తీరాలి".

"కారణం ఏమి లేదు అత్తయ్యా. అప్పుడే పెళ్ళి ఎందుకు? అనిపిస్తోంది" వసంత కూడబలుక్కుంటున్నట్లు అంది.

"ఏ వయసులో ముచ్చట ఆ వయసులో జరగాలి. పెళ్ళికూతురు సిగ్గు ఆడపిల్లలోను, పెళ్ళికొడుకు కళ మగాడిలోను వున్నప్పుడు చేసుకుంటేనే ముచ్చట. కాదంటావా?"

వసంత మాట్లాడలేదు.

ఆ పిల్ల ఆలోచించుకోటానికి కాస్త సమయమిచ్చింది నాగలక్ష్మి. ఎంతకీ వసంత నుంచి సమాధానం రాకపోయేసరికి తనే మళ్ళీ చెప్పింది.

"ఎవరి అభిప్రాయాలు వాళ్ళకు వుండవచ్చు. అందులో తప్పులేదు. నా అభిప్రాయం బలవంతంగా నీ మీద రుద్దటం నాకు అసలు ఇష్టంలేదు. నీకై నువ్వే ఆలోచించుకో. నిర్ణయించుకో. జీవితం నీది. చెప్పవలసిన బాధ్యత కొద్దీ చెప్పాను. నీ ఇష్టం".

మబ్బుల చాటుకి వెళ్తూ - వస్తూ చరచరా పరుగులెత్తుతున్నాడు ఆకాశంలో చందమామ.

నాగలక్ష్మి ఆకాశం వైపు చూస్తూ కళ్ళు మూసుకుంది.

వసంత నిద్రపోలేదు.


చూస్తూ వుంది - ఆకాశం వొంక, భవిష్యత్తు వంక.

★ ★ ★ ★ ★

సిగ్గుతో మొగ్గలా, పెళ్ళి పీటల మీద వొదిగి కూర్చొని వున్న వసంతను కళ్లారా చూస్తూ నిలబడి వుంది నాగలక్ష్మి.

ఇందిర కృతజ్ఞతతో మృదువుగా నాగలక్ష్మి చెయ్యి నొక్కుతూ "నాగూ" అంది.

పెళ్ళి మేళాలు తారాస్థాయి నందుకున్నాయి. □



మస్క్యులర్ డిస్ట్రఫీ –
ి జనార్దనరావు సేవ:–


తనదాక వస్తే గాని తెలీదు– అన్నది సామెత. ఏ పదైనా తనదాక వస్తే గాని దాని కష్టాలు తెలీదని ప్పడానికి ఈ సామెత వాడడం తరచు ంటుంటాము. కొందరికి తమ దాకా వచ్చినా ెలీదు. అలాటి వారు పంచతంత్రంలోని మూడు ప్పల కథలోని దీర్ఘసూత్రుడిలా వుండిపోతారు. రు తమకూ ప్రయోజన కరులుకారు, ఇతరులకు ంతకన్నా కారు. కొందరు తమదాక వచ్చిం రువాత తెలుసుకొని, దానినుంచి బయట్ప డడానికి ప్రయత్నిస్తారు. ఇతరులనూ గట్టె ంచడానికి ప్రయత్నిస్తారు. అలాటి వారు డాక్టర్ పర్ల జనార్దనరావు. ఆయనపై ఒక మహావిపత్తు రుచుకు పడింది. వీరోచితంగా పోరాడుతున్నారు. కరులు పోరాడడానికి దారి చూపుతున్నారు. ఆ హావిపత్తు మస్క్యులర్ డిస్ట్రఫీ – కండరాల నుగుడు జబ్బు. ఇది ఆయన కుమారులలో ఒకరికి చ్చింది. దాని నిదానమేమా అని అలోపతీ, ్మపతీ, ఉమాపతీలను శ్రద్ధగా చదివారు. మాపతిలో (హోమియోలో) ఉన్నతమైన డిగ్రీలు పొదించారు. నిజానికి శ్రీ జనార్దనరావు 'ధ్యాయులు. జూనియర్ కళాశాల (బందర్‌లో) న్సిపాలుగా రిటైరయ్యారు. తమ యావత్సమ ాన్ని ఇప్పుడు మస్క్యులర్ డిస్ట్రఫీ వ్యాధితుల ంపకే పూర్తిగా వినియోగిస్తున్నారు. ఈయనను స్టు మొదటివారంలో కలుసుకున్నప్పుడు ఈ మంకర వ్యాధి వివరాలువిని అప్రయత్నంగా నా కండరాలు చూచుకొన్నాను. దానికి ఆయన చుపడకండి. మికది రాదు. పోలియో లాగ న్నప్పుడే ఆక్రమిస్తుంది. పోలియోలాగా ్లలను ఇది వికలాంగులను చేసినా, ియోకంటే ఇది భయంకరమైన వ్యాధి. పెద్దలపై మ" అన్నారు. హమ్మయ్య!– అనుకున్నాను. ఈ ధి దినదినం అభివృద్ధి చెందే ప్రొగ్రెసివ్ వ్యాధి. వ్యక్తులను అతి త్వరలో వికలాంగులను ్తుంది. చిన్న పిల్లలకు పిక్కలు లావుగా వున్నా. ప కూర్చుని లేచేటప్పుడు మోకాళ్ల మీద ంలు ఆన్చి లేస్తుంటేను తలిదండ్రులు మమానించి వైద్యుణ్ని సంప్రతించాలి. ఇది ఈ ధి ప్రారంభ లక్షణం. ఒక కుటుంబంలో ఈ ధిగల బిడ్డపుడితే, తలిదండ్రులు తదుపరి తానాన్ని గూర్చి వైద్యుణ్ని సంప్రదించాలి. ఈ ధి గలవారికి శ్వాసకోశ బాధలు కలుగకుండా డాలి. ఈ వ్యాధి గలవారిని ప్రేమతో చూడాలి. క కొంత వ్యాయామం అవసరం. ఈ వ్యాధిలో కరాలు పనిచేయవు. చచ్చుబడి పోతాయి. ్యకృత్యాలకూ ఇతరుల సహాయం అవసర వుతుంది. వీరికి ప్రతిదినం ఉదయం, సాయంత్రం నీళ్ల స్నానం చేయించాలి. దీనివల్ల రక్త ారం బాగా జరుగుతుంది. ప్రతిదినం ఉదయం డు మూడు చెమ్చాల తేనెను వీరికి నీళ్లలో కలిపి


హైదరాబాద్ నోట్‌బుక్

ఇవ్వాలి. దీనివల్ల కండరాలకు కొంత బలం కలుగుతుంది. కండరాలు పని చేయనందున వీరికి జీర్ణశక్తి చాల తక్కువగా వుంటుంది. కనుక తేలికగా జీర్ణమయ్యే పదార్థాన్నే పెట్టాలి. అజీర్ణం వల్ల ప్రాణాపాయం ఏర్పడుతుంది. మల విసర్జన విషయంలోను శ్రద్ధ తీసుకోవాలి. భోజనానంతరం విటమిన్ మాత్రలు ఇవ్వాలి. ఈ వ్యాధి బాధితులు నడువలేరు గనుక మల మూత్ర విసర్జనకు దగ్గరలో, వారిక అందుబాటులో డబ్బా వంటివి పెట్టి ఎప్పటికప్పుడు శుభ్ర పరుస్తూ వుండాలి. జీర్ణం సరిగా కావడానిక, విరేచనం కావడానిక త్రిఫలాచూర్ణం మంచిది. ఇది కొంచెం చేదుగా వుంటుంది గనుక తేనెతో గాని, పంచదారతో గాని ఇవ్వవచ్చు. మర్దన, మసాజ్ వంటివి చేయరాదు. వంటికి తేలికగా నూనె రాచుకొని స్నానం చేయవచ్చు. ఆయుర్వేదంలో క్షీర బలాది తైలం ఒంటికి రాచుకోడం మంచిది.' ఈ వ్యాధితులకు ఫిజియో థెరపి – అంటే, శాస్త్రీయమైన వ్యాయామ విధానం అవసరం. సైకలును స్టాండు వేసి నిలబెట్టి సైకలు పెడల్‌ను ఒకసారి ఒక చేతితో మరొకసారి మరొక చేతితో తిప్పాలి. దీనివల్ల కండరాలు కొంత గట్టిపడుతాయి. కాలిక ఉయ్యాలలాంటి ఉచ్చుకట్టి ఒకకాలి మడమ దానిలో వుంచి అడ్డంగా అటూ ఇటూ తిప్పాలి. దగ్గరివారు ఈ వ్యాధితుని మోకాళ్లవద్ద మడిచి పొట్టకు ఆన్చాలి. ఇలా రోజూ ఐదారు సార్లు చేయాలి. చేతులు పైక ఎత్తి దించే డ్రిల్లును నాలుగైదు సార్లు చేయాలి. వీరిని నిరుత్సాహపరచే మాటలు ఎవరూ మాట్లాడరాదు. వీరేమన్నా పని చేయదలిస్తే చేయనివ్వాలి. నిష్టమయినా ఓర్చుకోవాలి. ఈ వ్యాధి గల ఎల్లలు తక్కిన పిల్లల లాగ నడవలేరు గనుక తరచు పడి పోతుంటారు. కనుక విసుగు, కోపం విపరీతంగా



వుంటాయి. రాత్రి నిద్రలో పక్కకు పొర్లలేరు. పొర్లించమని కోరుతూంటారు. ఈ సేవను ఆత్మీయతతో శ్రద్ధగా చేయాలి. ఇదొక జీవిత పరీక్షగా భావించి ఓర్పుతో చేయాలి. ఇలాంటి వారికి చదువెందుకు? ఉద్యోగమా సద్యోగమా అని భావించరాదు. బాగా చదువుకోనివ్వాలి. దానివల్ల మనోవికాసం కలుగుతుంది. అంతేకాక పెద్ద చదువులు చదివి ఉద్యోగాలుచేసేవారూ వున్నారు. ఈ వ్యాధికి తగిన మందింకా తయారుకాలేదు. ఎవరుబడితే వారు సలహాలు ఇస్తుంటారు. వాటిని తలిదండ్రులు నమ్మి వ్యాధిగ్రస్తుని బాధపెట్టరాదు. ఈ వ్యాధితుల చేతులు, కాళ్లు వంకర్లుపోతాయి. మూర్ఖుల సలహాతో వాటికి తాళ్లు కట్టడం, బరువులు దించడం వంటి మూర్ఖ చికిత్సలు చేస్తారు. అలాంటివి మానాలి. ఈ వ్యాధిగ్రస్తుల పట్ల జాలికన్నా ప్రేమ చూపాలి. పూర్వజన్మ కర్మ అని బాధపడరాదు - అంటూ శ్రీ జనార్దనరావు చెబుతూపోయారు. లక్ష్యశుద్ధి గలవారి పనులు అలాగే వుంటాయి. వారి దృష్టి ఎప్పుడూ తమ లక్ష్యం వైపే. అది ఇతరులకు వెర్రిగా తోస్తుంది. కాని ఇది ప్రజలకు ఉపయోగపడే వెర్రి. శ్రీ జనార్దనరావు మంచి మాటకారి. సహృదయుడు. తనలాగే ఎందరు బాధపడుతున్నారో, వారికి సహాయం ఎందుకు చేయరాదు? - అనుకున్నారు. అమెరికాలో శ్రీ జెర్రీలెవిస్ అనే పెద్దమనిషి అధ్యక్షతన మస్క్యులర్ డిస్ట్రఫీ అసోసియేషన్ అనే సంస్థ ఉందని, అది అమెరికాలోని ఈ వ్యాధిగ్రస్తులకు తోడ్పడు తున్నదని తెలుసుకొన్నారు. ఇండియన్ మస్క్యులర్ డిస్ట్రఫీ అనే సంఘాన్ని మచిలీపట్నం ప్రధాన కార్యాలయంగా స్థాపించారు. వారథి అనే తెలుగు పత్రిక, బ్రిడ్జ్ అనే ఆంగ్లపత్రిక నెలకొల్పారు. వాటి ద్వారా ఈ వ్యాధిగ్రస్తులకు సహాయం, పరస్పర పరిచయం మొదలయినవి నిర్వహిస్తున్నారు. అమెరికాలోని తానా సంస్థ సభ్యులు డాక్టర్ చెలసాని విద్యాధర్ నాలుగు వేల డాలర్లు ఈ సంస్థకు విరాళం సేకరించి పంపారు. ప్రస్తుతం ఈ సంఘంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు 350 మంది సభ్యులున్నారు. ఈ వ్యాధితులు తీసుకోవలసిన జాగ్రత్తలను ఈ సంఘం సూచిస్తుంది. 1983లో హైదరాబాద్‌లో ఒక సదస్సును ఏర్పాటుచేసింది. ఈ వ్యాధికి సంబంధించిన వివరాలను, జాగ్రత్తలను గురించి కరపత్రాలు పంచింది. వ్యాధి బాధితుల కోసం మల్టీ విటమిన్ మాత్రలు, ట్రాన్సిస్టరు రేడియోలు, చక్రాల కుర్చీలు. పశ్చిమ గోదావరి జిల్లా కావలిలో ఒక కుటుంబంలో బాధపడుతున్న నలుగురు సోదరు లకు, కొల్లేరు సమీపంలోని కాళీపట్నంలోని ఒక మత్స్యకారుల కుటుంబంలోని ముగ్గురు సోదరులకు సహాయపడింది. ఈ వ్యాధి విషయాలు ప్రజలకు తెలియడానికి అందరూ తోడ్పడాలని కోరుతున్నారు శ్రీ జార్దనరావు. ఆయన కోరే సాహాయ్యం ఇది: మా సంఘానికి మొదట మీ నైతిక బలం కావాలి. మా పత్రికలకు మీ









(1) నవరంగ్ చిత్రకళానికేతన్, వెల్లటూరు వారు నిర్వహించిన 16వ అఖిల భారత బాలల చిత్రకళా ప్రదర్శన (1986)లో ఉత్తమ చిత్రంగా ఎన్నికై "బాలరంజని" బంగారు పతకాన్ని పొందిన "పల్లెటూరి సంత".

చిత్రకారుడు : చి. రంజన్‌కుమార్ ఘోష్ (12), భువనేశ్వర్.

(2) నవరంగ్ చిత్రకళానికేతన్‌వారు నిర్వహించిన 13వ అఖిల భారత ఔత్సాహిక చిత్రకళా ప్రదర్శనలో ఉత్తమ చిత్రంగా ఎన్నికై శ్రీ సి. వి. యన్. ధన్ స్వర్ణ పతకాన్ని పొందిన "ఎట్‌రెస్టు".

చిత్రం : కుమారి బి. పద్మారెడ్డి, హైదరాబాద్.

(3) నవరంగ్ చిత్రకళానికేతన్‌వారు నిర్వహించిన 13వ ఔత్సాహిక చిత్రకళా ప్రదర్శనలో ఒక ప్రథమశ్రేణి బహుమతి పొందిన "అలంకరణ" చిత్రం : శ్రీ ఎన్. వి. బి. ఆంజనేయులు, రాజమండ్రి.

(4) నవరంగ్ చిత్రకళానికేతన్‌వారు నిర్వహించిన 7వ ప్రాంతీయ ప్రౌఢ చిత్ర కళా ప్రదర్శనలో ఉత్తమ చిత్రంగా ఎన్నికై శ్రీ నయాగరా స్వర్ణ పతకాన్ని పొందినది. "ప్రకృతి"

చిత్రం : శ్రీ కె. యు. దేశ్‌పాండే, పూనే. ☐

అమూల్యానుభవం తెలుపుతూ వ్యాసాలు పంపండి. మా సంఘానికి ఈ రోగుల వివరాలు వ్రాయండి, వారికి ఈ సంఘం గురించి చెప్పండి. చక్రాల కుర్చీలు మున్నగు పరికరాలు కొనడానికి ధన సహాయం చేయండి. ఈ సంఘం లక్ష రూపాయలు శాశ్వత నిధిని ఏర్పాటుచేస్తున్నది. ప్రెసిడెంటు, ఇండియన్ మస్క్యులర్ డిస్ట్రఫీ అసోసియేషన్, 21-136 బచ్చుపేట, మచిలీపట్నం, ఆంధ్రప్రదేశ్ అని చిరునామాకు విరాళాలు పంపండి. వారి పేర్లు మా పత్రికలలో ఎప్పటికప్పుడు ప్రచురిస్తాము. ఈ వ్యాధిగ్రస్తులకు తరచుగా వచ్చే చర్మవ్యాధుల చికిత్సకు తోడ్పడండి. ఈ సంస్థ ప్రధాని రాజీవ్‌గాంధీకి వ్రాసిన ఒక అభ్యర్థనలో ఈ

హైదరాబాద్ నోట్‌బుక్

వ్యాధిపీడితుల జాతీయ సర్వే జరిపించాలని, దూరదర్శన్, రేడియోలలో ప్రచారం చేయాలని, వైద్యశాలలలో దీనికొక ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని, ప్రతి రాష్ట్రంలో వీరికొక ఆస్పత్రి ఏర్పాటు చేయాలిని, అలా కాకపోతే ఈ వ్యాధితులకు అటెండెంట్ అలవెన్సు నెలకు వంద రూపాయలు మంజూరు చేయాలని, వీరి వినోదానికి టీ. వి. లు, రేడియోలు 50 శాతం రిబేటుతో ఇవ్వాలని కోరింది. దాదాపు పది నెలలు గడిచినా జవాబులేదు. ఈ భయంకరమైన వ్యాధిని రూపుమాపడానికి, వ్యాధిపీడితుల సేవకు అంకితులైన డాక్టర్ రాపర్ల జనార్దనరావుకు దయాంతరంగులు తోడ్పడాలి.

ఉపశ్రుతి:-

మిత్రులు శ్రీ కప్పగంతుల శ్రీనివాసమూర్తి మీసాలు తీసివేశారు. నేను ఆయనను చూచి గుర్తుపట్టలేకపోయాను. "ఏమిటి మూర్తిగారూ, మీసాలు తీసివేశారే! ఎందుకు?" అనడిగాను. "ఇంతవరకు నేనేదో గొప్పవాడినని మీసాలు పెట్టుకొన్నాను. కవి చౌడప్ప చెప్పినట్టు ఇయ్యగ నిప్పించగల అయ్యలకేగాని మీసమందరికేలా? ఆ జ్ఞానం కలిగింది. తీసివేశాను"- అన్నారు శ్రీ మూర్తి. యాభై ఏళ్లకు కలిగింది - అన్నారెవరో. బెటర్ లేట్ ద్యాన్ నెవర్ - అన్నారు శ్రీ మూర్తి.

- తిరుమల రామచంద్ర

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3, Editor: S. Radhakrishna; Phones :- Business : 61247, 61248, Editorial: 75667


శ్రీ పంచవటి చిత్రాలయా కంబైన్స్
కృష్ణపరమాత్మ
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: విజయనిర్మల నిర్మాత: కోగంటి విశ్వేశ్వరరావు
PADMALAYA PUBS.


అందానికి అందం
ఆనందానికి ఆనందం
'గాంధిటెక్స్'
కాటన్ శారీస్!
GANDHITEX
మా వెరైటీలు...
999, 888
777 & 666
ఆర్గండి డోరియా
గాంధి టెక్స్
కాటన్‌శారీస్